మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493

సహాయ

మీడియా సర్వీసు రి.

3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 18 శుక్రవారం | అక్టోబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 32

Navabhoomi daily fallows..




## మిస్ ఇండియా-2024గా నిఖిత పోర్వాల్

◆ మధ్యప్రదేశ్‌కు చెందిన నిఖిత విజయం

◆ మిస్ వరల్డ్ పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం

◆ మొదటి, రెండో రన్నరప్‌లుగా రేఖా పాండే, ఆయుశీ



**ముంబయి-నవభూమిబ్యూరో**
ఈ ఏడాది ఫెమినా మిస్ ఇండియా కిరీటాన్ని నిఖిత పోర్వాల్ సొంతం చేసుకున్నారు. ముంబయిలోని ఫేమస్ స్టూడియోస్‌లో జరిగిన ఈవెంట్‌లో మధ్యప్రదేశ్‌కు చెందిన నిఖిత విజయం సాధించారు. మిస్ వరల్డ్ పోటీల్లో భారత్ తరఫున ఆమె ప్రాతినిధ్యం వహించనున్నారు. రేఖా పాండే, ఆయుశీ దోలకియా మొదటి, రెండవ రన్నరప్‌లుగా నిలిచారు. 60వ ఫెమీనా మిస్ ఇండియా పోటీల్లో భాగంగా 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన అందాల భామలు పోటీపడ్డారు. కేవలం తమ అందాలతోనే కాదు, ప్రతిభతోనూ జడ్జిల నుంచి ప్రశంసలు అందుకున్నారు. -2లో

## హరియాణా నూతన సీఎంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం

★ ప్రమాణస్వీకారం చేయించిన గవర్నర్ బండారు దత్తాత్రేయ

★ ప్రధాని మోదీ,కేంద్రమంత్రులు అమిత్‌షా,రాజ్‌నాథ్‌సింగ్,ఏపీ సీఎం చంద్రబాబు హాజరు



**చండీగఢ్-నవభూమిబ్యూరో:** హరియాణాలో కొత్త ప్రభుత్వం కొలువు దీరింది. గురువారం రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆయనతో ప్రమాణం చేయించారు. దీనికి ముందు ఆయన వాల్మీకి ఆలయం లో పూజలు చేశారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం వేగంగా ముందుకువెళ్తుందని చెప్పారు. పంచకులలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్డీయే కూటమి నేతలు హాజరయ్యారు. ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు -2లో


# ఎన్డీఏ కన్వీనర్‌గా చంద్రబాబు?

● ఎన్డీఏ భాగస్వామ్య పక్షంలో చంద్రబాబుకు ప్రాధాన్యత

● హర్యానా సీఎం ప్రమాణస్వీకారోత్సవంలో ఆకర్షణ

● జమిలి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని చంద్రబాబుకు ఎన్డీఏ కన్వీనర్ పదవి ఇచ్చే ఛాన్స్?

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**
కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏపీ వైపు చూస్తోంది. ఏపీ నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అతి ముఖ్య మద్దతుదారులుగా ఉన్నారు.
ఈ ఇద్దరి పార్టీల నుంచి మొత్తం 18 ఎంపీ సీట్లు కేంద్రంలోని ఎన్డీయే ప్రాణప్రదంగా మారాయి. దీంతో గతంలో ఎన్నడూ లేని విధంగా చంద్రబాబుకు పవన్‌కి ఎన్డీయేలో ఎంతో ప్రాధాన్యత లభిస్తోంది. ఇదిలా ఉంటే హర్యానా ముఖ్యమంత్రిగా నయాబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమానికి చంద్రబాబు పవన్‌లకు ఆహ్వానం అందింది. దాంతో ఈ ఇద్దరూ ప్రత్యేక విమానంలో బయలుదేరి చండీఘర్ చేరుకున్నారు. ఈ ప్రమాణంలో ఈ ఇద్దరు నేతలు ఆకర్షణగా

# మూసీ ఒడ్డున 3 నెలలు ఉంటారా!?

● కేటీఆర్, హరీశ్‌రావు, ఈటలను ప్రశ్నించిన సీఎం రేవంత్‌రెడ్డి

● మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవనం

● సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మూసీనది అభివృద్ధి ప్రాజెక్టుపై సీఎం వివరాలు వెల్లడి

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మూసీనది అభివృద్ధి ప్రాజెక్టు వివరాలు వెల్లడించారు.
"మూసీ దుర్గంధంలో మగ్గిపోతున్న వారికి మెరుగైన జీవితం ఇవ్వాలని ఈ ప్రాజెక్టు తలపెట్టాం. నగరం మధ్య గుండా నది వెళ్తున్న రాజధాని మరొకటి ఈ దేశంలో లేదు. దాదాపు 300 కి .మీ ప్రవహించే మూసీకి ఎంతో చరిత్ర, విశిష్టత ఉంది. మేం చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవం. కొందరు మెదడులో మూసీలో ఉన్న మురికికంటే ఎక్కువ విషం నింపుకొన్నారు. మెదడులో విషం నింపుకొని మూసీ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారు.

**నిర్దయగా ఎవరినీ ఖాళీ చేయించలేదు**

మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ఈ ప్రభుత్వ ఆలోచన. మల్లన్న సాగర్, వేమలఘాట్‌లో ఏం జరిగిందో గుర్తు తెచ్చుకోవాలి. రాత్రికి రాత్రే పోలీసులతో కొట్టించి, గుర్రాలతో తొక్కించి మేం ఖాళీ చేయించటం లేదు. రంగనాయక్‌సాగర్,

# పరిశ్రమలకు పట్టు తివాచీ

● ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం: సీఎం చంద్రబాబు

● పారిశ్రామిక వేత్తలకు రెడ్ కార్పెట్ పరుస్తానన్న సీఎం

● దేశంలోనే ఏపీలో అత్యుత్తమ వ్యాపార అనుకూల వ్యవస్థ

● ప్రధాని మోదీ అధ్యక్షతన చండీగఢ్‌లో ఎన్డీయే సీఎంల కౌన్సిల్ సమావేశంలో మాట్లాడిన చంద్రబాబు




**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**
పెట్టుబడి దారులకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామం అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రెడ్ కార్పెట్ ఆహ్వానమంటూ స్వాగతించారు.
ఏపీ ఇప్పుడు కొత్త అత్యుత్తమ విధానాలతో ఆహ్వానం పలుకుతోందన్నారు. ప్రధాని మోదీ అధ్యక్షతన చండీగఢ్‌లో ఎన్డీయే సీఎంల కౌన్సిల్ సమావేశం జరిగింది. ఏపీ నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్ , మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, గోవా, ఒడిశా, మణిపూర్, ఛత్తీస్‌గఢ్, సీఎంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ఆంధ్రప్రదేశ్ పూర్తిగా వ్యాపార అనుకూల రాష్ట్రం. కొత్త పాలసీ ఫ్రేమ్‌వర్క్ పరిశ్రమ అనుభవజ్ఞులతో రూపొందించాం. వ్యవస్థాపక స్ఫూర్తి, వ్యాపారాలను పెంపొందించడమే లక్ష్యం. దేశంలోనే అత్యుత్తమ వ్యాపార అనుకూల వ్యవస్థను నిర్మిస్తున్నాం. అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని హామీ ఇస్తున్నా. దేశంలో, ఏపీలో పెట్టుబడులకు ఇంతకంటే మంచి సమయం లేదు. ఈ ఉత్తేజకరమైన వృద్ధి ప్రయాణంలో మాతో సహకరించండి. వ్యాపార పరిధిలు, రాష్ట్ర సామర్థ్యం పరస్పరం విస్తరించుకునే అవకాశమిది. ఏపీలో నూతన పెట్టుబడుల కోసం ఎదురుచూస్తున్నాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

# టీటీడీపీ పునర్జీవనానికి కసరత్తు

● తెలంగాణలో టీడీపీకి తగ్గని బలమైన కేడర్

● వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్న శ్రేణులు

● స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి నేతలు సై

● బీఆర్ఎస్‌ను పూర్తిస్థాయిలో దెబ్బతీసే యత్నం



2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలుగుదేశం అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమం త్రి నారా చంద్రబాబునాయుడు కేసీఆర్ విష యంలో టిట్ ఫర్ టాట్ అన్నట్లుగా వ్యవహరి స్తున్నారా? 2019లో తెలుగుదేశం పార్టీ ఓటమిపై కేసీఆర్ చేసిన రిటర్న్ గిఫ్ట్ వ్యాఖ్యలకు చంద్రబాబు ఇప్పుడు అదే రీతిలో బదులు చెప్పడానికి రెడీ అయిపోయారా?
ప్రత్యర్థులకు అందని వ్యూహాలతో చెలరేగిపోతారన్న పేరున్న కేసీఆర్ చంద్రబాబు ఎత్తులతో చతికిలపడిపోయారా? అంటే పరిశీలకులు ఔననే అంటున్నారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పరాజయానికి చంద్రబాబు వ్యూహాత్మకంగా తెలుగుదేశం పార్టీని పోటీకి దూరంగా ఉంచడమే ప్రధాన కారణమని అంటున్నారు. సరే అది పక్కన పెడితే..
ఆంధ్రప్రదేశ్ లో చారిత్రాత్మక విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ ఇప్పుడు తెలంగాణలో బలోపేతంపై దృష్టి సారించింది. చంద్రబాబు నాయుడు తెలంగాణలో పార్టీకి పూర్వవైభవం తీసుకురావడంపై నజర్ పెట్టారు. కారణాలేమైతేనేం.. రాష్ట్ర విభజన తరువాత తెలంగాణలో తెలుగుదేశం నేతలు చాలా వరకూ తమ దారి తాము చూసుకున్నారు. పార్టీని వీడారు. అయితే పార్టీ క్యాడర్ మాత్రం చెక్కుచెదరలేదు. ఆ విషయం విభజన తరువాత జరిగిన ప్రతి ఎన్నికలోనూ ప్రస్ఫుటంగా అవగతమైంది. తెలంగాణలో ఏ ఎన్నిక జరిగినా...
పార్టీలన్నీ తెలుగుదేశం క్యాడర్ మద్దతు కోసం ప్రాకులాడాయి, ప్రయత్నించాయి. ఆ పార్టీ క్యాడర్ మద్దతు పొందిన పార్టీనే విజయం వరిస్తుందన్న నమ్మకమే ఇందుకు కారణం. అది

## వైకాపా నేత కుక్కల విద్యాసాగర్ రిమాండ్ పొడిగింపు



**విజయవాడ-నవభూమిబ్యూరో:** ముంబయి నటి కాదంబరీ జెత్వానీ కేసులో నిందితుడు, వైకాపా నేత కుక్కల విద్యాసాగర్ రిమాండ్ పొడిగించారు. విజయవాడ నాలుగో ఏసీఎంఎం కోర్టు ఈ నెల 29 వరకు రిమాండ్‌ను పొడిగించింది. ఈ కేసులో ఆయన ఏ1గా చేర్చారు. ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

## ఏపీ సీఎస్‌కు రిపోర్టు చేసిన నలుగురు ఐఏఎస్ అధికారులు



**అమరావతి-నవభూమిబ్యూరో:** డీవోపీటీ ఆదేశాల మేరకు నలుగురు ఐఏఎస్ అధికారులు ఏపీలో రిపోర్టు చేశారు. ఏపీ సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్‌ను ఆమ్రపాలి, రోనాల్డ్ రోస్, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్ కలిశారు. బుధవారం సాయంత్రం తెలంగాణ నుంచి ఈ నలుగురు అధికారులూ రిలీవ్ అయ్యారు. డీవోపీటీ ఆదేశాలపై జోక్యం చేసుకునేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించడంతో ఇక్కడ రిపోర్టు చేశారు.

# తెలియదు.. గుర్తు లేదు

● పోలీసుల ప్రశ్నలకు సజ్జల సమాధానం

● తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో సజ్జలను విచారించిన మంగళగిరి డీఎస్పీ,సీఐ శ్రీనివాసరావు

● సజ్జల విచారణకు సహకరించలేదన్న సీఐ



**మంగళగిరి-నవభూమిప్రతినిధి:** గుంటూరు జిల్లా మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి విచారణ ముగిసింది. తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో సజ్జలను..మంగళగిరి డీఎస్పీ మురళీ కృష్ణ, గ్రామీణ సీఐ శ్రీనివాసరావు విచారించారు. కేసుకు సంబంధించి 38 ప్రశ్నలు సంధించినట్టు సమాచారం. పోలీసులు ఏం అడిగినా తెలియదు, గుర్తులేదు అని సజ్జల సమాధానమిచ్చారు. తెదేపా కార్యాలయంపై దాడి కేసులో నిందితుల ఇచ్చిన సమాచారం ఆధారంగా సజ్జల పాత్రను పోలీసులు గుర్తించి.. విచారణకు పిలిపించారు.

**విచారణకు సజ్జల సహకరించలేదు: సీఐ**

"తెదేపా కార్యాలయంపై దాడి కేసులో ఏ120గా సజ్జలను విచారించాం. ముందుగా సిద్ధం చేసుకున్న 38 ప్రశ్నలు అడిగాం. చాలా ప్రశ్నలకు తెలియదు, గుర్తులేదు అని సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వంలో సజ్జల సలహాదారుగా ఉన్నారు. మా వద్ద ఉన్న ఆధారాలతో ప్రశ్నించాం. సజ్జలను ఫోన్ అడిగినా ఇవ్వలేదు. విచారణకు ఆయన సహకరించలేదు. మా ప్రశ్నలకు వ్యతిరేక ధోరణిలో సమాధానాలు ఇచ్చారు. ఘటన జరిగిన రోజు తాను అక్కడ లేనని చెప్పారు. ఈ కేసులో సజ్జల పాత్ర ఉన్నట్టు మా వద్ద ఆధారాలు ఉన్నాయి.

# మూసీకి పునరుజ్జీవం

◆ గొప్ప ప్రాజెక్టులతో ప్రపంచ పటంలో హైదరాబాద్

◆ బ్రాండ్ ఇమేజ్ పెరిగితేనే నిర్మాణ రంగం విస్తరణ

◆ బిల్డర్ల సమస్యలు పరిష్కరిస్తాం

◆ చెరువులు, కుంటల పునరుద్ధరణ..

◆ బిల్డర్లతో భట్టి, ఉత్తమ్ సమావేశం

◆ బిల్డర్లతో సమావేశమైన ఉప ముఖ్యమంత్రి

2



## కాటేసిన కల్తీ మద్యం

◆ 20కి చేరిన మృతుల సంఖ్య

◆ బిహార్ రాష్ట్రం సివాన్, సారణ్ జిల్లాల్లో ఘటన

◆ ముగ్గురిని అరెస్టు,పోలీసుల సస్పెన్షన్

**పట్నా-నవభూమిబ్యూరో:** సంపూర్ణ మద్య నిషేధం అమల్లో ఉన్న బిహార్ రాష్ట్రంలో మరోసారి కల్తీ మద్యం కాటేసింది. సివాన్, సారణ్ జిల్లాల్లో ఈ కల్తీ మద్యం కారణంగా మృతిచెందిన వారి సంఖ్య 20కి పెరిగింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, ముగ్గురిని అరెస్టు చేసినట్లు సివాన్ ఎస్పీ అమితేశ్ కుమార్ గురువారం వెల్లడించారు. కల్తీ మద్యం విక్రయాలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గానూ పంచాయతీ బీట్ పోలీసు అధికారులను సస్పెండ్ చేసినట్లు తెలిపారు.
అక్టోబరు 15న సివాన్, సారణ్ జిల్లాలకు చెందిన కొందరు కల్తీ మద్యం తాగి తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. వీరిని ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఇప్పటివరకు 20 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.
కాగా.. బిహార్‌లో మద్యం వినియోగం, విక్రయాలపై 2016 ఏప్రిల్‌లోనే పూర్తిగా నిషేధం విధించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఇక్కడ అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఇక, కల్తీ మద్యం కారణంగా కొన్నేళ్లుగా వందల మంది ప్రాణాలు కోల్పోతున్నారు.

# తెలంగాణలో పెరగనున్న మద్యం ధరలు?

● మద్యం ధరలను పెంచాలని కోరుతున్న బ్రూవరీలు

● మద్యం ధరలు 15 శాతం వరకు పెరిగే అవకాశం

● మద్యంపై రూ.20 నుంచి రూ.150 వరకు పెరిగే అవకాశం

2

మద్యం ధరల పెంపునకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైనట్లుగా మీడియాలో కథనాలు వస్తున్నాయి. మద్యం ధరలు పెంచాలని బ్రూవరీలు... ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ప్రభుత్వం కూడా అందుకు సిద్ధంగా ఉందని తెలుస్తోంది. అదే జరిగితే ధరలు 15 శాతం వరకు పెరిగే అవకాశం కనిపిస్తోంది.
సాధారణంగా ప్రభుత్వం ధరలను ప్రతి రెండేళ్లకోసారి పెంచుతుంది. వివిధ రకాల మద్యంపై రూ.20 నుంచి రూ.150 వరకు పెంచాలని బ్రూవరీలు ప్రభుత్వాన్ని కోరాయి. తెలంగాణలోని 6 బ్రూవరీల్లో ప్రతి సంవత్సరం



# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.. రాష్ట్రంలో ఐదురోజులు వర్షాలు..!

**హైదరాబాద్‌-నవభూమి:** తెలంగాణలో రాబోయే ఐదురోజులు వానలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర కోస్తా, తమిళనాడులో కేంద్రీకృతమైన అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితలం ఆవర్తనం కొనసాగుతుందని.. సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని పేర్కొంది. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి దిశకు వంగి ఉందని పేర్కొంది. ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతంలో ఈ నెల 20 వరకు ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. దాని ప్రభావంతో 22 వరకు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని.. ఆ తర్వాత వాయువ దిశగా పయనిస్తూ మరింత బలపడే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలోని ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడేందుకు అవకాశాలున్నాయని చెప్పింది. శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలతో పాటు వికారాబాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, నారాయణపే, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలుపడుతాయని ఐఎండీ అంచనా వేసింది.



## పులులు, ఏనుగులను తరలిస్తున్న ట్రక్కు బోల్తా.. రోడ్డుపై పడిన మొసళ్లు


**హైదరాబాద్‌-నవభూమి:** పులులు, ఏనుగులు వంటి జంతువులను తరలిస్తున్న ఓ ట్రక్కు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో అందులోని ప్రాణులన్నీ సురక్షితంగా బయటపడ్డాయి. ఈ ఘటన తెలంగాణ రాష్ట్రం నిర్మల్ జిల్లాలో చోటు చేసుకుంది. బీహార్ రాజధాని పట్నాలోని సంజయ్‌గాంధీ జాతీయ జూ పార్కు నుంచి వివిధ రకాల జంతువుల్ని రెండు వాహనాల్లో బెంగళూరులోని బన్నేర్‌గట్ట జాతీయ పార్కు కు తరలిస్తున్నారు. వీటిల్లో ఎనిమిది మొసళ్లు రెండు తెల్ల ఏనుగులు, రెండు తెల్ల పులులు సహా ఇతర జంతువులు ఉన్నాయి. అయితే, నిర్మల్ జిల్లా మామడ మండలం మొండిగుట్ట గ్రామానికి చేరుకోగానే ఓ ట్రక్కు ప్రమాదానికి గురైంది. డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయి సిమెంట్ స్తంభాన్ని ఢీ కొట్టాడు. దీంతో వాహనం రోడ్డు పక్కకు బోల్తాపడిపోయింది. ఈ ఘటనలో మొత్తం ఎనిమిది మొసళ్లలో రెండు బయటపడ్డాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అటవీ శాఖ అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టారు. రోడ్డుపై పడిపోయిన మొసళ్లను తిరిగి పట్టుకున్నారు. అనంతరం మరో వాహనాన్ని ఏర్పాటుచేసి అన్నింటినీ బెంగళూరు తరలించారు.

## వికారాబాద్ జిల్లాలో ఘోర ప్రమాదం.. ముగ్గురు దుర్మరణం



**హైదరాబాద్‌-నవభూమి:** వికారాబాద్ జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. పూడూరు గేట్ వద్ద ఆర్టీసీ బస్సు బైక్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఓ ఇద్దరు యువకులు, ఓ బాలుడు కలిసి బైక్‌పై పూడూరు నుంచి మేడికొండ వైపు వెళ్తున్నారు. హైదరాబాద్ నుంచి కర్ణాటక వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు.. బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తున్న ముగ్గురు మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆర్టీసీ బస్సును పోలీసు స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతుల్లో ఇద్దరు మేడికొండ, ఒకరు గొంగుపల్లి గ్రామానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## యాదగిరిగుట్ట దేవస్థాన చరిత్రలో కేసీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారు.. ప్రముఖ హీరో సుమన్ కితాబ్



**యాదాద్రి భువనగిరి -నవభూమి::** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన పునర్నిర్మాణంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారని ప్రముఖ హీరో సుమన్ కితాబిచ్చారు. గురువారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన సమయంలో యాదాద్రి ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్నప్పుడు స్వామి వారిని దర్శించుకున్నానని తెలిపారు. ప్రస్తుతం పూర్తయిన తర్వాత దేవుని దర్శించుకోవడం ఇదే మొదటి సారి అని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణ శైలిని చూస్తుంటే ఎంతో అద్భుతంగా కనువిందుగా, రమణీయంగా ఉందన్నారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఆలయ పరిశుభ్రతను ఆయన మెచ్చుకున్నారు. పారిశుద్ధ్యంపై భక్తులు సైతం సహకరించాలని సుమన్ కోరారు.

## తెలియదు.. గుర్తు లేదు

**(1వపేజీ తరువాయి)**కేసును విచారించాం. కేసు దర్యాప్తు దాదాపు చివరిదశకు వచ్చింది. చాలా మంది నిందితులు కోర్టుల ద్వారా రక్షణ పొందారు. దీనివల్ల కేసు విచారణ వేగంగా జరగట్లేదు. నిందితులను అరెస్టు చేస్తే విచారణ త్వరగా పూర్తవుతుంది. కేసును ప్రభుత్వం సీఐడీకి ఇచ్చింది. ఉత్తర్వులు రాగానే దస్త్రాలను సీఐడీకి ఇస్తాం"అని మంగళగిరి గ్రామీణ సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

## మావోయిస్టు అగ్రనేత సుజాతక్క అరెస్టు?

**గట్టు-నవభూమి:** మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యురాలు సుజాతక్క ప్రస్తుతం ఎక్కడ ఉన్నారనే అంశం మిస్టరీగా మారింది. సుజాతక్కను రెండు రోజుల క్రితం తెలంగాణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. 43 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్న సుజాతక్క అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రికి వెళుతుండగా పోలీసులు పట్టుకున్నారని అంటున్నారు. దీనిపై అటు పోలీసులు ఇటు మావోయిస్టుల నుంచి ఎలాంటి ప్రకటన లేదు. జోగుళాంబ గద్వాల జిల్లా గట్టు మండలం పెంచికలపాడుకు చెందిన పటేల్ తిమ్మారెడ్డి, వెంకమ్మల రెండో సంతానమైన పద్మ అలియాస్ కల్పన, సుజాత, మైనా.. చదువుకునే రోజుల్లోనే మావోయిస్టు భావజాలంతో పనిచేస్తున్న పటేల్ సుధాకర్‌రెడ్డి ప్రభావంతో అడవిబాట పట్టారు.
తెల్కపల్లి దళంలో సభ్యురాలిగా చేరి.. ప్రస్తుతం కేంద్ర కమిటీ సభ్యురాలిగా సౌత్ బస్తర్ కేంద్రంగా పని చేస్తున్నారు. మావోయిస్టులు ఆమెను పెద్ద దిక్కుగా భావిస్తారు. నేటికీ ఆమె అడుగు జాడల్లో ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. సుజాత ఉద్యమంలో ఉన్నప్పుడే మావోయిస్టు అగ్రనేత మల్లోజుల కోటేశ్వర్‌రావును 1987లో వివాహం చేసుకున్నారు. పశ్చిమ బెంగాల్ జార్‌గ్రామ్‌లోని బురిశోల్‌లో 2011లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కిషన్‌జీ మరణించారు. అప్పట్నించి పోలీసులు సుజాత కోసం గాలిస్తున్నారు. ఆమెపై ప్రభుత్వం రూ.కోటి రివార్డు కూడా ప్రకటించింది. సుజాత వయస్సు ప్రస్తుత 67 ఏళ్లు కాగా కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిసింది. ప్రస్తుతం నడవలేని స్థితిలో ఉండగా, ఆమెకు వైద్యం చేయించేందుకు దండకారణ్యం నుంచి హైదరాబాద్ తరలిస్తుండగా భద్రాద్రి జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు అనారోగ్యంతో ఆమే లొంగిపోయారని ప్రచారం కూడా జరుగుతోంది. ఆమె లొంగుబాటుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఐగా పని చేస్తున్న ఓ పోలీసు అధికారి కీలకపాత్ర పోషించారని అంటున్నారు.

# రూపాయి పనికి రూ.10 చెల్లింపు



**హైదరాబాద్‌-నవభూమి:** మహానగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ)లో పారిశుద్ధ్యం పేరిట ప్రైవేటు సంస్థలు దర్జాగా ఖజానాను ఊడ్చేస్తున్నాయి. రూపాయి పనికి సుమారు రూ.10 వసూలు చేస్తూ కోట్లాది రూపాయలను జేబుల్లో వేసుకుంటున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఉన్నతస్థాయి ఆదేశాలతో కాంట్రాక్టులు దక్కించుకున్న సంస్థలు.. ప్రస్తుత కాంగ్రెస్ హయాంలోనూ అదే హవా కొనసాగిస్తుండడం విశేషం. అధిక పైసలకు రుచిమరిగిన ఏజెన్సీలు.. కాంట్రాక్టు పొడిగింపునకు ఉన్నతస్థాయిలో ఒత్తిళ్లు తీసుకొస్తున్నాయి. ఇందుకు గ్రేటర్‌లోని కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరిస్తుండడం గమనార్హం. తాజాగా ఓ సంస్థ కాంట్రాక్టు గడువు పొడిగింపునకు సిఫార్సు చేస్తూ ఓ ఎమ్మెల్యే జీహెచ్ఎంసీ కమిషనర్, అదనపు కమిషనర్లకు లేఖ రాశారు.
మెరుగైన నిర్వహణ కోసం నగరంలోని పర్యాటక ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను ప్రైవేట్ సంస్థలకు అప్పగించారు. సాధారణంగా కిలోమీటరు మేర రహదారిపై పారిశుధ్య నిర్వహణకు జీహెచ్ఎంసీ ఏటా రూ.40 వేల వరకు ఖర్చు చేస్తోంది. అదే ప్రైవేట్ ఏజెన్సీకి మాత్రం రూ.3.12 లక్షల చొప్పున చెల్లిస్తోంది. రెండువిడతల్లో పనిచేసే కార్మికులు ఎప్పటికప్పుడు ఆయా ప్రాంతాల్లో చెత్తాచెదారాన్ని తొలగిస్తారని, అందుకే అదనపు వ్యయం అని అధికారులు చెబుతున్నారు. అలా చూసినా కిలోమీటరుకు రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు కావాలి. కానీ జీహెచ్ఎంసీ మాత్రం ఆ సంస్థలకు కిలోమీటరుకు రూ.3.12 లక్షలను అప్పనంగా చెల్లిస్తోంది.
ఎమ్మెల్యే సిఫారసు..దేశ, విదేశీ పర్యాటకులు సందర్శించే నగరంలోని చార్మినార్, మక్కామసీదు, గోల్కొండ కోట, ఫలక్‌నుమా ప్యాలెస్, సాలార్‌జంగ్ మ్యూజియం, బాపూఘాట్, కుతుబ్‌షాహీ టూంబ్స్, పైగా టూంబ్స్, నాంపల్లి పబ్లిక్‌గార్డెన్( అసెంబ్లీ, బిర్లా మందిర్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను గత ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు అప్పగించింది. ఆ ప్రాంతాల్లో అపరిశుభ్రత ఉంటే నగర పర్యాటకంపై ప్రభావం చూపుతుందన్న ఆలోచనతో నిర్ణయం తీసుకున్నారు. 9 ప్రాంతాల్లోని 73.75 కి.మీల కారిడార్లలో పారిశుధ్య నిర్వహణ బాధ్యతలను ఎక్సోరా కార్పొరేట్ సర్వీసెస్, లా మెక్‌లీన్ సంస్థలకు అప్పగించారు. ఇందుకోసం నెలకు రూ.2.30 కోట్ల చొప్పున ఏడాదికి సుమారు రూ.27 కోట్ల నుంచి రూ.28 కోట్లు బల్దియా చెల్లిస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఓ కీలక మంత్రి వద్ద పనిచేసే అధికారి సూచనల మేరకు ఏజెన్సీలను ఎంపిక చేశారు. గడువు ముగిసినా గతంలోనే పలుమార్లు కాలవ్యవధి పొడిగించారు. ప్రస్తుతం సెప్టెంబరు నుంచి ఫిబ్రవరి 2025 వరకు మరోమారు గడువు పొడిగించాలని ఎక్సోరా సంస్థ జీహెచ్ఎంసీని కోరింది. ఈ వినతిని పారిశుధ్య నిర్వహణ విభాగం పక్కనపెట్టి పొడిగింపు అవసరం లేదని ఉన్నతాధికారులకు నివేదించింది. దీంతో అలవాటైన పద్ధతిలో ప్రజాప్రతినిధులను సదరు సంస్థ రంగంలోకి దింపింది. ఎక్సోరా సంస్థ గడువు పొడిగించాలని ఎంఐఎం ఎమ్మెల్యే ఒకరు సిఫార్సు లేఖ ఇచ్చారు. గ్రేటర్‌లోని ఓ కీలక ప్రజాప్రతినిధి కూడా పారిశుధ్య నిర్వహణ ప్రైవేట్ సంస్థల ఆధీనంలో ఉండేలా, లూ-కెఫేలపై ఈగ వాలకుండా చూసుకుంటారని ప్రచారం జరుగుతోంది.

# హైడ్రా బాధితులకు అండగా ఉంటాం..



**హైదరాబాద్‌-నవభూమి:** హైడ్రా బాధితులకు అండగా నిలిచేందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్( పార్టీ భవన్‌లో నిర్వహించిన సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి(తోపాటు మల్కాజిగిరి లోక్‌సభ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో మూసీ ప్రక్షాళనపై న్యాయపరంగా బాధితులకు అండగా నిలిచే అంశంపై నగర ఎమ్మెల్యేలతో కేటీఆర్ చర్చించారు. పార్టీ భవన్‌కు వచ్చిన హైడ్రా బాధితులకు తమ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి లోక్‌సభ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి కేటీఆర్‌కు పలు సూచనలు చేశారు.

# మూసీకి పునరుజ్జీవం

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, వరల్డ్ క్లాస్ స్టేడియంలు, స్కిల్ యూనివర్సిటీ వంటి గొప్ప ప్రాజెక్టులతో హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో నిలపబోతున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాజధాని మహానగరాన్ని నలుదిశలా విస్తరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడానికి వెనకాడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగితేనే నిర్మాణ రంగం విస్తరిస్తుందని పేర్కొన్నారు. బుధవారం సచివాలయంలో బిల్డర్లతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమాం "రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ బిల్డర్లు సంపద సృష్టికర్తలని వారి సమస్యలను ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రిమండలి కూడా బిల్డర్లకు ఈ విషయాన్ని తెలియజేయాలనే అభిప్రాయంతోనే ప్రత్యేకంగా సమావేశమైనట్లు తెలిపారు. నగర విస్తరణలో బిల్డర్ల పాత్ర బలంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుకుంటోందన్నారు. రాష్ట్రంలో నిర్మాణ రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు బిల్డర్లు కోరిన విధంగా బ్యాంకర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని భట్టి హామీ ఇచ్చారు. నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ప్రభుత్వ శాఖల ద్వారా మీరు కోరినట్లు స్పష్టత ఇప్పిస్తామని తెలిపారు. హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం ఉన్న చెరువులు, కుంటలను కాపాడుకొని భవిష్యత్తు తరాలకు అందించాలనే ఉన్నత లక్ష్యంతో ప్రభుత్వం ఉందని ఇందులో మరో ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. మూసీ నదిని పునరుజ్జీవింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వం బలంగా భావిస్తోందని తెలిపారు. బిల్డర్లు తమ దృష్టికి తీసుకువచ్చిన అన్ని అంశాలు ముఖ్యమంత్రితో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు.

**హైదరాబాద్ నగర అభివృద్ధికి రూ.10 వేల కోట్లు: ఉత్తమ్**

హైదరాబాద్‌ను విశ్వ నగరంగా మార్చేందుకే రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఇటీవల బడ్జెట్లో రూ.10వేల కోట్లను కేటాయించినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పెట్టుబడి వ్యయం కోసమే ఈ నిధులను వెచ్చిస్తామన్నారు. బిల్డర్ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించి పరిష్కరిస్తుందన్నారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రత్యేక కార్యదర్శి కృష్ణభాస్కర్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, తెలంగాణ, హైదరాబాద్ క్రెడాయ్ అధ్యక్షులు ప్రేమ్‌సాగర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నరెడ్కో అధ్యక్షుడు విజయసాయి, తెలంగాణ బిల్డర్స్ అధ్యక్షుడు ప్రభాకర్‌రావు, తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీపీ పునర్జీవనానికి కసరత్తు

**(1వపేజీ తరువాయి)**కేవలం నమ్మకం కాదు.. నూటిని నూరుపాళ్లూ వాస్తవం అన్న సంగతి 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో సందేహాలకు అతీతంగా రుజువైంది.
ఎవరు ఔనన్నా కాదన్నా తెలంగాణలో తెలుగుదేశం పార్టీ చాలా బలంగా ఉంది. తెలంగాణలో తెలుగు దేశం పార్టీకి నేతలు లేరు కానీ కార్యకర్తలు మాత్రం పార్టీ పట్ల విశ్వాసంతో, అంకిత భావంతో పని చేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నారు.. ఉంటారు. రాష్ట్ర విభజన అనంతర రాజకీయ పరిణామాల కారణంగా రాష్ట్రంలో తెలుగుదేశం యాక్టివ్ రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ ఆ పార్టీ పునాదులు రాష్ట్రంలో ఇసుమంతైనా చెక్కు చెదరలేదు.
పార్టీ అధినేత చంద్రబాబు ఒక్క పిలుపు ఇస్తే చాలు ఇక్కడ జెండా ఎగురవేయడానికి క్యాడర్ సిద్ధంగా ఉంది. ఈ విషయం గత ఏడాది డిసెంబర్ లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో అన్ని పార్టీలూ తెలుగుదేశం జెండా పట్టడంతో మరోసారి రుజువైంది. ఇక ఇప్పుడు రాష్ట్రంలో పార్టీపై చంద్రబాబు దృష్టి పెట్టడం అంటే బీఆర్ఎస్ ఉనికి మాత్రంగా కూడా మిగిలే అవకాలు అంతంత మాత్రంగానే ఉంటాయని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఏపీ ముఖ్యమంత్రిగా తాను ఎంత బిజీగా ఉన్నా తెలంగాణలో పార్టీ కోసం సమయం కేటాయిస్తానని విస్పష్టంగా ప్రకటించిన చంద్రబాబు. తెలంగాణలో స్థానిక ఎన్నికలలో తెలుగుదేశం పోటీ చేస్తుందని ప్రకటించారు. దీంతో ఇప్పుడిప్పుడే ఊపిరి పీల్చుకుంటున్న బీఆర్ఎస్ బేజారైపోయింది. హైడ్రా, రుణమాఫీ, రైతు బంధు వంటి విషయాల్లో రేవంత్ సర్కార్ తీరును ప్రశ్నిస్తూ ఇప్పుడిప్పుడే ప్రజలలోకి వస్తున్న బీఆర్ఎస్ నేతలు తెలుగుదేశం ఎంట్రీతో జావగారిపోతున్నారు. ఎందుకంటే తెలంగాణలో తెలుగుదేశం కోసం అంకిత భావంతో పని చేసే కార్యకర్తలు ఉన్నారు. ఈ పదేళ్ల కాలంలో వారంతా ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ కు మద్దతు ఇస్తూ వచ్చారు. ఆ మద్దతు 2023 ఎన్నికలలో లభించకపోవడంతోనే బీఆర్ఎస్ పరాజయం పాలయ్యింది. ఇప్పుడు మళ్లీ తెలంగాణ తెలుగుదేశం దగ్గరకు వస్తే.. పార్టీకి బలమైన పునాదులు ఉన్నాయి.
వాటిని చెక్కు చెదరకుండా కాపాడుతున్న క్యాడర్ ఉంది. మరి రాష్ట్రంలో పార్టీని ముందుండి నడిపించే నాయకుడు ఎవరు అంటే మాత్రం సమాధానం దొరకదు. అందుకే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా.. ఆ రాష్ట్ర అభివృద్ధి కోసం క్షణం తీరిక లేకుండా ఉన్నప్పటికీ..
తరచుగా హైదరాబాద్ వచ్చి ఎన్టీఆర్ భవన్ లో క్యాడర్ కు అందుబాటులో ఉండాలని నిర్ణయించుకున్నారు. అదే విధంగా రాష్ట్రంలో పార్టీకి సమర్థుడైన అధ్యక్షుడి ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. ఒక సారి చంద్రబాబు తెలంగాణలో పార్టీపై దృష్టి పెట్టాననీ, పూర్వ వైభవం దిశగా పార్టీని నడిపిస్తాననీ ప్రకటించగానే.. ఇంత కాలం అక్కడా ఇక్కడా సర్దుకుని పబ్బం గడిపేస్తున్న మాజీలంతా తెలుగుదేశం వైపు చూస్తున్నారు.
ఆ సంగతి అలా ఉంచితే.. ఇంత కాలం పార్టీలో ఉంటూ కూడా ఏ మాత్రం క్రియాశీలంగా లేని నేతలు అలర్ట్ అయిపోయారు. పార్టీని అంటిపెట్టుకుని ఉన్నామని చెప్పుకుంటూ పార్టీ పదవుల కోసం రేసులోకి వచ్చేస్తున్నారు. ఈ పదేళ్లలో పట్టుమని పది సార్లు కూడా ఎన్టీఆర్ భవన్ లో అడుగుపెట్టని నేతలు సైతం తామే పార్టీకి ఇంత కాలం పెద్దదిక్కుగా ఉన్నామని చెప్పుకోవడానికి పోటీలు పడుతున్నారు.
ఇలా పార్టీ పదవి కోసం అర్రులు చాస్తున్న వారిలో కార్యకర్తలలో పలుకుబడి ఉన్నవారెవరు అంటే ఎవరూ కనిపించని పరిస్థితి ఉంది.

## తెలంగాణలో పెరగనున్న మద్యం ధరలు?

**(1వపేజీ తరువాయి)**88 కోట్ల లీటర్ల బీరు ఉత్పత్తి అవుతోంది. ప్రతి సంవత్సరం దసరా పండుగ సమయంలో మద్యం అమ్మకాలు భారీగా పెరుగుతాయి. ఈసారి పది రోజుల వ్యవధిలో రూ.1,100 కోట్లకు పైగా మద్యాన్ని తెలంగాణ మందుబాబులు తాగేశారు.
మద్యం అమ్మకాల్లో ఈసారి కూడా హైదరాబాద్ ముందు నిలిచింది. సెప్టెంబర్ 30 వరకు రూ.2,838 కోట్ల మద్యం అమ్మకాలు జరగగా... అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ రూ.1,100 కోట్ల విలువైన 10 లక్షల 44 వేల కేసుల మద్యం అమ్మకాలు జరిగాయని ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. 10 రోజుల వ్యవధిలో 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడుపోయినట్లుగా తెలుస్తోంది.

## మూసీ ఒడ్డున 3 నెలలు ఉంటారా!?

**(1వపేజీ తరువాయి)**కొండపోచమ్మ.. ఇలా ఎక్కడికైనా నేను వస్తా. నేడు మూసీ నది కాలుష్యానికి ప్రతీకగా మారింది. 1600కు పైగా నివాసాలు పూర్తిగా మూసీ నది గర్భంలో ఉన్నాయి. మల్లన్నసాగర్‌లో మునిగిపోయిన 14 గ్రామాల్లో ఎలా వ్యవహరించారో తెలుసా? మేం ఉన్నపళంగా, నిర్దయగా ఎవరినీ ఖాళీ చేయించలేదు. నిర్వాసితులకు రెండుపడక గదుల ఇళ్లు కేటాయించి, రూ.25వేలు ఇచ్చాం. చెరువుల్లో అక్రమంగా నిర్మించుకున్న భవనాలనే హైడ్రా కూల్చింది. మూసీ పరివాహకంలో ఎవరి ఇళ్లను హైడ్రా కూల్చలేదు. చినుకు పడితే చాలు హైదరాబాద్‌లో గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతోంది. రోడ్లపై పడిన వర్షపు నీరు చెరువుల్లోకి, నదుల్లోకి చేరాలా.. అలాగే రోడ్లపై ఉండాలా?" అని సీఎం ప్రశ్నించారు.

**ఆ ముగ్గురూ మూసీ ఒడ్డున ఉంటారా?**

"మూసీ సుందరీకరణ కోసం ప్రణాళికలు రూపొందించామని కేటీఆర్ అనలేదా? అడ్డుకుంటున్న నేతలు 3 నెలలు మూసీ ఒడ్డున జీవించాలి. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల 3 నెలలు మూసీ ఒడ్డున ఉండాలి. వాళు 3 నెలలు అక్కడ ఉంటామంటే కావాల్సిన వసతులు కూడా కల్పిస్తాం. ఆ ముగ్గురూ మూడు నెలలు అక్కడ ఉంటే.. ఈ ప్రాజెక్టును ఆ పేస్తాం. మూసీ పరివాహకంలోనే ఉండి ప్రజల కోసం పోరాడాలి, వారి జీవితం బాగుందని నిరూపించాలి. మూసీ ప్రజల కోసం ఏం చేద్దామో అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇవ్వాలి. మూసీ పునరుజ్జీవం కోసం మీ వద్ద ఉన్న ప్రణాళిక చెప్పండి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సూచనలు, సలహాలు ఇవ్వాలి. విపక్ష నేతల సందేహాలు ఏమిటో చెప్పాలి" అని సీఎం ప్రశ్నించారు.

## మిస్ ఇండియా-2024గా నిఖిత పోర్వాల్

**(1వపేజీ తరువాయి)**తుది పోరులో అదరగొట్టిన నిఖిత పోర్వాల్ కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. టైటిల్ గెలిచిన తర్వాత సోషల్ మీడియా వేదికగా ఉజ్జయినికి చెందిన నిఖిత తన ఆనందాన్ని వ్యక్తంచేశారు. " ఇప్పుడు నేను అనుభవిస్తోన్న ఆనందాన్ని వర్ణించలేను. ఇదంతా ఇప్పటికీ నమ్మలేకపోతున్నా.. కానీ నా తల్లిదండ్రుల కళ్లలోని ఆనందం చూసి గర్వంగా ఉంది. నా ప్రయాణం ఇప్పుడే మొదలైంది. ఇంకా నేను సాధించాల్సిన విజయాలు చాలా ఉన్నాయి" అని ఆమె సంతోషం వ్యక్తంచేశారు. గతేడాది మిస్ ఇండియాగా నిలిచిన నందినిగుప్తా విజేతకు కిరీటాన్ని అలంకరించారు. ఇక, రన్నరప్‌లు రేఖ స్వస్థలం దాద్రా అండ్ నగర్ హవేలీ కాగా.. ఆయుశీది గుజరాత్.

## హరియాణా నూతన సీఎంగా

**(1వపేజీ తరువాయి)**అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, భాజపా పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.
ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తారుమారు చేస్తూ.. భాజపా అనూహ్య విజయాన్ని నమోదు చేసింది. 90 మంది సభ్యులు ఉన్న అసెంబ్లీకి భాజపా నుంచి 48 మంది ఎన్నికయ్యారు. అనంతరం సీఎం ఎంపికపై జరిగిన చర్చల్లో.. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చిన నాయబ్ సింగ్ సైనీవైపే అంతా మొగ్గు చూపారు. బుధవారం జరిగిన భాజపా శాసనసభా పక్ష భేటీలో ఈమేరకు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, సీనియర్ నేత అనిల్ విజ్ ఆయన పేరును ప్రతిపాదించగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈనేపథ్యంలో నేడు ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది.


## ఎన్డీఏ కన్వీనర్‌గా చంద్రబాబు?

**(1వపేజీ తరువాయి)**నిలిచారు. ఇక ఈ సమావేశం తరువాత ఎన్డీయే పక్షాలతో కలిసి కీలకమైన సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో చంద్రబాబు పవన్ మిత్ర పక్షాలుగా పాల్గొంటారు. ఈ ఇద్దరితో పాటు ఇతర ఎన్డీయే పక్షాలు కూడా పాలు పంచుకుంటాయి.
ఈ సందర్భంగా జమిలి ఎన్నికలు దేశంలో నిర్వహించడమే అజెండాగా చేసుకుంటారని తెలుస్తోంది. జమిలి ఎన్నికలకు బీజేపీ గట్టి పట్టుదలగా ఉంది. దాని మీదనే సీరియస్ గా చర్చిస్తారు అని అంటున్నారు. మూడో విడత కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే పాలన గురించి ప్రధాని మిత్రపక్షాలకు వివరిస్తారని అంటున్నారు
అంతే కాదు జమిలి ఎన్నికల ఆవశ్యకత గురించి కూడా ఈ సమావేశంలో వివరించి మిత్రుల నుంచి ఆమోదం తీసుకుంటారని తెలుస్తోంది. అంతే కాదు మరో ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. ఈ సమావేశాలోనే ఎన్డీయే కన్వీనర్ గా కీలకమైన పదవిని చంద్రబాబుకు ఇస్తారు అని అంటున్నారు.
చాలా కాలంగా ఇది ప్రచారంలో ఉన్నా ఈసారి ఇది జరిగి తీరుతుందని అంటున్నారు. చంద్రబాబు విషయానికి వస్తే గాయనకు ఈ పదవి కొత్త కాదు గతంలో వాజ్ పేయి టైం లో ఆయన ఈ పదవిని చేపట్టారు. ఇపుడు మరోసారి బాబు ఎన్డీయే పక్షాన జాతీయ రాజకీయాలలో కీలక పాత్ర పోషిసారు అని అంటున్నారు.
ఈ మేరకు బాబుని పూర్తిగా విశ్వాసంలోకి తీసుకుని ఆయనకు ఎండీయే కన్వీనర్ కిరీటం తొడగాలని బీజేపీ పెద్దలు భావిస్తున్నారని

**2 అంతస్థుల భవంతి అమ్మకం**

హైదరాబాద్ మన్సూరాబాద్‌లో రెండు అంతస్థుల భవనం అమ్మకానికి కలదు. ప్రస్తుతం 30వేల రూపాయల అద్దె ప్రతినెలా వస్తుంది. వాస్తుప్రకారం నిర్మాణం. ఈస్ట్ ఫేస్. ఆసక్తి ఉన్న వారు దిగువ సెల్ నెంబర్‌లో సంప్రదించండి.9246213493

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ శుక్రవారం 18 । అక్టోబర్ । 2024

## పౌరసత్వ చట్టంలోని సెక్షన్- రాజ్యాంగబద్ధమే.. సమర్థించిన సుప్రీంకోర్టు..



**న్యూఢిల్లీ-నవభూమి:** పౌరసత్వ చట్టం 1955లోని సెక్షన్6ఏ రాజ్యాంగబద్ధతను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోమిశ్రా ధర్మాసనం 4:1 మెజారిటీతో రాజ్యాంగబద్ధతను సమర్థిస్తూ గురువారం తీర్పును వెలువరించింది. అయితే, న్యాయమూర్తుల్లో జస్టిస్ పార్దివాలా మాత్రమే రాజ్యాంగ విరుద్ధమంటూ అభిప్రాయం వ్యక్తం చేశారు. విదేశీయులను భారత పౌరులుగా గుర్తించినా.. పదేళ్ల వరకు ఓటేసే హక్కు ఉండదన్నారు. బంగ్లాదేశ్ (గతంలో తూర్పు పాకిస్థాన్) నుంచి శరణార్థుల రాక అసోం జనాభా సమతౌల్యతను తీవ్రంగా ప్రభావితం చేసిదంటూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6ఎ రాష్ట్రంలోని అసలైన నివాసితుల రాజకీయ, సాంస్కృతిక హక్కులను ఉల్లంఘించిందని పిటిషన్లు ఆరోపించారు. విచారణ సందర్భంగా సీజేఐ డీవై చంద్రచూడ్ మాట్లాడుతూ అక్రమ వలసలకు అసోం అకార్డ్ రాజకీయ పరిష్కారమని.. సెక్షన్-6ఎ అనేది చట్టబద్ధమైన మార్గమని పేర్కొన్నారు. నిబంధనలు రూపొందించేందుకు మెజార్టీతో కూడిన పార్లమెంట్‌కు ఆ శక్తి ఉందన్నారు.సమతౌల్యత సెక్షన్‌కు ఉందని.. ఇందులో కటాఫ్ డేట్‌గా నిర్ణయించిన 1971 మార్చి 25 అనేది సరైనదేనన్నారు. ఎందుకంటే అప్పటికే బంగ్లాదేశ్ యుద్ధం ముగిసిందని. బంగ్లాదేశ్ యుద్ధం నేపథ్యంలోనే ఈ సెక్షన్ తీసుకొచ్చిన విషయాన్ని చెబుతోందని.. ఈ సెక్షన్ అంత ఎక్కువగా జనాభాను కలుపుకోలేదని.. మరీ తక్కువగానూ విలీనం చేసుకోలేదని సీజేఐ వ్యాఖ్యానించారు. పౌరసత్వ చట్టం 1955 సెక్షన్6ఎ మేరకు 1966 జనవరి నుంచి 1971 మార్చి 25లోపు అసోంకు వచ్చిన వలసదారులు పౌరసత్వం కోరవచ్చు.

## 1,200 కోట్ల కుంభకోణం దర్యాప్తులో ఫోర్జరీ.. ఐపీఎస్ అధికారిణిపై సీబీఐ కేసు




**ముంబై - నవభూమి:** భారీ కుంభకోణం కేసు దర్యాప్తులో ఫోర్జరీ, నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఐపీఎస్ అధికారిణిపై ఆరోపణలు వచ్చాయి. సీఐడీ దర్యాప్తులో ఇది బయటపడింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) ఆమెపై కేసు నమోదు చేసింది. మహారాష్ట్రలోని జల్గావ్‌లో ఉన్న భైచంద్ హీరాచంద్ రైసోని క్రెడిట్ సొసైటీలో రూ.1,200 కోట్ల కుంభకోణం వెలుగుచూసింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ పేరుతో వందలాది వ్యక్తులను ఆ సంస్థ మోసం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.కాగా, 2020 నుంచి 2022 వరకు ఆర్థిక నేర విభాగం డీసీపీగా ఉన్న ఐపీఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్ ఈ స్కామ్‌పై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు నేతృత్వం వహించారు. అయితే ఒకే రోజు ఒకే నేరం కింద మూడు కేసులు నమోదు చేయడం, ఫిర్యాదుదారులు హాజరుకాకుండానే వారి సంతకాలను ఫోర్జరీ చేయడం, తప్పుడు పత్రాలు సృష్టించడంలో ఆమె ప్రమేయం ఉన్నట్లు సీఐడీ విచారణలో వెల్లడైంది. దీంతో సీఐడీ నివేదిక ఆధారంగా ఈ వ్యవహారంపై కేసు నమోదు చేయాలని పూణె పోలీసులను మహారాష్ట్ర హోంశాఖ ఆదేశించింది.మరోవైపు 2020లో ఈ కుంభకోణం కేసును సీబీఐకి బదిలీ చేశారు. దీంతో 12 బ్యాంకులను మోసం చేసినందుకు ఢిల్లీకి చెందిన కంపెనీ డైరెక్టర్లపై అవినీతి, చీటింగ్ కేసు నమోదైంది. అలాగే ఈ స్కామ్‌పై దర్యాప్తులో ఫోర్జరీ, తప్పుడు పత్రాలు సృష్టించడం వంటి నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఆరోపణలున్న ఐపీఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్‌పై కేసు నమోదు చేసినట్లు సీబీఐ గురువారం ప్రకటించింది. భారత శిక్షాస్మృతిలోని 120-బీ, 466, 474, 201 సెక్షన్లకు సంబంధించి ఆమెపై అభియోగాలు మోపినట్లు పేర్కొంది.

## బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా అరెస్ట్‌కు వారెంట్.. నవంబర్ 18లోగా హాజరుపరచాలని క్రైమ్ ట్రైబ్యునల్ ఆదేశం..



**న్యూఢిల్లీ-నవభూమి:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాతో పాటు 45 మందిపై బంగ్లాదేశ్ ఇంటర్నేషన్ క్రైమ్ ట్రైబ్యునల్ గురువారం అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. అరెస్టు వారెంట్లు జారీ అయిన వారిలో అవామీ లీగ్‌కు చెందిన పలువురు నాయకులు సైతం ఉన్నారు. విద్యార్థుల ఉద్యమం నేపథ్యంలో జరిగిన మారణహోమం, ఇతర నేరారోపణలపై క్రైమ్ ట్రైబ్యునల్‌లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు నిందితులను అరెస్ట్ చేయాలని కోరుతూ ప్రాసిక్యూషన్ దాఖలు చేసిన రెండు పిటిషన్లపై జస్టిస్ మహ్మద్ గోలం ముర్తాజా మజుందార్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని చీఫ్ ప్రాసిక్యూటర్ మహ్మద్ తాజుల్ ఇస్లాం వెల్లడించారు. నవంబర్ 18లోగా షేక్ హసీనా సహా మొత్తం 46 మందిని అరెస్ట్ చేసి హాజరుపరచాలని ధర్మాసనం అధికారులను ఆదేశించింది.బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమం హింసాత్మకంగా సాగిన విషయం తెలిసిందే. ఉద్యమాన్ని అణిచివేసేందుకు షేక్ హసీనా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విద్యార్థి నేతలు ఆరోపించారు. హింసాత్మక ఘటనలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. నిరసనలు మరింత ఉధృతం కావడంతో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి భారత్‌కు వచ్చారు. ఆమె ప్రస్తుతం భారత్‌లోనే ఆశ్రయం పొందుతున్నారు. హసీనా రాజీనామా తర్వాత నోబెల్ గ్రహీత, ఆర్థిక వేత్త మొహమ్మద్ యూనస్ నాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఈ ప్రభుత్వం విద్యార్థి ఉద్యమంలో హింసకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నది.

## ముందస్తు టికెట్ బుకింగ్‌పై రైల్వేశాఖ కీలక నిర్ణయం..! ఇంతకీ ఏం మార్పులు చేసిందో తెలుసుకోండి..!



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతీయ రైల్వే కీలక నిర్ణయం తీసుకున్నది. రైల్వే టికెట్ల అడ్వాన్స్ టికెట్ రిజర్వేషన్ వ్యవధిని తగ్గింది. ఇప్పటి వరకు ముందస్తు రిజర్వేషన్‌కు 120 రోజుల గడువు ఉన్నది. దీన్ని 60 రోజులకు తగ్గించింది. ఈ కొత్త నిబంధన నవంబర్ ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. అంతకు ముందు చేసుకున్న టికెట్ల బుకింగ్‌పై ఎలాంటి ప్రభావం ఉండదని రైల్వేశాఖ ప్రకటించింది. అక్టోబర్ 31 వరకు చేసిన అన్ని బుకింగ్స్ అలాగే ఉంటాయని చెప్పింది. విదేశీ పర్యాటకులకు 365 రోజుల పరిమితిలో ఎలాంటి మార్పు ఉండబోదని రైల్వే మంత్రిత్వ శాఖ పేర్కొంది. రైల్వేశాఖ ప్రకటన నేపథ్యంలో స్టాక్ మార్కెట్‌లో ఐఆర్‌సీటీసీ పతనమయ్యాయి. 2.2శాతం తగ్గి రూ.867.60 వద్ద ట్రేడవుతున్నాయి.తాజ్ ఎక్స్‌ప్రెస్, గోమతి ఎక్స్‌ప్రెస్ తదితర ఎక్స్‌ప్రెస్ రైళ్ల విషయంలో ఎలాంటి మార్పులు ఉండవని.. ముందస్తు రిజర్వేషన్ ఇప్పటికే తక్కువ కాల పరిమితి ఉందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. దేశంలోనే అతిపెద్ద ప్రజా రవాణా వ్యవస్థ భారతీయ రైల్వే. నిత్యం లక్షల మంది రైల్వేలో ప్రయాణిస్తుంటారు. ఏటా 30 నుంచి 35కోట్ల మంది రైల్వేలో ప్రయాణిస్తుంటారని అంచనా. టికెట్ ధర తక్కువ, భద్రతను దృష్టిలో పెట్టుకొని ఎక్కువ మంది రైలు ప్రయాణానికే మొగ్గు చూపుతుంటారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారంతా ముందస్తుగా టికెట్లను రిజర్వేషన్ చేసుకుంటారు. ప్రస్తుతం 120 రోజుల వరకు ముందస్తుగా టికెట్ బుక్ చేసుకునేందుకు అవకాశం ఉండేది. ప్రస్తుతం దీన్ని 60 రోజులకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది.

# పేజర్లు కొనిపించి మరీ.. హిజ్బుల్లా చుట్టూ మొస్సాద్ సాలె గూడు



**న్యూఢిల్లీ-నవభూమి:** 1940ల్లో జర్మనీలో నియంత హిట్లర్ ఆదేశాలతో యూదులను ఊచకోత కోశాడో సైనికాధికారి. ఆ మారణ హోమం ముగిసి.. ఇజ్రాయెల్ ఏర్పడ్డాక ఆ సైనికాధికారి ఎక్కడో అర్జెంటీనాలో ఓ పనివాడిగా దాక్కున్నాడు. సాధారణంగా అయితే అతడిని పట్టుకోవడం కష్టం. కానీ, ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ అంటే సాధారణమైనది కాదు కదా. ఆ జర్మనీ సైనికాధికారిని చాకచక్యంగా ఎత్తుకొచ్చింది. తమ దేశంలోనే కసి కొద్దీ చంపింది. ఇదీ మొస్సాద్ సత్తా. అలాంటి మొస్సాద్ ఇప్పుడు ఉగ్ర సంస్థ హిజ్బుల్లాను చావు దెబ్బ కొట్టింది. అది కూడా కేవలం టెక్నాలజీనేతోనే. పోలీసులపై పొన్నవోలు ఫైర్ ఎందుకంటే..? ఎర వేసి.. ఉచ్చులోకి లాగి.. హిజ్బుల్లా లెబనాన్ కేంద్రంగా పనిచేసే ఉగ్ర సంస్థ. ఇజ్రాయెల్ పొరుగునే ఉంటూ కంట్లో నలుసుగా మారింది. ఇక ఏడాది నుంచి సాగుతున్న హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంలోకీ వేలు పెడుతోంది. దీంతో హిజ్బుల్లాలను వారి వేలితోనే వారి కంట్లో పొడిచేలా చేసింది మొస్సాద్. ఆ ఉగ్ర సంస్థ చుట్టూ ఓ పెద్ద ఉచ్చు అల్లింది. అదెలా ఉంటుందంటే.. ఓ సాలె గూడును తలపించింది. పేజర్ల పీడకల.. గత నెలలో లెబనాన్ లో పేజర్లు వేలకొద్దీ పేలి హిజ్బుల్లా ఉగ్రవాదులు, మద్దతుదారులు చనిపోయిన సంగతి తెలిసిందే. వందల మంది గాయపడ్డారు కూడా. అయితే, ఈ స్మార్ట్ ఫోన్ల కాలంలోనూ పేజర్లు వాడడం ఏమిటి? అందులోనూ లక్షన్నర రాకెట్లు ఉన్న హిజ్బుల్లాలను పేజర్లను ఉపయోగిస్తున్నారా? అనే అనుమానాలు కలిగాయి. అయితే, దీనికి పెద్ద కారణమే ఉంది. ఉద్దేశపూర్వకంగా ముందుగా సెల్ సిగ్నల్స్ ఆధారంగా హిజ్బుల్లాలను వేటాడింది ఇజ్రాయెల్. దీంతో హిజ్బుల్లాలు పేజర్లను కొనేలా చేసింది. సెల్ ఫోన్లను పక్కనపడేసి పేజర్లను కొనాలని ఆదేశాలిచ్చింది హిజ్బుల్లా అధినేత, ఇటీవల ఇజ్రాయెల్ దాడుల్లో చనిపోయిన హసన్ నస్రల్లానే కావడం గమనార్హం. అలా 'మొస్సాద్ పేజర్లు' లెబనాన్ లోకి వచ్చాయి. ఉచ్చు పన్ని.. అందులోకి వచ్చేలా మనందరం సాలె గూడును చూసి ఉంటాం.. హెజ్బొల్లా చుట్టూ ఆ విధమైన గూడే పన్నింది మొస్సాద్. అందులో భాగంగానే పేజర్లు కొనేలా చేసింది. అవి పేలడంతో హిజ్బుల్లాల వేలాదిమంది కేడర్ కకావికలమైంది. కాగా, హిజ్బుల్లాలు కొన్నది ఏఆర్-924 పేజర్లు. వీటిలో మొస్సాద్ తమదైన ప్రత్యేక బ్యాటరీని డిజైన్ చేసి మరీ అమర్చింది. 35 గ్రాముల లిథియం అయాన్ బ్యాటరీ కేసింగ్ అందులో అమర్చారు. ఈ సైజుది 8.75 వాట్ అవర్ శక్తిని ఇవ్వాలి. మొస్సాద్ బ్యాటరీలు 2.22 వాట్ అవర్ మాత్రమే వచ్చేది. కేసింగ్ లోని 2 లిథియం అయాన్ బ్యాటరీల మధ్య 6 గ్రాముల పీఈటీఎన్ పేలుడు పదార్థాన్ని, స్పార్క్ జనరేటర్ ను అమర్చింది. బ్యాటరీ కేసింగ్ లోహంతో కాకుండా వేగంగా మండే పదార్థంతో చేసింది. ఎక్స్ రేలకు దొరక్కుండా.. పేజర్లను హిజ్బుల్లాలు విమానాశ్రయ స్కానర్లలో ఉంచి మరీ తనిఖీ చేశారు. కానీ, పీఈటీఎన్ ఆ ఎక్స్ రేలకు దొరకలేదు. అలారం మోగకపోవడంతో హిజ్బుల్లాలకూ అనుమానం రాలేదు. మరో విచిత్రం ఏమంటే.. పేలుడు జరిగే రోజు వరకు హిజ్బుల్లాలు తమ కేడర్ కు పేజర్లు సరఫరా చేస్తూనే ఉన్నారు. ఓ దశలో బ్యాటరీ తరచూ డౌన్ కావడంతో అనుమానం వచ్చినా.. పేలుడు పదార్థాలను మాత్రం పసిగట్టలేకపోయింది. బ్యాటరీపై ఉండే 783 లేబుల్ ఉండడమూ దీనికి కారణమే. ఈ బ్యాటరీలు మార్కెట్లో లేవు. అయితే, హిజ్బుల్లాలకూ ఈ అనుమానమూ రానీయలేదు మొస్సాద్. ప్రత్యేక వెబ్ సైట్ పెట్టి.. బ్యాటరీలపై అనుమానం వచ్చిన హిజ్బుల్లాలు వాటిని ఇంటర్నెట్ లో తనిఖీ చేస్తారనే అంశం తెలిసి.. మొస్సాద్ ఏకంగా ప్రత్యేక వెబ్ సైట్ నే రూపొందించింది. అందులో ప్రకటనలు, వీడియోలు కూడా ఉంచడం గమనార్హం. అయితే, పేజర్లను హిజ్బుల్లాలకు అమ్మేందుకు మొస్సాద్ గోల్డ్ అపోలో సంస్థ మాజీ ఉద్యోగిని థెరిస్సా వూ ను ఉపయోగించుకుంది. ఆమె ద్వారా టామ్ అనే వ్యక్తి తైవాన్ కు చెందిన గోల్డ్ అపోలో అధిపతి చింగ్ కువాంగ్ తో చర్చలు జరిపాడు. వాస్తవానికి ఈ టామ్ ఎవరో చింగ్ కు తెలియదు. అయినా గోల్డ్ అపోలో బ్రాండ్ ను వాడుకొనేందుకు అనుమతి ఇచ్చాడు. టామ్ అభ్యర్థన మేరకు తమ వెబ్ సైట్లో ఏఆర్-924 పేజర్ల యాడ్ పెట్టారు. అసలు ఈ పేజర్లు తైవాన్ లో దొరకవు. కానీ, అక్కడే దొరుకుతాయని నమ్మించిన మొస్సాద్.. హిజ్బుల్లాలను కుప్పకూల్చింది. ఇప్పుడు ఇజ్రాయెల్ పై దాడి చేయాలంటే వీరికి మానసిక స్థైర్యం చాలడం లేదు. దీనికి కారణం ఎప్పుడు ఎక్కడ పేలుడు జరుతుందోనని.

## డ్రోన్‌లతో దేశంలోనే అతిపెద్ద ఈవెంట్...

AMARAVATI
DRONE SUMMIT

**న్యూఢిల్లీ-నవభూమి:** డ్రోన్ టెక్నాలజీ, ఆవిష్కరణల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపనున్నట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఇందులో భాగంగానే దేశంలోని అతిపెద్ద డ్రోన్ సమిట్, ఎక్స్ పో ను రాష్ట్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ పెట్టిన బాబు... 5,500 డ్రోన్లతో అద్భుతమైన ప్రదర్శన జరగనుందని.. దీనికోసం ఎదురుచూస్తున్నానని తెలిపారు. డ్రోన్స్ టెక్నాలజీ వినియోగంలో ఏపీని దేశానికి దిక్సూచిగా మార్చాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇదే సమయంలో వీటి తయారీ కేంద్రంగా కూడ రాష్ట్రాన్ని నిలపాలనే ఉద్దేశ్యంతో ముందడుగు వేస్తోందని అంటున్నారు. 2030 కల్లా డ్రోన్స్ తయారీకి కేంద్రంగా భారత్ ను నిలపాలనే లక్ష్యంతో కేంద్రం ఉంది. పండక్కి వెళ్లి తిరిగి రాలేదని అతడు సూసైడ్ పైగా... 14 రంగాల్లో డ్రోన్స్ వినియోగాలనికి అపారమైన అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. దీంతో... ఈ అవకాశాన్ని అందరికంటే ముందే అందిపుచ్చుకోవాలని భావిస్తోంది ఏపీ ప్రభుత్వం. ఈ నేపథ్యంలోనే ఈ నెల 22, 23 తేదీల్లో మంగళగిరిలోని సీకే కన్వెషన్ లో రెండు రోజులపాటు జాతీయస్థాయి కాన్ఫరెన్స్ నిర్వహించనుంది. ప్రధానంగా వాణిజ్యం పరగంగా డ్రోన్ల వినియోగం పెంచడం లక్ష్యంగా ఈ సదస్సు జరగనుందని తెలుస్తోంది. ఈ డ్రోన్ సమ్మిట్ ప్రారంభోత్సవం సందర్భంగా కృష్ణా తీరంలో భారీ ప్రదర్శనకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని అంటున్నారు. ఇప్పటివరకూ దేశంలో అత్యధికంగా 2వేల డ్రోన్స్ తోనే షో నిర్వహించగా.. ఏపీ ఏకంగా 5,500 డ్రోన్స్ తో మెగా షో నిర్వహించనుంది. ఈ సందర్భంగా స్పందించిన ఏపీ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్... ఈ నెల 22, 23 తేదీల్లో అమరావతిలో జరిగే డ్రోన్ సమ్మిట్ దేశంలోనే అతిపెద్ద ఈవెంట్ అని అన్నారు. డ్రోన్ల తయారీ, ఇన్నోవేషన్ గురించి చంద్రబాబు ఒక పాలసీని తయారు చేస్తున్నరని తెలిపారు. ఇటీవల వరదల సందర్భంలోనూ డ్రోన్లను సహాయ చర్యల్లో వినియోగించడం జరిగిందని తెలిపారు.

## హైడ్రా.. మూసీపై రేవంత్ సర్కారు వెనకడుగు?



**న్యూఢిల్లీ-నవభూమి:** గత డిసెంబరులో కొలువు తీరిన రేవంత్ సర్కారు గురించి నాలుగు ముక్కలు చెప్పండంటే.. అందరికి గుర్తుకు వచ్చేది హైడ్రానే. మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం..భారీగా చేపట్టిన రైతు రుణమాఫీ.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాల కంటే కూడా హైడ్రా కూల్చివేతలు.. మూసీ పేరుతో జరిగిన హడావుడితో పాటు రాష్ట్రంలో నీరసించిన రియల్ ఎస్టేట్ వ్యాపారం మీదనే చర్చంతా జరుగుతోంది. నిజానికి హైడ్రా విషయంలో రేవంత సర్కారుకు మొదట్లో పాజిటివ్ గానే ఉన్నప్పటికి.. ఎప్పుడైతే మధ్యతరగతి.. దిగువ మధ్యతరగతికి సంబంధించిన వారి అంశాల్లో ప్రదర్శించిన దూకుడు ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా చేసింది. పండక్కి పంపలేదని ఆమె.. పండక్కి వెళ్లి తిరిగి రాలేదని అతడు సూసైడ్ నిజానికి రేవంత్ సర్కారు హైడ్రా విషయంలో ఐపీఎస్ అధికారి రంగనాథ్ కు ఫ్రీ హ్యాండ్ ఇచ్చిందనే చెప్పాలి. అయితే.. ఆ సదవకాశాన్ని వినియోగించుకునే విషయంలో రంగనాథ్ దూడుకు రేవంత్ సర్కారుకు పెద్ద తలనొప్పిగా మారింది. తాము చేపట్టే చర్యల కారణంగా చోటు చేసుకునే పరిణామాల్నిగుర్తించే విషయంలో రంగనాథ్ వైఫల్యం రేవంత్ సర్కారుకు పెద్ద తలనొప్పిగా మారింది. చివరకు హైడ్రా అన్నంతనే సామాన్యులు మండిపడే వరకు వెళ్లింది. దీంతో.. తప్పనిసరి పరిస్థితుల్లో హైడ్రా కూల్చివేతల విషయంలో తక్షణం నిలిపివేయాల్సిన పరిస్థితి వచ్చింది. హిజ్బుల్లా చుట్టూ మొస్సాద్ సాలె గూడు అదే సమయంలో దిద్దుబాటు చర్యల్ని చేపట్టి.. భవిష్యత్తులో హైడ్రాను మళ్లీ రంగంలోకి దింపితే.. కూల్చివేతల లెక్కలు ఎలా ఉండాలి? ఏయే అంశాల మీద ఏ రీతిలో రియాక్టు కావాలన్న దానిపై మదింపు జరుగుతున్నట్లు చెబుతున్నారు. హైడ్రా కారణంగా ప్రభుత్వానికి జరిగిన డ్యామేజ్ నేపథ్యంలో.. ఇప్పట్లో మళ్లీ హైడ్రాను తెర మీదకు తీసుకొచ్చి.. దూకుడు దాని కార్యకలాపాలు నిర్వహించే పరిస్థితి లేదన్న మాట వినిపిస్తోంది. మరోవైపు.. మూసీ ప్రక్షాళన మీద ఫోకస్ చేసిన రేవంత్ సర్కారు దీనిపై పెద్ద కసరత్తే చేసింది. గత ప్రభుత్వం మూసీ ప్రక్షాళన కోసం రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసినప్పటికి దాన్ని అమలు చేసే విషయంలో ఆలస్యం చేసింది. గత ప్రభుత్వం తయారు చేసిన రోడ్ మ్యాప్ కు కొన్ని మార్పులు చేసిన రేవంత్ సర్కారు.. కాస్త వేగంగా వెళ్లే ప్రయత్నం చేసింది. ఈ విషయంలోనూ రేవంత్ సర్కారుకు ఎదురుదెబ్బలు తప్పలేదు. వేలాది మంది మూసీ నిర్వాసితులు ఉన్నప్పుడు వారికి ఇంటి సౌకర్యంతో పాటు.. మధ్యతరగతి.. ఎగువ మధ్యతరగతికి చెందిన ఆస్తుల సేకరణ ఎలా? వాటికి అవసరమైన నిదులు భారీగా ఉండటంతో దాని పరిష్కారం ఏమిటన్నది ప్రశ్నగా మారింది. ఈ క్రమంలో ప్రభుత్వానికి మైలేజీ కంటే డ్యామేజీనే ఎక్కువగా చేస్తున్న హైడ్రా.. మూసీ విషయంలో గతంలో మాదిరి దూకుడు ప్రదర్శించకుండా ఆచితూచి అడుగులు వేయాలన్న ఆలోచనలో రేవంత్ సర్కారు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైతే హైడ్రాను పూర్తిగా ఆపేసినట్లుగా చెబుతున్నారు. భవిష్యత్తులో హైడ్రాను తెర మీదకు తీసుకొస్తే.. ఏం చేయాలి? ఎలా చేయాలి? విమర్శలకు దూరంగా ఉండేలా ఎలాంటిచర్యలు తీసుకోవాలన్న దానిపై కసరత్తు చేస్తున్నట్లు చెబుతున్నారు. మొత్తంగా అయితే.. రేవంత్ సర్కారుకు తలనొప్పుల్ని తెచ్చి పెట్టిన ఈ రెండు ఇష్యూలను కొంతకాలం నెమ్మదించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

## తెలంగాణ కుంకమ పువ్వు.. అదెలా సాధ్యం?



**న్యూఢిల్లీ-నవభూమి:** కుంకుమపువ్వు అన్నంతనే కశ్మీర్ గుర్తుకు వస్తుంది. సుగంధ ద్రవ్యాల్లో అత్యంత ఖరీదైన సుగంధ ద్రవ్యంగా కుంకుమపువ్వును చెబుతారు. అలాంటి కుంకుమ పువ్వును కశ్మీర్ లో ప్రత్యేకంగా పండిస్తారు. అయితే.. కశ్మీర్ కుంకుమ పువ్వు స్థానంలో తెలంగాణ కుంకుమపువ్వు అన్న మాట త్వరలో రానుంది. ఇప్పటికే ఉత్పత్తి మొదలై కుంకుమపువ్వు రాబోయే రోజుల్లో మరింత భారీగా ఉత్పత్తి జరిగితే.. తెలంగాణ కుంకుమపువ్వు పేరుతో మార్కెట్లో లభించనుంది. సాధారణంగా కుంకుమపువ్వు పంట చలి ప్రదేశాల్లో పండిస్తారు కదా? మరి.. తెలంగాణలో ఎలా సాధ్యమంటే.. ఆసక్తికర అంశం వెలుగు చూసింది. పండక్కి పంపలేదని ఆమె.. పండక్కి వెళ్లి తిరిగి రాలేదని అతడు సూసైడ్ సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లిలోని డీఎక్స్ ఎన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సంస్థ కుంకుమపువ్వును పండించే ఏర్పాట్లు చేయటమే కాదు.. తొలి విడతలో 200 గ్రాముల వరకు కుంకుమ పువ్వును ఉత్పత్తి చేశారు. ఇందుకోసం ఏరో ఫోనిక్ విధానంలో గత ఏడాది జులైలో కుంకుమ పువ్వు పంటను పండించటం షురూ చేశారు. సుమారు 600 అడుగుల చదరపు విస్తీర్ణంలో ఉన్న కోల్డ్ స్టోర్ రూంలో ఉష్ణోగ్రత కనిష్ఠంగా 3 డిగ్రీలు.. గరిష్ఠంగా 18 డిగ్రీలు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. కశ్మీర్ నుంచి కిలో 800 రూపాయిల చొప్పున 900 కేజీల కుంకం పువ్వు మొక్కల్ని తెప్పించారు. మొత్తం పది ర్యాకుల్లో అమర్చారు. ఒక్కో మొక్క 3 నుంచి 4 అడుగుల ఎత్తు వరకు పెరుగుతుంది. ఏడేళ్ల వరకు మొక్కల్ని బతికించుకునే వీలుంది. హిజ్బుల్లా చుట్టూ మొస్సాద్ సాలె గూడు ప్రతి చలికాలంలో ఒక మొక్కకు మూడు నుంచి నాలుగు పువ్వులు పూస్తాయి. ఇలా ఇప్పటివరకు 200 గ్రాముల కుంకమపువ్వును సేకరించారు. మరో 400 గ్రాముల కుంకుమ పువ్వు రానున్నట్లు చెబుతున్నారు. పెద్ద మొత్తంలో కుంకుమ పువ్వును సేకరించిన తర్వాత మార్కెట్లోకి వస్తామని సంస్థ చెబుతోంది. అదే జరిగితే.. కశ్మీర్ కుంకుమ పువ్వు మార్కెట్లోకి వచ్చేస్తుందని చెప్పాలి. కశ్మీరీ కుంకుమపువ్వు స్థానే తెలంగాణ కుంకుమ పువ్వు.. తెలుగువారికి ఇంతకు మించి

## డీజే మ్యూజిక్‌కు బాలుడు బలి.. డ్యాన్స్ చేస్తూ గుండెపోటుతో మృతి





**భోపాల్:నవభూమి:** డీజే మ్యూజిక్‌కు బాలుడు బలయ్యాడు. డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిపోయాడు. హాస్పిటల్‌కు తరలించగా గుండెపోటుతో మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ విషయం తెలిసి ఆ బాలుడి తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ సంఘటన జరిగింది. ఒక వేడుక సందర్భంగా పెద్ద శబ్దంతో డీజే ప్లే చేశారు. ఆ మ్యాజిక్‌కు అనుగుణంగా కొందరు వ్యక్తులు డ్యాన్స్ చేయడాన్ని 13 ఏళ్ల సమర్ బిల్లోర్ గమనించాడు. ఉత్సాహం ఆపుకోలేక ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అక్కడున్న వారితో కలిసి అతడు కూడా డ్యాన్స్ చేశాడు.కాగా, పెద్ద శబ్దంతో కూడిన డీజే మ్యూజిక్‌తో డ్యాన్స్ చేస్తున్న సమర్ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఇది చూసి బాలుడి తల్లి ఆందోళన చెందింది. స్థానికులతో కలిసి హాస్పిటల్‌కు తరలించారు. అయితే గుండె వైఫల్యం వల్ల ఆ బాలుడు చనిపోయినట్లు డాక్టర్లు నిర్ధారించారు.మరోవైపు తమ కుమారుడికి గుండె జబ్బు ఉందని, అయితే ఇప్పటి వరకు ఆరోగ్యంగానే ఉన్నాడని బాలుడి తల్లిదండ్రులు తెలిపారు. డీజే సౌండ్ పట్ల తాను ఎన్నిసార్లు హెచ్చరించినా వారు పట్టించుకోలేదని బాలుడి తండ్రి ఆరోపించాడు. తమ అబ్బాయి ప్రాణం పోయినా కూడా డీజే సందడిని వారు ఆపలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. కాగా, ఈ విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పులులు, ఏనుగులను తరలిస్తున్న ట్రక్కు బోల్తా.. రోడ్డుపై పడిన మొసళ్లు



**న్యూఢిల్లీ-నవభూమి:** పులులు, ఏనుగులు వంటి జంతువులను తరలిస్తున్న ఓ ట్రక్కు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో అందులోని ప్రాణులన్నీ సురక్షితంగా బయటపడ్డాయి. ఈ ఘటన తెలంగాణ రాష్ట్రం నిర్మల్ జిల్లాలో చోటు చేసుకుంది. బీహార్ రాజధాని పట్నా లోని సంజయ్‌గాంధీ జాతీయ జూ పార్కు నుంచి వివిధ రకాల జంతువుల్ని రెండు వాహనాల్లో బెంగళూరులోని బన్నేర్‌గట్ట జాతీయ పార్కు కు తరలిస్తున్నారు. వీటిల్లో ఎనిమిది మొసళ్లు రెండు తెల్ల ఏనుగులు, రెండు తెల్ల పులులు సహా ఇతర జంతువులు ఉన్నాయి. అయితే, నిర్మల్ జిల్లా మామడ మండలం మొండిగుట్ట గ్రామానికి చేరుకోగానే ఓ ట్రక్కు ప్రమాదానికి గురైంది. డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయి సిమెంట్ స్తంభాన్ని ఢీ కొట్టాడు. దీంతో వాహనం రోడ్డు పక్కకు బోల్తాపడిపోయింది. ఈ ఘటనలో మొత్తం ఎనిమిది మొసళ్లలో రెండు బయటపడ్డాయి.సమాచారం అందుకున్న పోలీసులు, అటవీ శాఖ అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టారు. రోడ్డుపై పడిపోయిన మొసళ్లను తిరిగి పట్టుకున్నారు. అనంతరం మరో వాహనాన్ని ఏర్పాటుచేసి అన్నింటినీ బెంగళూరు తరలించారు.

## ఐఏఎఫ్, ఆర్మీ అధికారులైన దంపతులు.. వేర్వేరు చోట్ల ఆత్మహత్య

**న్యూఢిల్లీ-నవభూమి:** ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఏఎఫ్), ఆర్మీ అధికారులైన భార్యాభర్తలు ఒకే రోజున వేర్వేరు ప్రాంతాల్లో ఆత్మహత్యకు పాల్పడ్డారు. తన భర్తతోపాటు తన మృతదేహానికి కలిసి అంత్యక్రియలు నిర్వహించాలని ఆర్మీ అధికారిణి అయిన భార్య సూసైడ్ నోట్‌లో పేర్కొంది. ప్రేమ వివాహం చేసుకున్న ఈ జంట ఆత్మహత్యకు పాల్పడంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బీహార్‌లోని నలంద జిల్లాకు చెందిన 32 ఏళ్ల దీన్ దయాళ్ దీప్, ఐఏఎఫ్‌లో ఫ్లైట్ లెఫ్టినెంట్. ఉత్తరప్రదేశ్ ఆగ్రాలోని ఖేరియా ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. రాజస్థాన్‌కు చెందిన ఆర్మీ కెప్టెన్ రేణు తన్వర్ ఆగ్రాలోని మిలిటరీ హాస్పిటల్‌లో పనిచేస్తున్నది. మిలిటరీకి చెందిన వీరిద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆగ్రా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ క్వాటర్స్‌లో భార్యాభర్తలు నివసిస్తున్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 హైదరాబాద్
శుక్రవారం
18 । అక్టోబర్ । 2024





## ఈ రాష్ట్రాల్లో త్వరలో గవర్నర్ల బదిలీలు..

**న్యూఢిల్లీ-నవభూమి:** కేంద్ర ప్రభుత్వం అక్టోబర్, నవంబర్ నెలల్లో పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల గవర్నర్లను బదిలీ చేసే అవకాశం ఉంది. అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లు ఇప్పటికే మూడు నుంచి ఐదు సంవత్సరాలకు పైగా పనిచేసినందునా బదిలీల ప్రక్రియ జరపాలని నిర్ణయించినట్లు తెలిసింది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, కేరళ, జమ్మూ కాశ్మీర్, కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్ దీవులు, దాద్రా నగర్ హవేలీ, డామన్ డయ్యూలలో గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లు మారనున్నారు. జమ్మూ కశ్మీర్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా నాలుగేళ్లకు పైగా పదవిలో ఉన్నారు. సిన్హా స్థానంలో ఆర్ఎస్ఎస్‌తో సంబంధాలున్న, అసెంబ్లీ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించిన బీజేపీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్‌మాధవ్‌ను భర్తీ చేసే అవకాశం ఉందని ఊహాగానాలు జోరందుకున్నాయి. ఆరిఫ్ మహ్మద్ ఖాన్ ఐదు ఏళ్లకుపైగా కేరళ గవర్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు వేరే పదవి ఇచ్చే అవకాశం ఉంది. అండమాన్ నికోబార్ దీవుల లెఫ్టినెంట్ గవర్నర్ దేవేంద్ర కుమార్ జోషి పదవీ విరమణ చేయవచ్చు. లేదంటే కేరళ, జమ్మూ కశ్మీర్‌లకుగానూ ఆయనకు నూతన బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది.



# న్యాయ వ్యవస్థను సంస్కరించాలె

మానవ హక్కుల ఉద్యమకారుడు ప్రొఫెసర్ సాయిబాబా మృతి వ్యక్తిగతంగా బాధాకరమే కాదు, వ్యవస్థను సవాల్ చేసే వ్యక్తులు ఎదుర్కొనే కఠిన వాస్తవిక పరిస్థితులకు అద్దం పట్టే ఘటనగా కూడా నిలుస్తుంది. ఆయన ఏండ్ల తరబడి జైలు జీవితం గడపాల్సి వచ్చింది. మొదట విచారణ ఖైదీగా, ఆ తర్వాత శిక్ష పడిన ఖైదీగా. ఆ సుదీర్ఘ జైలు జీవితం ఆయన ఆరోగ్యాన్ని దారుణంగా దెబ్బతీసింది. ఇటీవల ఆయనను నిర్దోషిగా ప్రకటించి విడుదల చేసినప్పటికీ, ఆయన శరీరానికి, మనసుకు దీర్ఘకాలిక నిర్బంధం కలిగించిన గాయాలను పూడ్చేందుకు సమయం ఏ మాత్రం సరిపోలేదు. ఈ ఉదంతం భారతదేశంలో అసమ్మతితో ఎలా వ్యవహరించాలనే విస్తృత స్థాయి అంశాన్ని మరోసారి ముందుకుతెచ్చింది. చట్టవిరుద్ధమైన నిర్బంధాన్ని ఎదుర్కొన్నవారికి ఆర్థిక పరిహారం చెల్లించాలని సుప్రీంకోర్టు ఓ కీలక తీర్పులో వెల్లడించడం గమనార్హం. సదరు పరిహారం కొంత ఉపశమనం కలిగించినప్పటికీ ఏండ్లకొద్దిగా కోల్పోయిన జీవితాన్ని అది తిరిగివ్వలేదనేది వాస్తవం. అనుభవించిన వేదనకు, ఆరోగ్యం, సంక్షేమంపై పడిన ప్రభావానికి అది పరిహారం కాజాలదు. ఆర్థిక పరిహారం కన్నా న్యాయనిర్ణయ విధానంలో, మరీ ముఖ్యంగా బెయిల్ మంజూరు విషయంలో వ్యవస్థాగత మార్పులు తీసుకురావడం చాలా ముఖ్యం. ఏ ప్రజాస్వామిక న్యాయవ్యవస్థకైనా బెయిల్ అనేది హక్కు, జైలు అనేది మినహాయింపుగా గుర్తించే సూత్రం మూలాధారం కావాలి. దురదృష్టవశాత్తు ఈ సూత్రం, విశేషించి ప్రభుత్వం పట్ల అసమ్మతి, వ్యతిరేకత విషయంలో పదే పదే తిరస్కారానికి గురికావడం మనం చూస్తున్నాం. ఈ సూత్రాన్ని తలదాల్చేందుకు బదులుగా పాలకపక్షాలు, తమ రాజకీయ భావజాలంతో నిమిత్తం లేకుండా, అసమ్మతి తెలిపేవారి గొంతు నొక్కేందుకు లేదా ఆధిపత్యాన్ని ప్రశ్నించేవారిని శిక్షించేందుకే తరచుగా తమ అధికారాన్ని వినియోగించుకుంటున్నాయి. ప్రొఫెసర్ సాయిబాబా కేసు ఇందుకు ఒక దృష్టాంతంగా నిలుస్తుంది. ఆయన నిజానికి ఓ ప్రతిపక్ష నేత కాదు. కేవలం మానవ హక్కులు, న్యాయం గురించిన ప్రశ్నలు లేవనెత్తిన ఓ అసమ్మతివాది మాత్రమే. అందుకు ఆయన భారీ మూల్యమే చెల్లించుకున్నారు. బెయిల్ అనేది మినహాయింపు కాకుండా తప్పనిసరి నిబంధనగా అమలయ్యేలా చూసే బాధ్యత న్యాయ వ్యవస్థపై ఉన్నది. నేర నిరూపణ లేకుండా సుదీర్ఘకాలం జైలులో పెట్టడం లేదా విచారణ ఖైదీగా కొనసాగించడం వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించడమే కాదు, న్యాయవ్యవస్థ ఔచిత్యంపై ప్రశ్నల నీడలు పరుస్తుంది. న్యాయవ్యవస్థ విచారణ విధానం ప్రజల హక్కులు కాపాడేలా ఉండాలి, వారి గొంతు నొక్కేలా కాదు. దురదృష్టవశాత్తు ప్రొపెసర్ సాయిబాబా లాంటివారు ఎందరో హింసాత్మక ఘటనలకు పాల్పడినందుకు కాదు, కేవలం ప్రభుత్వ వైఖరిని సవాల్ చేసే అభిప్రాయాలు కలిగి ఉన్నందుకు, వాటిని వ్యక్తపరిచినందుకు జైలులో మగ్గిపోవాల్సి వస్తున్నది. అసమ్మతి అనేది ఒక ప్రజాస్వామిక హక్కుగా కాపాడే న్యాయవ్యవస్థను నిలబెట్టేందుకు మనమంతా సిద్ధంగా ఉన్నామా అనేది అసలు ప్రశ్న. తప్పుడు నిర్బంధానికి ఆర్థిక పరిహారం అనేది ముఖ్యమైనదే అయినప్పటికీ విశ్వాసాల కారణంగా ఏ వ్యక్తినీ అక్రమ నిర్బంధానికి గురిచేయకుండా బెయిల్ హక్కును న్యాయవ్యవస్థ అమలు చేయడం అంతే ముఖ్యం లేదా అంతకంటే ముఖ్యం. అసమ్మతి అనేది ప్రజాస్వామ్యంలో కీలక అంశమని, దానిని అణచివేయడం కాకుండా కాపాడటమనేది న్యాయవ్యవస్థ బాధ్యత కావాలని ప్రొఫెసర్ సాయిబాబా జీవితం, పోరాటం మనకు గుర్తుచేస్తున్నాయి. ఈ దిశగా ఆలోచిస్తే, ప్రొఫెసర్ సాయిబాబా మరణం న్యాయవ్యవస్థ, శాసనకర్తలు సత్వరమే ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచిస్తున్నది. న్యాయం అనేది, ముఖ్యంగా అసమ్మతి హక్కును కాపాడే విషయంలో.. సజావుగా, సత్వరమే అందించడం ప్రజాస్వామిక విలువలను నిలబెట్టే విషయంలో అత్యంత కీలకం కావాలి. హేతుబద్ధమైన, విమర్శనాత్మకమైన గొంతులను సుదీర్ఘ నిర్బంధంతో నొక్కేయడాన్ని మనం అనుమతించరాదు. అందుకు భిన్నంగా బెయిల్ అనేది హక్కు, జైలు అనేది మినహాయింపు అనే సూత్రాన్ని అమలయ్యేలా చూసి, వారి అసమ్మతి హక్కును కాపాడేలా వ్యవస్థను పటిష్ఠం చేయడం ఎంతైనా అవసరం. రాజస్థాన్ వర్సెస్ బాలచంద్ కేసులో జస్టిస్ వి.ఆర్.కృష్ణయ్యర్ 'బెయిల్ అనేది అనివార్య నిబంధన. జైలుకు పంపడమనేది మినహాయింపు' అని ఇచ్చిన చరిత్రాత్మక తీర్పును ఈ సందర్భంగా గుర్తుచేసుకుందాం.

## మినీ సమరం..

సార్వత్రిక ఎన్నికలు ముగిసి ఆరు నెలలైనా గడవక ముందే దేశంలో 'మినీ జనరల్ ఎలక్షన్స్'కు నగారా మోగింది. రెండు రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికలతో పాటు రెండు లోక్‌సభ స్థానాలు, 48 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు ప్రకటిస్తూ భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. అందరి దృష్టీ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపైనే ఉన్నప్పటికీ, మిగతా ఎన్నికలేమీ తక్కువయి కావు. రాశి కన్నా వాసి మిన్న అన్నట్టు సమయ, స్వభావరీత్యా ఆయా రాష్ట్రాల్లోని ఉప ఎన్నికలూ కీలకమైనవే! కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజీనామాతో ఖాళీ అయిన వయనాడ్ (కేరళ) లోక్‌సభ స్థానంలో ఆయన సోదరి, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ పోటీ చేస్తున్నారు. 15 రాష్ట్రాల్లో జరుగుతున్న ఉప ఎన్నికలు, వాటి ఫలితాలతో ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వాలేం మారవు. కానీ, ఒక సంకేతం! సంకీర్ణ ప్రభుత్వాల శకంలో కూటముల బలాబలాల గణింపుకొక సందర్భం. మారుతున్న రాజకీయ పరిణామాలు, ద్విధ్రువ రాజకీయాల్లో జరిగే పునరేకీకరణలకు ఇదొక నమూనా! అంతస్సమీక్షకు ఓ అవకాశం!కూటములుగా తప్ప సొంతంగా ఏ పార్టీ మెజారిటీ సాధించి, ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితులు లేని మహారాష్ట్ర ఎన్నికలకు సిద్ధమైంది. వచ్చే నెల 20న పోలింగ్, 23న ఓట్ల లెక్కింపు-ఫలితాల వెల్లడి అని భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. దాంతో పాటు జార?ండ్ రాష్ట్ర అసెంబ్లీకి, వయనాడ్ (కేరళ), నాందేడ్ (మహారాష్ట్ర) లోక్‌సభ స్థానాలకు, మరో 48 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ప్రధానంగా.. ఉత్తరప్రదేశ్ (9), రాజస్థాన్ (7), పశ్చిమబెంగాల్ (6), అసోం (5), పంజాబ్ (4), బీహార్ (4), కర్ణాటక (3) తదితర రాష్ట్రాల్లో ఈ నియోజకవర్గాలున్నాయి. ఒక్కోచోట ఒక్కో రాజకీయ పరిస్థితి నెలకొని ఉన్నది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో పాలక ఎన్డీయే, విపక్ష ఇండియా కూటముల మధ్య అంతరం తగ్గి, పోటీ బలపడుతున్న క్రమంలో ఈ ఉప ఎన్నికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌లు పలు చోట్ల ముఖాముఖి తలపడనుండగా, వేర్వేరు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతీయ పార్టీలు కూడా రెండు ముఖ్య కూటముల్లో భాగమై కొన్ని చోట్ల, ఏ కూటమికీ చెందక బయటినుంచి విడిగా పోటీ చేస్తున్నాయి. కార్యక్షేత్రం యూపీ: భారత జాతీయ రాజకీయాలకు ఉత్తరప్రదేశ్‌ను దిక్సూచిగా పరిగణిస్తారు. ఇక్కడి రాజకీయ పరిణామాలు రాబోయే జాతీయ సమీకరణాలకు సంకేతంగా ఉంటాయన్నది పలుమార్లు రుజువైన సత్యం. యూపీలో 9 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగనున్నాయి. నిన్నటి సార్వత్రిక ఎన్నికల్లో 400 స్థానాలు సాధించాలన్న 'అబ్ కీ బార్ చార్ సౌ పార్' అన్న బీజేపీ నినాదాన్ని గట్టిగా గండికొట్టిన రాష్ట్రమిది. సమాజ్ వాది పార్టీ (ఎస్పీ) నేత, మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ నేతృత్వంలో ఇండియా కూటమి' మంచి ఫలితాలు సాధించింది. పదేండ్లుగా ఇక్కడ సర్కారు నడుపుతున్న బీజేపీలో సంస్థాగతమైన అంతర్గత సమస్యలున్నాయి. ముఖ్యమంత్రి యోగి ఆధిత్యనాథ్, ఉప ముఖ్యమంత్రి కేశవ ప్రసాద్ మౌర్య నడుమ ప్రచ్ఛన్న యుద్ధం నడుస్తున్నది. ఉప ముఖ్యమంత్రి బహిరంగంగానే ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. ఆయనకు ప్రధాని మోదీ-హోం మంత్రి అమిత్ షా జోడీల వెన్నుదన్నులు ఉన్నాయనే ప్రచారం పార్టీ వర్గాల్లోనూ ఉన్నది. బీజేపీ సిద్ధాంత మాతృక అయిన ఆర్ఎస్ఎస్ అండదండలు సీఎం యోగికి పుష్కలంగా ఉన్నాయని, అదే సీఎం-డీసీఎంల మధ్య స్పర్థకు కారణమనే వ్యాఖ్యానాలు మీడియాలో తరచూ వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఉప ఎన్నికలను ఎలా నెట్టుకువస్తారన్నది పెద్ద ప్రశ్నే! ఇక, ఇండియా కూటమిలోనూ అభిప్రాయ భేదాలున్నాయి. వాస్తవికమైన ప్రజాబలం లేకున్నా ఎక్కువ సీట్లకు బెట్టు చేసి, కూటమి ఉమ్మడి ప్రయోజనాలను కాంగ్రెస్ దెబ్బతీస్తున్నదనే బలమైన భావనతో అఖిలేశ్ ఉన్నారు. అందుకేనేమో, సంప్రదింపులు ఏమీ లేకుండానే 6 అసెంబ్లీ స్థానాల్లో ఎస్పీ తరపున పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ఆయన ఏకపక్షంగా ప్రకటించేశారు. పరీక్షాస్థలి పంజాబ్: ఇటీవల చతికిలపడ్డ 'ఆప్' తిరిగి పుంజుకోవడానికి పంజాబ్ ఉప ఎన్నికలు అరవింద్ కేజ్రీవాల్‌కు ఒక అవకాశం. ఆయన అరెస్టయి, బెయిల్‌పై బయటికి వచ్చిన లిక్కర్ కేసు అవినీతి ఆరోపణలు 'పంజాబ్' ఎన్నికలకు సంబంధించినవే కనుక తన నిర్దోషిత్వాన్ని ప్రజాక్షేత్రంలో నిరూపించుకోవాల్సిన సవాల్! ఇక్కడ 4 స్థానాలకు ఉప ఎన్నికలు జరుగనున్నాయి. పొరుగు రాష్ట్రం హర్యానా ఎన్నికల్లో దాదాపు అన్ని స్థానాలకు పోటీ చేసి, కనీసం ఒక్క స్థానం కూడా దక్కించుకోని 'ఆప్' దుస్థితిని ఇక్కడ తిరగరాయాలి. 2 శాతం ఓటు వాటా దక్కించుకున్నా ఒక్క సీటూ గెలువలేకపోవడానికి కారణం, కేజ్రీవాల్ బెయిల్‌పై బయటకు రావడంలో జరిగిన జాప్యమని పార్టీ వర్గాలు సమర్థించుకున్నాయి. ఇప్పుడు పూర్తి సమయం ఆయన అందుబాటులో ఉండటం వారికి కలిసివచ్చే అంశమే! ఇండియా కూటమి పొత్తులు ఇక్కడ ఎలా ఉంటాయి? ప్రత్యర్థి కూటమి ఎన్డీయేలో, తిరిగి జతకట్టిన బీజేపీ-అకాలీదళ్ సఖ్యత ఎంత ఫలించేనో? వేచి చూడాల్సిందే!రాజస్థాన్ రాస్తా మారేనా?: ప్రతి తడవా ప్రభుత్వాలు మారే రాజస్థాన్ ఉప ఎన్నికల్లో ఎవరికి ఆధిక్యత లభిస్తుందనే ఉత్కంఠ రాజకీయవర్గాల్లో ఉన్నది. 10 నెలల కింద, అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ గెలిచి చరిత్ర తిరగరాస్తామన్న కాంగ్రెస్ పప్పులేమీ ఉడకలేదు. మాజీ సీఎం అశోక్ గెహ్లాట్, యువ నాయకుడు సచిన్ పైలెట్ వర్గాల మధ్య సయోధ్య, అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కూడా కుదరలేదు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 14, కాంగ్రెస్ 8 స్థానాలు గెలుచుకున్నాయి. కాంగ్రెస్ నుంచి బీజేపీ అధికారం కైవసం చేసుకున్నా.. వారిలో అంతర్గత వైషమ్యాలున్నాయి. బీజేపీ-కాంగ్రెస్ ముఖాముఖి తలపడే రాజస్థాన్‌లో 7 స్థానాలకు ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఎవరిదో ఆధిపత్యం?

# డా. కుసుమ భోగరాజును పద్మశ్రీతో గౌరవించాలి



కుసుమ భోగరాజు అన్నయ్య పరిచయము నాకు భగవంతుడిచ్చిన ఒక వరం. అన్నలు లేని నాకు డా. జె.బి. రాజు, (ఐఐఎస్ రిటైర్డ్) నాన్న గారి వల్ల ఈ అన్నయ్య పరిచయమైనారు. ఈ విషయంలో నేను ముందుగా డా. జె.బి. రాజు నాన్న గారికి ధన్యవాదాలు తెలియజేస్తాను. పేరులోనే పువ్వును(కుసుమ) అలంకరించుకున్నారు, సుగంధ భరితమైన ఎన్నో పుష్పాలను నిలువెల్లా ధరించుకొని అందరికి ఆనందాన్ని, సహాయాన్ని అందించే అపురూపమైన, సుకుమారమైన మనస్సు కలిగినవారు, అన్నయ్య డా. కుసుమ భోగరాజు.

పెద్ద ఆస్తిపరులు కాకున్నా, ఆర్థిక బాధలు ఎన్ని వున్నా, వ్యాపారం కాని, ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగం లేకున్నా ఎప్పుడూ ఒకరికి సహాయం చేయడమే కానీ సాయం పొందేది ఉండదు. అయినా ఎప్పుడూ ఆయన మొహంలో చిరునవ్వు చెరగదు. నిండుకుండలా తొణకని బెనకని వ్యక్తిత్వంతో వైభవంగా(భోగ) కనపడే మూర్తీభవించిన వ్యక్తిత్వం వారిది.



సి) వారు స్థాపించిన సంస్థ ఆదర్శ ఫౌండేషన్, సంస్థకు ఎంచుకున్న పేరులాగే - ప్రతిక్షణం సహాయార్థులకు అండగా, పిలిస్తే పలికే దైవంగా, 24/7 సేవా మూర్తిగా, ప్రతిక్షణం స్పందించే - అమృత మూర్తిలా అందుబాటులో వుంటూ వారి సేవల ద్వారా సమాజానికి ఆదర్శప్రాయంగా నిలిచారు. ఆదర్శ ఫౌండేషన్ సేవలకు మెచ్చి ఎవరైనా విరాళం అందచేసినా - అది వెంటనే,అవసరార్థులైన పేద, అనాథ విద్యార్థులకు, వృద్ధాశ్రమాలకు, రోగులకు చేర్చే వరకూ అలసట తెలియదు. అంతటి ధృఢ సంకల్పం ఉన్న రారాజు. వారే కాదు ఇదే బాటలో ఆయన ఒక్కగానొక్క వారసుడు కుసుమ నాని

(రత్న రాజును), సుగుణాల రాశి, సహధర్మచారిణి వదినమ్మ శ్రీమతి నాగమణి గారిని కూడా తన దారిలో నడిపింపచేసే కుటుంబం మొత్తాన్నిమీదైన సేవారంగం వైపే నడిపించడం పెద్ద సవాలే కాని ఇంట గెలిచి రచ్చ గెలవాలంటారు కదా మన పెద్దలు, అది నిరూపించుకున్నారు. మీలోని ధాతృత్వ గుణానికి ఏ సత్కారాలు సన్మానాలు సరిపోగలవు? మీరు ఎంతో ఎత్తు ఎదిగిన రారాజు (రాజు). (ఎ) కుసుమ, (బి) భోగ, (సి) రాజు, ఎ.బి.సి = కుసుమ భోగరాజు. ఎన్నో సందర్భాల్లో ఆకలి దప్పులు కూడా మరిచి సేవా కార్యక్రమాలకు సమయం వెచ్చిస్తుంటారు ఇలా ఏ రకంగా చూసినా, ఏ కోణంలో చూసినా విలువలు తెలిసిన నిజమైన మానవీయమూర్తి డా. కుసుమ భోగరాజు గారు. ఒక సోదరిగానే కాదు, సంవత్సరాల తరబడి ఆయన సేవాతత్పరతను గమనించిన వ్యక్తిగా ప్రభుత్వం నుండి అన్నయ్యకు పద్మశ్రీ వంటి ప్రోత్సహక గుర్తింపు రావాలని త్రికరణ శుద్ధిగా కోరుకుంటున్నాను. కుసుమ భోగరాజు అన్నయ్య కులం మానవత్వం, ఆయన మతం మంచితనం అంతే. అన్నయ్య చేస్తున్నసర్వీసులో నాకైతే ఒక బుద్ధుడు, యేసుప్రభువు, బాబాసాహేబ్ అంబేద్కర్, గాంధీజీ, గురు నారాయణ దాస్, వివేకానందుడు, వేమన, సాయిబాబా, ఈశ్వరుడు,అల్లా ఇలా దైవాంశ సంభూతులు, దేశ భక్తులు, ప్రవక్తలు కలిసి ఉన్నారన్నది యదార్థం. డా. కే.బీ. రాజు మతాలకు, కులాలకు అతీతుడు. అన్ని మతాలను, వర్ణాలను ఆదరించి ప్రేమించే అభిమానించే 'సర్వమత సమ్మోహితులు' డా. కుసుమ భోగరాజు. సమాజానికి, సహాయార్థులకు, కళాకారులకు సహాయపడే - వనరులు, భవన, సదుపాయాలు వారికి ప్రభుత్వం ద్వారా ఆ భగవంతుడు ఏర్పాటు చేస్తే తప్పక వారు ఈ భువిపై భవిష్యత్తులో ప్రజలు గౌరవించే మహనీయుల జాబితాలో చేరుతారు అనటానికి సందేహం లేదు. అన్నయ్య కల నెరవేరాలని ఈ సోదరి భగవంతున్ని ప్రార్థిస్తూ మనసున్న మనుషులను అభ్యర్థిస్తున్నాను. డా. కుసుమ భోగరాజుకి కొన్ని సందర్భాలలో ఎంతో కొంత మొత్తం సహాయంగా ఇవ్వడానికి ప్రయత్నించాను. కాని ఇచ్చిన ప్రతి పైసా ఎవరో ఒక అనాథ ఆశ్రమానికో... వనరుల కొరకు, మరి ఏదో ఒక వృద్ధ ఆశ్రమంలోని వారి సహాయానికో కేటాయించి తన దొడ్డ గుణాన్ని చాటుకున్న త్యాగధనుడు. అన్నా అని వచ్చిన ఎవరికైనా తన స్వంత పనులు మానుకొని, ప్రతిరోజు 24 గంటలు పరుల సేవకై పాటుపడే కుసుమ భోగరాజుకి ప్రభుత్వ గుర్తింపు రావాలి అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ వంటిది ఆయనకు దక్కాలని ఒక సోదరిగా ఆకాంక్షిస్తున్నాను. మాటలకందని, భావానికి సరిపోని రాతలకందని సేవా తత్పరత, నిరాడంబరత, త్యాగనిరతి, క్షమతత్వం మానవత్వం, అనే పంచ సుగుణ కవచాలను ధరించి, ధవళ వస్త్రాలతో నిరంతరం చిరునవ్వులలో అజాత శత్రువుగా, స్నేహశీలిగా, సత్యవంతునిగా, స్వార్థ రహితుడిగా నడయాడే దేవదూతయే ఈ కుసుమ భోగరాజు అన్నయ్య.దాదాపు 15 సం।।ల నుండి పిలుస్తే పలుకుతూ, నా శృతిలయ సంస్థకు హార్దికంగా అండగా నిలబడే నా అన్నయ్యకు, ఈ సోదరి ఏమివ్వగలదు, చేతులెత్తి నమస్కారాలు తప్ప. ఆ భగవంతుడు మరింత ఓపిక, శక్తి సామర్థ్యాన్ని ఇచ్చి వారి ఆదర్శ భవన నిర్మాణ స్వప్నం నిజంగా నెరవేరాలని తద్వారా వందలు వేల నిరాశ్రయులు, నిరుద్యోగులు లబ్ధిపొందాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఇటువంటి గొప్ప మనసున్న మనిషి గురించి సావనీర్ లో నామాటలకు స్థానం కల్పించినందుకు అన్నయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు.

**"జయహో మా అన్న కుసుమ భోగరాజు "-హజారి వెంకటేశ్వరి ఆమని, జిల్లా అధికారి (బి.సి వెల్ఫేర్) నవరస గాయని, శృతిలయ ఫౌండేషన్**

**ఆమని, శృతిలయ ఆర్ట్స్ అకాడమి**



## ప్రేమ కోసం..



సీత ప్రేమ సుందరాకాండమైతే
రాధ ప్రేమ రాసక్రీడము !
సీత ది ఇష్ట వనవాసమైతే
రాధది ప్రేమయాత్రల బృందావనం !

సీతకు నమ్మకమెక్కువ
నార చీరలిస్తాడని!
రాధకు ఇంకా ప్రాణమెక్కువ తనే చీరగ
చుట్టుకుంటాడని!

కానీ......... చివరకు..........

ఎప్పుడు త్యజిస్తాడో తెలియని రామునికై ఉన్న సీత ప్రేమ కానలకి దారితీస్తే.......
ఎప్పుడు జారుకుంటాడో తెలియని కృష్ణునికై వేచిన రాధ ఒంటరిదయ్యె.......

వత్సరాలుగా ఎదురుచూసినా పుట్టింటికీ మెట్టింటికీ కాకుండా చేసి ఇదే ధర్మం అన్నాడు రాముడు !
రోజులుగా జాగ్రత్త పడినా నిత్య మన్మధునిలా రాసలీలలాడి లోక కళ్యాణార్థమన్నాడు కృష్ణుడు !

సీత కథ విని
ధ్వంసమైన హృదయంతో కదులుతూ రామ రామ అంటూనే రామున్ని ఏకపత్నీవ్రతుడు అని గొప్ప భావన చేస్తాము !
ఐనా...........మళ్లీ ...........
రాధ నిజంగా
మాధవున్ని మనువాడితే ఎంత బాగుండు అని అంటూనే ఎవరికి వారము గోవిందున్ని మానసికంగా ఆరాధిస్తాము !

ఇదంతా యుగాలుగా చూస్తూ
ప్రేమ కోసం తపించిన ప్రేమ.....

సీతారాముల మధ్య
రాధాకృష్ణుల మధ్య ఉండే
ప్రేమ భావనే అసలు ప్రేమని రాధా, సీత ల ముందు ఒడి పట్టుకు నిల్చునె తనకు ప్రేమ భిక్ష పెట్టమని.

గౌరి కి గంగమ్మను గుర్తు చేసి కైలాసానికి పంపొచ్చు !!
లక్ష్మికి మంగమ్మ ను గుర్తు చేసి ఏడుకొండలు ఎక్కించొచ్చు!!


కానీ..........
రాముడు పరస్త్రీని కన్నెత్తి కూడా చూడడని సీతకు గుర్తు చేయాలా?
కృష్ణుడు పదహారు వేల మంది గోపికలతో ఉన్నా మనసు రాధదేనని తెలియచేయాలా?
అని ప్రశ్నించిన ప్రేమకు........

విడిగా విగ్రహ రూపంలో కూడా ఉండలేని సీత ఎప్పుడూ రామునితో కూడినదేనని! రాధాకృష్ణుల విగ్రహారాధనే ప్రేమికులకు బాసటగా నిలబడుతుందని!
అది పంచభూతాల రూపంలో ప్రస్ఫుటమవుతుందని తెలిపి ప్రేమ ఒడిని నింపె ప్రేమ భిక్షతో సీతారాధలు !!

**మృదుల**
తెలుగు అధ్యాపకురాలు.

**భక్తి**

## రామాయణంలో స్త్రీ పాత్రల ఔచిత్యం



రామాయణ, భారత, భాగవతాలు భారతీయులకు పవిత్ర గ్రంథాలు. భారత సాహిత్యానికే అవి పట్టుకొమ్మలు. భారతీయ జీవన విధానానికి దర్పణాలు. మానవ జీవన విధాన రూపకల్పనకు చక్కగా ఉపకరించే సమున్నత సాధనాలు. ఆదర్శ మానవ జీవితానికి దారిచూపే కరదీపిక రామాయణం. మూడు కుటుంబ జీవితాలను మన ముందుంచి, ఏది ఉత్తమ జీవితమో చెప్తూ, కుటుంబ బాంధవ్యాలను ఉదాహరణగా నిర్వచించి, ఎవరితో ఎలా మసలుకోవాలో సున్నితంగా సూచించే కావ్యం ఇది. అందుకే రామాయణానికి వైశిష్ట్యం కల్పించి, ఆరాధించారు. వాల్మీకి రామాయణాన్ని ఆధారంగా చేసుకొని, ప్రాంతీయ భాషల్లో పలు రామాయణాలు వెలువడ్డాయి. తెలుగులో తొలి రామాయణం 'భాస్కర రామాయణం'. ద్విపదగా, చంపూ పద్ధతిలో రూపొందిన మొదటి రామాయణం. అది జానపద ప్రభావం లేక ఇంచుమించు మూల రామాయణ కథ ఆధారంగానే సాగింది. రామాయణాన్ని సాహిత్య చరిత్రలో కుటుంబ, సామాజిక ఆదర్శాల ద్వారా జీవితంలో విస్తృతమైన దృక్పథాన్ని ప్రవేశపెట్టిన మొదటి రచనలలో ఒకటిగా చెప్పవచ్చు. స్త్రీ పాత్రల గురించిన నిర్దిష్టమైన అధ్యయనంతో గుర్తించబడిన విలువలు లేదా ఆదర్శాలు ఏవీ చెప్పకుండా వదలలేదని చెప్పవచ్చు. మానవ ఆలోచనల భావోద్వేగం, ఉనికి సంపూర్ణతను ప్రదర్శిస్తుంది. భారతదేశమే కాకుండా ప్రపంచంపై దాని ప్రభావాన్ని విస్తృతం చేస్తుంది. రామాయణమంతా సీత పాత్ర విస్తరిస్తుంది. 'సీతాయాః చరిత మహత్' అనే వ్యక్తీకరణ దీనికి నిదర్శనం. కథాంశం మార్చడానికి (మంథర)బీ కథాంశ మలుపు (కౌసల్య, సుమిత్ర, కైకేయి)బీ అనుబంధించడం (శబరి, అహల్య)బీ ఏకపక్ష పాత్ర (ఊర్మిళ)బీ ఇలా మనకు ఎన్నో స్త్రీ పాత్రలు నిజ జీవితపు సారూప్యతను కనిపింపజేస్తాయి. స్త్రీ పాత్రల ఔచిత్యం: భాస్కర రామాయణంలో మొదట అహల్య వృత్తాంతంలో ప్రత్యేకత కనిపిస్తుంది. ఇంద్రుడు అహల్యను మోసగించి గౌతముడు లేని సమయాన కోరి వస్తాడు. తన కూతతో పొద్దు పొడిచిన సంకేతం ఇచ్చాడు. గౌతముడు అనుష్టానాలు నిర్వర్తించుకోవడానికి వెళ్తాడు. ఆ సమయం చూసుకొని ఇంద్రుడు ఆశ్రమంలో ప్రవేశిస్తాడు. దివ్య దృష్టి కలిగిన గౌతముడు అన్ని తెలుసుకోవచ్చు కానీ, 'బుద్ధారెడ్డి' సామాన్య మానవుడి కల్పనలు కోడికూతతో తెల్లవారిందని భ్రమపడే విధంగా చిత్రించాడు. తిరిగివచ్చిన గౌతముడు అహల్యను శపిస్తాడు. రంగనాథ రామాయణంలో 'పడతి పాషాణమై పడి యుండు నీవు' అని శపించినట్లు ఉన్నది. మంథర': ఈ పాత్రను బుద్ధారెడ్డి రాముడు చిన్నప్పుడు తన కాలు విరిచినందుకు ప్రతీకారం తీర్చుకునే స్వభావం కలదిగా చిత్రిస్తాడు. యజ్ఞదత్తుడు మరణించినప్పుడు అతని తండ్రితో పాటు తల్లికూడా ఎంతగానో విలపించిందని చెప్పడంలో ఆ పాత్రలో మాతృహృదయాన్ని వ్యక్తపరిచాడు. ఊర్మిళ: రంగనాథ రామాయణంలో ఊర్మిళాదేవి నిద్ర ఘట్టాన్ని వివరిస్తాడు. అరణ్యవాసానికి వెళ్లిన తన భర్త (రాముని వెంట లక్ష్మణుడు) వెళ్లినప్పుడు, లక్ష్మణ కర్తవ్య నిర్వహణ కోసం నిద్రాదేవి తనను ఆవహించడం, లక్ష్మణుడు తిరిగి రాగానే, నిద్రాదేవి వెళ్లిపోవడం దీనిలో చెప్పబడింది. సీత: సీతాదేవిని హిందూ మతంలోనే విశ్వాసాల ప్రతీకగా చూపబడింది. విష్ణువు అవతారమైన శ్రీరాముని ధర్మపత్ని హిందూ సమాజంలో స్త్రీ ప్రవర్తనకు, ఆలోచనకు సీతా చరిత్ర మార్గదర్శకంగా నిలిచిపోయింది. సకల గుణాలు కలిగిన సాధ్విగా, భారతీయులకు నిత్యం ఆరాధించే సుగుణాల రాశిగా పేరొందింది. రామాయణ కథంతా సీతే ప్రధాన పాత్ర వహించింది.

నవభూమి

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

5 హైదరాబాద్ శుక్రవారం 18 । అక్టోబర్ । 2024


## శాకాహారం ప్రమాదమా?



బరువెక్కడం.. రోగాల బారిన పడటం.. సౌందర్యం దెబ్బతినడం వంటి సమస్యల నుంచి బయటపడాలంటే మాంసాహారం తగ్గించాలని నిపుణులు చెప్తుంటారు. శాకాహారం ఎక్కువగా తీసుకోవాలంటారు. కొవ్వులను తగ్గించడం.. కొలెస్ట్రాల్‌ను నిరోధించడమే కాకుండా మెదడు చురుగ్గా పనిచేయాలంటే కూరగాయలే ఉత్తమం అని సలహా ఇస్తుంటారు. కానీ అతిగా కూరగాయలు అసలుకే ఎసరు తీసుకొస్తాయంటున్నారు హార్వర్డ్ యూనివర్సిటీకి చెందిన నిపుణులు. ఏకరీతి కూరగాయల వల్ల పెద్దగా పోషక ప్రయోజనమేమీ ఉండదట. వారానికి సరిపడా కూరగాయలు తెచ్చుకుంటాం.. అవి అయిపోగానే మళ్లీ వారానికి సరపడా తెచ్చుకుంటాం.

కూరగాయల..ఆకు కూరల సంఖ్య మారుతుందే తప్ప.. వాటి స్థానం ఎప్పటికీ ఒకేలా ఉంటుంది. తిన్నవే మళ్లీ మళ్లీ తినడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందవట. శాకాహారపు వేపుళ్లు ఎక్కువగా తినడం వల్ల శరీరానికి ప్రమాదమని నిపుణుల అభిప్రాయం. క్రమం తప్పిన శాకాహారం తీసుకోవడం వల్ల మొదటగా తల వెంట్రుకలు రాలిపోతాయట. తల వెంట్రుకల గట్టిదనానికి ఏకరీతి ఆహారం కాకుండా అన్ని రకాలా పోషకాలున్న ఆహారం తీసుకోవడం మంచిది. శాకాహారం వల్ల మూడ్ మారుతుందట. శాకాహారం వల్ల 25శాతం గుండెకు మంచి జరిగితే 35 శాతం ప్రమాదకరమని సర్వేలు చెప్తున్నారు. ఎక్కువగా ప్రతికూల ధోరణితో ఆలోచిస్తారట. కాబట్టి తక్కువ మోతాదులో మాంసాహారం తీసుకోవడం శ్రేయస్కరమట. ధాన్యాలు.. పండ్లు.. నట్స్.. లెగ్యూమ్స్ వంటివి శరీరానికి మంచివని సూచిస్తున్నారు.

# నా కష్టం... వేరొకరికి రాకూడదని...



పదిహేనేళ్లకే పెళ్లి. పద్దెనిమిదేళ్లు నిండకుండానే ఒక బిడ్డకు తల్లి. వద్దు వద్దని మొత్తుకున్నా పుట్టింటివాళ్లు బరువు వదిలించుకున్నారు. అత్తింటివారు మాఇంటికి రావద్దని అన్నారు. అందరూ ఉండి ఒంటరి అయ్యారు 24 ఏళ్ల రోషిణీ పర్వీన్. కానీ ఆమె కుంగిపోలేదు. విపత్కర పరిస్థితులకు ఎదురొడ్డి ఆత్మవిశ్వాసంతో నిలబడ్డారు. బాల్య వివాహాలను అరికడుతూ... ఎందరో బాలికల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నారు.

"నా బాల్యం అంతా ముళ్ల బాటలోనే సాగింది. బాగా చదువుకొని... ఒకరిపై ఆధారపడకుండా నా బతుకు నేను బతుకుదామని అనుకున్నా. కానీ ఆ సంకల్పానికి మా అమ్మానాన్నలే విఘాతం కలిగించారు. బీహార్ రాష్ట్రం కిషన్‌గంజ్ జిల్లాలోని మారుమూల పల్లె సిమల్‌బారీలో ఓ సాధారణ కుటుంబం మాది. ఎనిమిదో తరగతి వరకు అంతా బాగానే సాగింది. ఎప్పుడైతే తొమ్మిదో తరగతిలోకి అడుగుపెట్టానో అప్పటి నుంచీ ఊహించని కష్టాలు వచ్చిపడ్డాయి. మా ఇంట్లోవాళ్లు పెళ్లి సంబంధాలు చూడడం మొదలుపెట్టారు. 'ఇంకా పదో తరగతి కూడా పూర్తవ్వలేదు. అప్పుడే పెళ్లేంటి?' అని అడిగాను. నాకు ఇంకా చదువుకోవాలని ఉందని, అప్పటివరకు ఓపిక పట్టమని ప్రాధేయపడ్డాను. అమ్మానాన్న వినలేదు. రోజూ ఎవరూ ఒకరు నన్ను చూడ్డానికి వచ్చేవారు. చాలా సంబంధాలు తిప్పి పంపాను. అయినా వాళ్ల ప్రయత్నం ఆగలేదు. చివరకు నా పోరాటం వృథా అయింది. బలవంతంగా పెళ్లి చేశారు. అది కూడా నాకంటే వయసులో మూడు రెట్లు పెద్దవాడితో. అప్పుడతనికి 45 సంవత్సరాలు. అత్తింటికి వెళ్లేవరకు అతని వయసు నాకు తెలియదు. వివాహ బంధం అంటే ఏంటో కూడా అవగాహన లేదు. వేధింపులు ఎక్కువయ్యాయి. దాంతో భయం వేసి మూడు నెలలకే మా ఇంటికి వెళ్లిపోయాను.

**పుట్టింటివారూ పట్టించుకోలేదు...**

కొన్నాళ్లకు తెలిసింది... నేను గర్భవతిని అని. తరువాత బాబు పుట్టాడు. భర్త దగ్గరకు వెళ్లమని అమ్మానాన్న చెప్పారు. నేను ఆ నరకంలోకి మళ్లీ వెళ్లాలనుకోలేదు. కానీ ఇంట్లోవాళ్లు బలవంతం చేశారు. వెళితే... అత్తింటివాళ్లు నన్ను లోపలికి రానివ్వలేదు. ఏడాది దూరంగా ఉన్నానని, అందుకే నేను తనకు వద్దని నా భర్త తెగేసి చెప్పాడు. మా ఇంట్లోవాళ్లు కూడా నన్ను రానివ్వలేదు. అందరూ ఉండి ఎవరూ లేని అనాథనయ్యాను. చంకలో పసి బిడ్డతో రోడ్డున పడ్డాను. అలాగని బాధతో కూర్చోలేదు. నా కాళ్ల మీద నేను నిలబడాలని ఆ క్షణమే బలంగా నిర్ణయించుకున్నాను.

**బంధాలు తెంచుకుని...**

నన్ను వద్దనుకున్న భర్త, నాకు ఆశ్రయం ఇవ్వని తల్లిదండ్రులు, సామాజిక కట్టుబాట్లు... బంధాలన్నిటినీ తెంచుకొని ధైర్యంగా అడుగు బయటకు వేశాను. నా కోసం, నా బిడ్డకు బంగారు భవిష్యత్తు కోసం కృషి చేయాలని సంకల్పించాను. తొలుత ఒక షోరూమ్‌లో హెల్పర్‌గా చేరాను. అదే సమయంలో 'చైల్డ్‌లైన్ ఇండియా ఫౌండేషన్'లో వాలంటీర్‌గా పని చేశాను. అక్కడ నాలా భయంకరమైన కథలున్న మహిళలు చాలామందిని చూశాను. బాల్య వివాహానికి బలయింది నేనొక్కదాన్నే కాదని అప్పుడు అర్థమైంది. అలాంటి మహిళల గళం నేనెందుకు కాకూడదనే ఆలోచన వచ్చింది. నాటి నుంచి మహిళల హక్కుల సాధన, సాధికారత దిశగా అడుగులు వేశాను. ముఖ్యంగా బాల్య వివాహాలను నియంత్రించడంపై దృష్టి పెట్టాను.

**పాఠశాలల్లో పునాది...**

సమాజంలో రుగ్మతలు రూపుమాపి, బాల్య వివాహాలు అరికట్టాలంటే తల్లిదండ్రులతో పాటు బాలికలకు కూడా అవగాహన కల్పించాలి. ఆ ఉద్దేశంతోనే పలు గ్రామాల్లోని బాలికలతో పదిహేను బృందాలు ఏర్పాటు చేశాను. స్థానిక పెద్దలు, నాయకుల సాయం కూడా తీసుకున్నాను. వారందరి సహకారంతో ఎక్కడైనా బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారం సేకరిస్తాను. ఎక్కడైనా అందుకు ఏర్పాట్లు జరుగుతుంటే తక్షణం వెళ్లి, పెద్దలతో మాట్లాడి ఆపడానికి ప్రయత్నిస్తాను. ఒకవేళ వినకపోతే తదనంతర పరిణామాల గురించి వివరిస్తాను. అప్పటికీ దారికి రాకపోతే పోలీసుల సహాయం తీసుకొంటాను.

**ఇక్కడే ఎక్కువ...**

'నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే' (ఎన్‌ఎఫహెచ్‌ఎస)-5 నివేదిక ప్రకారం... 20 నుంచి 24 ఏళ్ల మధ్య వయసుగల ప్రతి ఐదుగురు మహిళల్లో ఇద్దరు 18 ఏళ్లు నిండకుండా పెళ్లి చేసుకున్నవారే. అంత చిన్న వయసులో వివాహ బంధంలోకి అడుగుపెట్టడంవల్ల వాళ్లు విలువైన జీవితాన్ని కోల్పోతున్నారు. అది వారికి జీవితాంతం ఒక మాయని గాయంలా మిగిలిపోతోంది. అలాగే మహిళల అక్రమ రవాణా కూడా పెద్ద సమస్యగా మారింది. వీటన్నిటిపైనా ఒక యుద్ధమే చేస్తున్నా. అమ్మాయిలు నిర్భయంగా తమ జీవితానికి ఏంకావాలో నిర్ణయించుకొనే స్వేచ్ఛను కల్పించేందుకు కృషి చేస్తున్నా. స్వయంసాధికారత దిశగా వారిని నడిపించేందుకు నావంతు ప్రయత్నం ఇది." 'యునిసెఫ్'తో కలిసి...

'సేవ్ ది చిల్డ్రన్, యునిసెఫ్' తదితర స్వచ్ఛంద సంస్థలతో కలిసి పని చేస్తూ వచ్చాను. ఆ క్రమంలో బీహార్‌లోని చాలా గ్రామాలు తిరిగాను. బాల్య వివాహాలవల్ల కలిగే అనర్థాలను తల్లిదండ్రులకు చెప్పాను. అది వారి భవిష్యత్తును మొగ్గలోనే చిదిమేస్తుందని, అది చట్టవిరుద్ధమని వివరించాను. ఫలితంగా ఇప్పటికి పదుల సంఖ్యలో బాల్య వివాహాలు ఆపగలిగాను. నా ప్రయత్నానికి ప్రోత్సాహకంగా రెండేళ్ల కిందట జెనీవాలో జరిగిన సదస్సులో 'యునైటెడ్ నేషన్స్' నాకు ప్రతిష్ఠాత్మక అవార్డునిచ్చి సత్కరించింది. సమాజంలో పాతుకుపోయిన కట్టుబాట్లను దాటి, మహిళల జీవితాల్లో మంచి మార్పునకు కృషి చేస్తున్నందుకుగానూ నన్ను కొనియాడింది.

# అందరి కోసం.. ఓ యంగ్ సైంటిస్ట్!



ఉస్మానియా క్యాంపస్ నుంచి ఆడియాలజీలో పీజీ చేసిందో అమ్మాయి. గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లో రీసెర్చ్ చేసే అవకాశమూ దక్కించుకుంది. ఆ అనుభవాన్ని నిరుపేదలసేవకు ఉపయోగిస్తున్నది. అంతేకాదు, డిస్‌ఫేజియా అనే వ్యాధి మీద పరిశోధనచేస్తూనే.. హైదరాబాద్‌లోనివైద్య విద్యార్థులకు తాను తెలుసుకున్న విషయాలను బోధిస్తున్నది. ఆ సేవలకు గానుఇటీవల ఢిల్లీ ప్రభుత్వ పెద్దల చేతుల మీదుగా యంగ్ సైంటిస్ట్ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ కర్పూరం గోవతి నిఖిల తన ప్రయాణాన్ని 'జిందగీ'తో పంచుకున్నదిలా

ఆడపిల్లలను గౌరవంగా చూసే వృత్తిలోనే స్థిరపడాలని చిన్నప్పటి నుంచీ ఉండేది. అంతటి గౌరవం వైద్యులకే దక్కుతుంది. డాక్టరు కనిపిస్తే జనం చేతులెత్తి మొక్కుతారు. మా తాతయ్య కూడా 'నువ్వు డాక్టర్ కావాలి. నేను నీకు తలుపు తీయాలి అని ఎప్పుడూ చెప్పేవారు. డాక్టర్ అయితే లేనివాళ్లకు సాయపడవచ్చనీ అనేవారు. అలా నా మనసులో వైద్యవృత్తి మీద గొప్ప భావన ఏర్పడింది. అయితే, ఎంబీబీఎస్ చదవడం కష్టమని నా తల్లిదండ్రుల అభిప్రాయం. నాకేమో మెడికల్ ఫీల్డ్‌కు రావాలని కోరిక. అందుకే, ఎలాగోలా ఇంట్లో వాళ్లను ఒప్పించి ఉస్మానియా యూనివర్సిటీలో ఆడియాలజీ కోర్సులో చేరాను.

అక్కడే పీజీ కూడా పూర్తి చేశాను. వెంటనే, మేదాంత హాస్పిటల్స్ నుంచి ఫోన్ వచ్చింది. మన దేశంలో ఎయిమ్స్ తర్వాత అంతపెద్ద దవాఖాన అదే. ఉద్యోగమే కాదు, రీసెర్చ్ చేసేందుకు కూడా ఎన్నో అవకాశాలు ఉంటాయి. కానీ అది ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌లో ఉంది. అంత దూరమంటే ఇంట్లో ఒప్పుకోరని భయం. అందుకే, ఢిల్లీ చూద్దామన్నట్టు అమ్మమ్మను తీసుకొని వెళ్లాను. అక్కడికి వెళ్లాక ఆ వాతావరణం నాకెంతో నచ్చింది. దాంతో, అమ్మానాన్నలను ఒప్పించి చేరిపోయాను.

**ఆరువేల మందికి సేవ..**

మేదాంత నా కెరీర్‌ను మలుపు తిప్పింది. రకరకాల సమస్యలతో పేషెంట్లు వచ్చేవారు. ముక్కులో నుంచి ఆహార పైపులు వేసుకున్న వాళ్లూ కనిపించేవారు. వాళ్లలో చాలామంది డిస్‌ఫేజియా అనే సమస్యతో బాధపడుతున్నారని అక్కడికి వెళ్లాకే తెలిసింది. డిస్‌ఫేజియా అంటే మింగడంలో ఇబ్బంది. నరాల సమస్యలు ఉన్నవాళ్లు, హృద్రోగులు, క్యాన్సర్ పేషెంట్లు%ూ% ఇలా చాలా మంది ఈ సమస్యను ఎదుర్కొంటారు. ఇలాంటి ఇబ్బందినే తన చివరి దశలో తాతయ్య కూడా అనుభవించారు. పక్షవాతం వచ్చాక ఆహారాన్ని మింగలేకపోయేవారు. ఇలాగే పైపు వేయాల్సి వచ్చింది. మేదాంతలోనూ అలాంటి వాళ్లు కనిపించేసరికి సమస్య మూలాలు తెలుసుకోవాలనే ఆత్రుత పెరిగింది. సంబంధిత కోర్సు చేశాను. తాతయ్యలాంటి చాలా మందికి సేవ చేసే అవకాశం వచ్చింది.

ఆ బాధ్యతలకు న్యాయం చేస్తూనే.. డిస్‌ఫేజియాకు సంబంధించి 35 దాకా పరిశోధన పత్రాలు సమర్పించాను. అవన్నీ వివిధ వైద్య పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ఈ రీసెర్చ్ చేసే క్రమంలో పరిచయాలూ పెరిగాయి. వాటిని సమర్థంగా ఉపయోగించుకుని నలుగురికీ సాయం చేయాలనే ఆశయంతో గోవతి హెల్త్‌కేర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశాను. కొవిడ్ సమయంలో ఎన్నో ఆసుపత్రులకు ఉచితంగా ఆక్సిజన్ సిలిండర్లు అందించాను. నాన్న సికింద్రాబాద్ సీతాఫల్‌మండిలో రేషన్ డీలర్ కావడంతో, ఆ సర్కిల్ మొత్తంలోని డీలర్లకు కొవిడ్ కిట్స్ అందించాను. మిత్రుల సాయంతో వంద దాకా ఉచిత కంటి ఆపరేషన్లు చేయించాను. గుండె, మోకాళ్ల చికిత్సలకు, ప్లాస్టిక్ సర్జరీలకు సాయం చేశాను. మా నాన్న దగ్గరికి వచ్చేవాళ్లంతా పేదలు కాబట్టి, వాళ్ల అవసరాలను బట్టి రకరకాల హెల్త్ క్యాంపులు నిర్వహిస్తాను. మొత్తంగా నా ఫౌండేషన్ ద్వారా ఇప్పటికి ఆరువేల మందికి పైగా సేవలందించాను.


**అదే నా ఆశ**

సెలవులకు ఇంటికొచ్చిన ప్రతిసారీ నేను మేదాంతలో నేర్చుకున్న వివిధ అంశాలను హైదరాబాద్‌లోని మెడికల్ స్టూడెంట్స్‌కు బోధిస్తుంటాను. ఉస్మానియా కాలేజీ, హెలెన్ కెల్లర్, స్వీకార్ ఉపకార్, ఏవైజేఎన్ఐహెచ్‌హెచ్‌లాంటి ఇన్‌స్టిట్యూట్స్ ఇందులో ఉన్నాయి. డిస్‌ఫేజియా చికిత్సలో ఏ




వైపు నుంచి ఏ అవసరం ఉన్నా ఫోన్‌లో అందుబాటులో ఉంటాను. నాదైన రంగంలో ప్రతిభ కనబరిచినందుకు యంగెస్ట్ రీసెర్చర్ ఇన్ డిస్‌ఫేజియాగా ఇన్‌ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నాకు చోటు దక్కింది. ఢిల్లీకి చెందిన ఎన్జీవోలు ఇచ్చే భారత గౌరవ రత్న అవార్డు, యంగ్ సైంటిస్ట్ అవార్డు సహా చాలా పురస్కారాలు అందుకున్నాను. మన రాష్ట్రంలో డిస్‌ఫేజియాకు సంబంధించి ఒక ప్రభుత్వ విభాగం పెడితే.. దాని ద్వారా రోగులకు సేవలందించాలని నా ఆశ. దానివల్ల మరింత మందికి నా పరిశోధన ఫలితాలు అందుతాయి. అదే కనుక సాధ్య మైతే, నాకు దక్కిన అతి పెద్ద పురస్కారంగా దాన్ని భావిస్తాను. అంతకు మించిన ఆత్మసంతృప్తి ఉండదు.

# తియ్యని ఖర్జూర తినేద్దామా!



ఖర్జూర అద్భుతమైన పోషకాహారం. శరీరంలో పిత్తం ఎక్కువగా ఉన్నవారు ఖర్జూర పండును, వాత శరీరం ఉన్నవారు ఎండు ఖర్జూరాన్ని తినడం మంచిది. ఎండు ఖర్జూర అనేది డ్రై ఫ్రూట్స్‌లో ఒకటైనప్పటికీ ఇందులో షుగర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుందనే అపోహతో దీనిని తక్కువగా వినియోగిస్తుంటారు. ఖర్జూరలో అత్యధికంగా ఫైబర్‌తోపాటు ప్రొటీన్లు, విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. రోజుకు మూడు ఖర్జూరాలు తినడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. క్యాన్సర్‌ను నిరోధించడంలో, బరువు తగ్గడంలో, శరీరాన్ని ఫిట్‌గా ఉంచడంలో ఖర్జూర పాత్ర విశేషమైంది.

ఖర్జూరలోని యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. గుండె కొట్టుకునే వేగాన్ని, రక్తపోటును సాధారణ స్థాయిలో ఉంచుతాయి. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

నీటిలో నానబెట్టిన ఎండు ఖర్జూరాలు తినడం వల్ల మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇందులోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. తక్షణ శక్తి లభిస్తుంది.

మహిళలు ప్రతిరోజూ ఖర్జూర తింటే రుతుక్రమం సరిగా ఉంటుంది. హార్మోన్లు నియంత్రణలో ఉంటాయి. గర్భధారణ సమయంలో ఆక్సిటోసిస్ డిమాండ్‌ను తగ్గిస్తుంది. గర్భవతులకు సహజ ప్రసవం అవుతుంది. కాలేయ సమస్యలు కూడా దూరమవుతాయి.

ప్రతిరోజూ ఉదయం అల్పాహారంలో ఖర్జూరాలు ఉండేలా చూసుకుంటే శరీరానికి అవసరమైన విటమిన్లు అంది చర్మం కాంతివంతంగా మారుతుంది. శిరోజాలు ఆరోగ్యంగా పెరుగుతాయి. ఆందోళన తగ్గి జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అల్జీమర్స్ లక్షణాలు తగ్గుతాయి.

ఖర్జూరలో చక్కెర కంటెంట్ ఉన్నప్పటికీ అది రక్తంలో చక్కెర స్థాయిని త్వరగా పెంచదు. వ్యాయామం చేయడానికి అరగంట ముందు రెండు నుంచి నాలుగు ఖర్జూరాలు తీసుకుంటే శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుంది. వీటిలోని మెగ్నీషియం, సెలీనియం, మాంగనీస్ వంటి సూక్ష్మ పోషకాలు ఎముకల బలోపేతానికి దోహదం చేస్తాయి.

బాగా ఆకలిగా ఉన్నపుడు భోజనానికి ముందు ఖర్జూరాలు తినడం వల్ల నోటిలో ప్రత్యేకమైన ఎంజైమ్‌లు విడుదలవుతాయి. ఇవి భోజనం తరవాత పొట్టలోని ఆహారం సక్రమంగా జీర్ణం కావడానికి సహాయం చేస్తాయి.

అర్ధరాత్రి సమయంలో ఆకలి అనిపించినపుడు రెండు లేదా మూడు ఖర్జురాలు తినడం వల్ల పొట్ట నిండిన అనుభూతి కలిగి మంచి నిద్ర పడుతుంది.

# మడమల్లో పగుళ్లా!



చలికాలం వస్తోందంటే కొంతమందికి అది ఒక పీడకలలాగే అనిపిస్తుంది. పాదాలు, మడమలు పగిలి రక్తం వెలికి రావడం, దాని తాలూకు నొప్పి, మంటలు కొందరికి నిజంగానే నరకాన్ని తలపిస్తాయి. నిజానికి ఈ సమస్యను చిన్నపాటి చిట్కా వైద్యాలతోనే అధిగమించవచ్చు. ముఖ్యంగా చలి కాలమంతా రోజుకు రెండు సార్లు మాయిశ్చరైజర్‌తో పాదాల్ని శుభ్రం చేసుకోవడం ఒక పద్ధతి. ఇలా చేయడం వల్ల పాదాలు ఎండిపోవడం గానీ, గరుకుగా మారడం గానీ ఉండదు. గోరు వెచ్చని నీళ్లల్లో కొంచెం తేనె వేసి, ఆ నీళ్లల్లో పాదాలు ఉంచితే పాదాలు పగుళ్లు పోయి మృదువుగా మారతాయి. ఆయుర్వేద శాస్త్రం, బ్యాక్టీరియా, సెప్టిక్ సమస్యల నుంచి మడమలు, పాదాల్ని కాపాడుకోవడానికి ఈ విధానాన్నే సూచిస్తుంది. తేనెలో మాయిశ్చరైజర్‌గా ఉపయోగపడే గుణాలు కూడా ఉన్నాయి. వీటన్నింటితో పాటు, పాదాల పరిరక్షణలో ఆలివ్ ఆయిల్ పాత్ర కూడా కీలకలమే. పాదాలు పగుళ్లు బారిన చోట ఆలివ్ ఆయిల్‌తో మర్దనా చేస్తే ఆ భాగాల్లో రక్తప్రసరణ పెరుగుతుంది. చాలామంది స్నానానికి ముందు ఆలివ్ ఆయిల్ మర్దనం చేసుకోవడంలోని ఉద్దేశం ఇదే. వీటితో పాటు చలికాలంలో పాదాలకు కాటన్ సాక్స్ వాడటం చాలా మేలు. ఇవి కాలుష్యాలనుంచి, దుమ్ము, ధూళినుంచి కాపాడతాయి. పాదాల్ని కాపాడటంలో హెర్బల్ క్రీములు బాగా ఉపయోగపడతాయి. ఈ క్రీమును గోరువెచ్చని నీళ్లతో కలిపి పాదాలు పగిలిన చోట పూయాలి. ఉదయం వేళల్లోనూ, నిద్ర కు ముందు ఇలా రోజుకు రెండు సార్లు ఈ క్రీమును వాడి తే మడమల, పాదాల బాధలు చాలా వరకు తగ్గిపోతాయి.

**కార్డియో ఎక్సర్‌సైజ్**

గుండె వేగం పెరిగేలా చేసే వ్యాయామాల వల్ల తక్కువ సమయంలో ఎక్కువ క్యాలరీలు ఖర్చవుతాయి. ఇందుకోసం ఈ కార్డియో ఎక్సర్‌సైజెస్ బెస్ట్ ఛాయిస్. ట్రెడ్‌మిల్: ట్రెడ్‌మిల్ మీద పరిగెత్తగలిగేంత వేగం, గ్రేడ్ సెట్ చేసుకుని ఆగకుండా 20 ని.లు పరిగెత్తేకంటే మధ్యలో 3 ని.లపాటు వేగం తగ్గించి తిరిగి పెంచుతూ పరిగెత్తితే రెట్టింపు ఫలితం ఉంటుంది. సైడ్ జంప్: నిలబడ్డ చోటునుంచి కుడి, ఎడమ పక్కకు జంప్ చేసి తిరిగి యథాస్థానానికి రావాలి. ఇలా 20 సార్లు చేయాలి. స్పాట్ లెగ్ లిఫ్ట్: కాలు మడిచి పైకి లేపి తిరిగి దించేయాలి. అలా రెండో కాలితో కూడా చేయాలి. ఇలా వేగంగా 20 సార్లు చేసినప్పుడే ఫలితం ఉంటుంది. జంపింగ్ జాక్స్: రెండు కాళ్లు దూరంగా జరుపుతూ చేతులు కూడా పైకి లేపి ఎగరాలి. ఇలా జంపింగ్ జాక్స్ 25 చేయాలి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in



## స్టాక్ మార్కెట్లు డౌన్.. వరుసగా మూడోరోజు..!



**ముంబై– నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని వ్యతిరేక పవనాలతో పాటు విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ కొనసాగుతున్న నేపథ్యంలో నష్టాలబాటపట్టాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,758.07 లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే నష్టాల్లోకి జారుకున్నది. మళ్లీ సూచీలు దేశలోనూ కోలుకోలేదు. ఇంట్రాడేలో 81,781.40 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,905.64 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. చివరకు 494.75 పాయింట్ల నష్టంతో 81,006.61 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 221.50 పాయింట్లు పతనమై.. 24,749.80 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో 1,199 షేర్లు పురోగమించాయి. మరో 2,580 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో బజాజ్ ఆటో, శ్రీరామ్ ఫైనాన్స్, హీరో మోటోకార్ప్, నెస్లే, ఎంఅండ్ఎం, బజాజ్ ఫిన్ సర్వీస్ నష్టపోయాయి. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఎల్అండ్‌టీ, పవర్ గ్రిడ్ కార్ప్, ఎస్‌బీఐ లాభపడ్డాయి. సెక్టార్లలో, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండెక్స్ ఒకశాతం పడిపోయింది. ఆటో, మీడియా, రియల్టీ రెండు నుంచి మూడుశాతం వరకు తగ్గగా.. మిగతా రంగాల సూచీలన్నీ నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతానికి పైగా నష్టపోయాయి.




## ఉద్యోగులకు షాక్.. మెటా మరోసారి లేఆఫ్స్




**న్యూఢిల్లీ– నవభూమి:** టెక్ రంగంలో లేఆఫ్స్ పర్వం కొనసాగుతోంది. కరోనా మహమ్మారి వ్యాప్తి సమయంలో మొదలైన లేఆఫ్స్ సంస్కృతి ఇప్పటికీ కొనసాగుతోంది. తొలుత మాంద్యం భయాలతో ఉద్యోగులను ఎడాపెడా పీకేసిన సంస్థలు.. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కారణంగా ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి. విడతల వారీగా ఉద్యోగులను ఇంటికి పంపుతున్నాయి. తాజాగా ఫేస్‌బుక్ మాతృసంస్థ అయిన మెటా మరోసారి ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైంది.
ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, రియాలిటీ ల్యాబ్స్ కోసం పనిచేస్తున్న టీమ్‌లతో సహా మెటా వర్స్ అంతటా లే ఆఫ్స్‌ను ప్రకటించింది. అయితే, ఎంత మంది ఉద్యోగులను తొలగిస్తుందనే సమాచారాన్ని మాత్రం సంస్థ వెల్లడించలేదు. రిక్రూటింగ్, లీగల్ ఆపరేషన్.. వంటి వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై ఈ ప్రభావం పడనున్నట్లు తెలుస్తోంది. కాగా, మెటా ఇప్పటికే పలుసార్లు ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. 2022లో ఏకంగా 11 వేల మందిపై వేటు వేసింది. ఇక గతేడాది రెండు విడతల్లో సుమారు 10 వేల మందిని ఇంటికి సాగనంపింది. ఇప్పుడు తాజాగా మరోసారి ఉద్యోగుల తొలగింపుకు సిద్ధం కావడం టెక్ ఉద్యోగులను కలవరానికి గురి చేస్తోంది. లేఆఫ్స్ గురించి ఇప్పటికే సదరు ఉద్యోగులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. కంపెనీ సామర్థ్యాన్ని మెరుగుపర్చడంలో భాగంగా సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## రాష్ట్రంలో సెమీకండక్టర్ ప్లాంట్ నెలకొల్పండి: కేంద్రాన్ని కోరిన మంత్రి శ్రీధర్ బాబు




**హైదరాబాద్– నవభూమి:** ఇండియన్ సెమీకండక్టర్ మిషన్(ఐఎస్ఎం) కింద తెలంగాణలో సెమీకండక్టర్ అడ్వాన్స్ ప్యాకేజింగ్ మరియు మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్(ఏపీఎంపీ)ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రపంచ ప్రఖ్యాత ఐటీ సంస్థలు కొలువుదీరడంతోపాటు తగిన మౌలిక సదుపాయాలు, సెమీకండక్టర్ పరిశ్రమకు అవసరమైన పర్యావరణ వ్యవస్థ తెలంగాణలో ఉన్నాయని ఆయన చెప్పారు. ఢిల్లీలో బుధవారం జరిగిన వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండైర్డైజేషన్ అసెంబ్లీ(డబ్ల్యూటీఎస్ఏ) 2024 సదస్సులో భాగంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. సెమీకండక్టర్ల పరిశ్రమతోపాటు ఏఐ టెక్నాలజీ అభివృద్ధికి తెలంగాణలో అపార అవకాశాలున్నాయని చెప్పారు. వంద కోట్ల స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు, కోటి ఎలక్ట్రిక్ వాహనాలు, రెండు వందల కోట్ల ఇంటర్నెట్ ఆధారిత వస్తువుల వినియోగం దిశగా భారత్ ముందుకు సాగుతున్న ప్రస్తుత తరుణంలో సెమీకండర్లకు భారీ గిరాకీ ఏర్పడుతున్నదని, ఈ మార్పుకు నాయకత్వం వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు.

## మళ్లీ వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌లో లే ఆఫ్స్.. భయాందోళనలో టెకీలు..

**న్యూఢిల్లీ–నవభూమి:** టెక్ కంపెనీలలో మళ్లీ ఉద్యోగుల తొలగింపులు(మొదలయ్యాయి. ఈ క్రమంలోనే తాజాగా ఫేస్‌బుక్( ఇన్‌స్టాగ్రామ్( వాట్సాప్‌ల(మాతృ సంస్థ మెటా మరోసారి ఉద్యోగులను తొలగించింది. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, రియాలిటీ ల్యాబ్‌లతో సహా అనేక విభాగాలలో ఈ తొలగింపు జరిగింది. ది వెర్జ్‌కి చెందిన నివేదికలో ఈ సమాచారం వెలుగులోకి వచ్చింది. మెటా తన దీర్ఘకాలిక వ్యూహాత్మక లక్ష్యాలు, వ్యూహాలకు అనుగుణంగా కొన్ని టీమ్‌లలో మార్పులు చేస్తోందని రిపోర్ట్ తెలిపింది. అయితే ఎంత మంది ఉద్యోగులను తొలగించారనే పూర్తి సమాచారం మాత్రం తెలియలేదు. మెటా 2022లో 11,000 మంది ఉద్యోగులను, 2023లో దాదాపు 10,000 మంది ఉద్యోగులను తొలగించింది.
లాభాలు వచ్చినా..ఈ తొలగింపులు కంపెనీ దీర్ఘకాలిక వ్యూహంలో భాగమని మెటా ప్రతినిధి డేవ్ ఆర్నాల్డ్ అన్నారు. వనరులను పునర్నిర్మించడం, వాటిని మెరుగ్గా ఉపయోగించుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఒక స్థానం తొలగించబడినప్పుడు, వారి స్థానంలో ఇతర ఉద్యోగులకు అవకాశాలు లభించే ఛాన్స్ ఉందని గుర్తు చేశారు. 2024లో ఇప్పటివరకు మెటా షేర్లు 60 శాతం లాభపడ్డాయి. అయినప్పటికీ ఉద్యోగుల తొలగింపు అంశం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ తొలగింపు గత ఏడాది కాలంగా కొనసాగుతున్న %వీమ్ఖ% పునర్నిర్మాణ డ్రైవ్‌లో భాగమని చెబుతున్నారు. ఇంతకుముందు వర్చువల్, ఆగ్మెంటెడ్ రియాలిటీ ఉత్పత్తులపై పనిచేసే మెటా రియాలిటీ ల్యాబ్స్ విభాగంలో కూడా ఉద్యోగ కోతలు జరిగాయి. ఉద్యోగి ఏమన్నారంటే..మెటా వద్ద తొలగింపులను జేన్ మంచున్ వాంగ్ అనే ఉద్యోగి ధృవీకరించారు. వాంగ్ మెటా థ్రెడ్‌ల బృందంలో భాగంగా ఉన్నారు. కొత్త యాప్ ఫీచర్‌లను కనిపెట్టడంలో ప్రసిద్ధి చెందారు. అతను తన తొలగింపు గురించి సమాచారాన్ని బహిరంగంగా పంచుకున్నారు. వాంగ్ 2023లో మెటాలో చేరారు. ఇప్పటివరకు థ్రెడ్స్ ప్లాట్‌ఫారమ్ అభివృద్ధికి సహకరించారు. అదే సమయంలో ఫైనాన్షియల్ టైమ్స్ తన నివేదికలలో ఒకదానిలో మెటా తన లాస్ ఏంజిల్స్ కార్యాలయం నుంచి రెండు డజన్లకుపైగా ఉద్యోగులను తొలగించిందని తెలిపింది. ఫైనాన్షియల్ టైమ్స్ నివేదికపై వ్యాఖ్యానించడానికి మెటా నిరాకరించింది.

### కస్టమర్ అనుభవం, ఉత్పత్తి శ్రేణిని మెరుగుపరచడంలో భాగంగా

## ఇన్ఫ్రా మార్కెట్ తో భాగస్వామ్యం చేసుకున్న పెప్పర్‌ఫ్రై

**ముంబై– నవభూమి:** పెప్పర్‌ఫ్రై, భారతదేశంలోని ప్రముఖ ఈ–కామర్స్ ఫర్నిచర్ మరియు గృహాలంకరణ కంపెనీ మరియు భారతదేశంలోని ప్రముఖ నిర్మాణ సామగ్రి కంపెనీలలో ఒకటైన ఇన్‌హౌస్ బ్రాండ్ IVASతో ఒకటైన Infra.Market, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి విస్తృతమైన సేవలను అందించడానికి వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. ఉత్పత్తులు సేవల శ్రేణి. Infra.Market, స్టోర్‌లలో పెప్పర్‌ఫ్రై ఉనికి, పెప్పర్‌ఫ్రై స్టోర్‌లలో లభ్యతతో పాటు, అన్ని గృహ అవసరాలకు వన్–స్టాప్ గమ్యస్థానంగా ఉంటుంది. వినియోగదారులు ఫర్నిచర్, మ్యాట్రెస్ గృహాలంకరణ నుండి పునరుద్ధరణ సేవలు నిర్మాణ సామగ్రి వరకు విస్తృత శ్రేణి ఉత్పత్తులు సేవలకు ప్రాప్యతను కలిగి ఉంటారు, అన్నీ సౌకర్యవంతంగా ఒకే పైకప్పు క్రింద ఉన్నాయి. అక్టోబర్ నుండి, పెప్పర్‌ఫ్రై ఇన్‌ఫ్రా మార్కెట్ బెంగుళూరు, హైదరాబాద్, పూణే, కొల్హాపూర్, సాంగ్లీ, ఔరంగాబాద్, అలీబాగ్, పన్వేల్, నాగ్‌పూర్ మరియు నాసిక్‌ుతో సహా పలు నగరాల్లోని Infra.Market, స్థానాల్లో పెప్పర్‌ఫ్రై యొక్క స్టోర్–ఇన్–స్టోర్ ఫార్మాట్‌లను ప్రారంభించేందుకు బలగాలను కలుపుతున్నాయి. అదనంగా, IVASముంబై, పూణే, బరోడా, అహ్మదాబాద్, చండీగఢ్ మరియు కోల్‌కతాలో ఇప్పటికే ఉన్న పెప్పర్‌ఫ్రై స్టోర్‌లలో పెప్పర్‌ఫ్రై యొక్క మాడ్యులర్ ఫర్నిచర్ సెగ్మెంట్‌కు శక్తినివ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. కలిసి, వారు బహుళ బ్రాండ్‌ల నుండి క్యూరేటెడ్ ఎంపికను అందిస్తారు, కస్టమర్‌లు తమ ప్రాజెక్ట్‌లను ఒక అనుకూలమైన సెట్టింగ్‌లో సమర్థవంతంగా విజువలైజ్ చేయడానికి మరియు ప్లాన్ చేసుకోవడానికి వీలు కల్పించే సజావు షాపింగ్ అనుభవాన్ని అందిస్తారు. రాబోయే మూడు నెలల్లో, పెప్పర్‌ఫ్రై Infra.Market,వ్, స్టోర్‌లలో 20 కంటే ఎక్కువ ఫార్మాట్‌లకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది, అయితే %×వాూ% పెప్పర్‌ఫ్రై స్థానాల్లో తన ఉనికిని మరింత పెంచుకోవాలని యోచిస్తోంది. ఈ భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ, మిస్టర్ ఆశిష్ షా, సహ వ్యవస్థాపకుడు మరియుఎప్పర్‌ఫ్రై ఇలా అన్నారు, “Infra.Market, మరియు IVASతో ఈ భాగస్వామ్యం, మా కస్టమర్‌లకు సమగ్రమైన మరియు సజావు గృహ పరిష్కారాల అనుభవాన్ని అందించాలనే మా లక్ష్యాన్ని పునరుద్ఘాటిస్తుంది. ఈ భాగస్వామ్యంతో, మేము మా ఆఫర్‌ను మెరుగుపరచడానికి మరియు టైల్స్, కస్టమ్ మాడ్యులర్ ఫర్నిచర్, ఎలక్ట్రికల్స్, పెయింట్‌లు, శానిటరీవేర్ నుండి డెకర్, మ్యాట్రెస్ మరియు ఫర్నిచర్, అన్నీ ఒకే ప్రదేశంలో మా కస్టమర్‌లకు అన్ని ఇంటి అవసరాలకు వన్–స్టాప్ గమ్యాన్ని అందించడానికి విస్తృతమైన స్టోర్‌ల నెట్‌వర్క్ మరియు సప్లై చైన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పరస్పరం ఉపయోగించుకోవచ్చు. ఈ నగరాల్లోని కస్టమర్‌లు ఇప్పుడు ప్రత్యేకమైన ఓమ్నిచానెల్ అనుభవం ద్వారా 1,000 బ్రాండ్‌లు మరియు 100 ఉత్పత్తి కేటగిరీలను యాక్సెస్‌ను కలిగి ఉంటారు.’Infra.Market,, మరియు పెప్పర్‌ఫ్రై స్టోర్‌లలో ప్రత్యేకమైన విభాగాలను పరిచయం చేయడం ద్వారా సమగ్ర గృహ మరియు నిర్మాణ సామగ్రి పరిష్కారాల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను పరిష్కరించడం ఈ సహకారం లక్ష్యం. ×అటతీఖ.మీఖతీఎవ్, ద్వారా ఆధారితమైన IVAS, టైల్స్, స్లాబ్‌లు, క్వార్ట్జ్, శానిటరీవేర్, బాత్ ఫిట్టింగ్‌లు, ఫ్యాన్‌లు, లైటింగ్, ఉపకరణాలు, మాడ్యులర్ కిచెన్‌లు మరియు వార్డ్‌రోబ్‌లు, డిజైనర్ హార్డ్‌వేర్ మరియు లామినేట్ వంటి ఉత్పత్తుల సమగ్ర శ్రేణిని అందించడం ద్వారా ఇంటి భవనం మరియు పునర్నిర్మాణ స్థలంలో విప్లవాత్మక మార్పులు చేస్తోంది. మిస్టర్ ఆదిత్య శారదా, సహ–వ్యవస్థాపకుడు, ×అటతీఖ.మీఖతీఎవ్, ఇలా జోడించారు, “పెప్పర్‌ఫ్రైతో మా భాగస్వామ్యం కస్టమర్‌లకు వారి అవసరాలను తీర్చే విభిన్న పరిష్కారాలకు అసమానమైన ప్రాప్యతను అందించడం ద్వారా గృహ నిర్మాణాన్ని సరళీకృతం చేయడంలో మా నిబద్ధతలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది.” అతను ఇంకా ఇలా అన్నాడు, IVAS%లో, గృహనిర్మాతలు తమ హృదయాలను సౌకర్యవంతమైన ప్రదేశాలను సృష్టించడానికి పెట్టుబడి పెడతారని మేము అర్థం చేసుకున్నాము. పెప్పర్‌ఫ్రైతో మా భాగస్వామ్యం స్టైలిష్ డెకర్ ఎంపికలతో అధిక–నాణ్యత నిర్మాణ సామగ్రిని సజావుగా కనెక్ట్ చేయడం ద్వారా ఈ ప్రయత్నాన్ని మెరుగుపరుస్తుంది. కలిసి, మేము నిర్మాణం మరియు ఫర్నిషింగ్ సేవలను అందించడం ద్వారా భారతదేశం అంతటా గృహయజమానుల యొక్క విభిన్న అవసరాలను పరిష్కరించడంలో భాగంగా, ఇళ్లను కలల గృహాలుగా మారుస్తాము.”

## చైనాయే బడా దోస్త్.. భారత్‌కు అత్యధిక దిగుమతులు



**ముంబై– నవభూమి:** భారత్‌కు అత్యధికంగా విదేశాల నుంచి దిగుమతి అవుతున్న వస్తూత్పత్తుల్లో చైనాయే ఎక్కువగా ఉంటున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2024–25) ప్రథమార్ధం (ఏప్రిల్–సెప్టెంబర్)లో చైనా నుంచి భారత్‌కు జరిగిన దిగుమతుల విలువ ఏకంగా 56.29 బిలియన్ డాలర్లు. గత ఆర్థిక సంవత్సరం (2023–24) ఇదే వ్యవధితో పోల్చితే 11.5 శాతం అధికం. నాడు 50.48 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ మేరకు బుధవారం విడుదలైన కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి. చైనా తర్వాతి స్థానంలో రష్యా ఉన్నది. కాగా, 2013–14 నుంచి 2017–18 వరకు భారత్‌కు వాణిజ్య భాగస్వామిగా చైనానే అగ్రస్థానంలో ఉన్నది. 2020–21లోనూ ఇంతే. అంతకుముందు యూఏఈ టాప్‌లో ఉండేది. అయితే 2021–22 నుంచి 2023–24 వరకు అమెరికా ఉన్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మాత్రం మళ్లీ డ్రాగన్ దూసుకుపోతున్నది.


### స్వల్పంగా పెరిగిన ఎగుమతులు

గత నెల సెప్టెంబర్‌లో భారతీయ ఎగుమతులు స్వల్పంగా పెరిగాయి. నిరుడుతో పోల్చితే 0.5 శాతం పెరిగి 34.58 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇక దిగుమతులు 1.6 శాతం ఎగిసి 55.36 బిలియన్ డాలర్లకు చేరాయి. దీంతో వాణిజ్య లోటు 20.78 బిలియన్ డాలర్లుగా ఉన్నది. గత ఏడాది సెప్టెంబర్‌లో 54.49 బిలియన్ డాలర్ల దిగుమతులు జరిగాయి. ఏప్రిల్–జూన్‌లో వాణిజ్య లోటు 137.44 బిలియన్ డాలర్లు. ఈ ఏడాది ఏప్రిల్–సెప్టెంబర్‌లో భారత్ నుంచి ఎగుమతులు అత్యధికంగా జరిగిన టాప్–10 దేశాల్లో అమెరికా, యూఏఈ, నెదర్లాండ్స్, బ్రిటన్, చైనా, సింగపూర్, సౌదీ అరేబియా, బంగ్లాదేశ్, జర్మనీ, దక్షిణాఫ్రికా ఉన్నాయి.
ఈ ఏప్రిల్–సెప్టెంబర్‌లో భారత్‌కు దిగుమతులు అత్యధికంగా చేసిన టాప్–10 దేశాల్లో చైనా, రష్యా, యూఏఈ, అమెరికా, ఇరాక్, సౌదీ అరేబియా, ఇండోనేషియా, దక్షిణ కొరియా, స్విట్జర్లాండ్, సింగపూర్ ఉన్నాయి.
బంగారం దిగుమతులు ఈ సెప్టెంబర్‌లో 4.39 బిలియన్ డాలర్లకు పెరిగాయి. నిరుడు ఇదే నెల 4.11 బిలియన్ డాలర్లు. ఏప్రిల్–సెప్టెంబర్ మొత్తంగా 6.9 శాతం ఎగబాకి 27 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.
గత నెల చమురు దిగుమతులు 10.44 శాతం పడిపోయి 12.53 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఏప్రిల్–సెప్టెంబర్‌లో 88.91 బిలియన్ డాలర్లు.
సెప్టెంబర్‌లో దేశంలోకి వెండి దిగుమతులు 325.66 మిలియన్ డాలర్లు. కానీ ఏప్రిల్–సెప్టెంబర్‌లో చూసినైట్టైతే 2.29 బిలియన్ డాలర్లకు పెరిగాయి.

## బరోడా బిఎన్‌పి పారిబాస్ మ్యూచువల్ ఫండ్, బరోడా బిఎన్‌పి పరిబాస్ నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 ఇండెక్స్ ఫండ్ ఎన్ఎఫ్ఒను ప్రారంభించింది

**ముంబై– నవభూమి:** బరోడా బిఎన్‌పి పారిబాస్ మ్యూచువల్ ఫండ్, బరోడా బిఎన్‌పి పారిబాస్ నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 ఇండెక్స్ ఫండ్ యొక్క కొత్త ఫండ్ ఆఫర్ ని ప్రారంభించింది, ఇది 14 అక్టోబర్ 2024న సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభించబడింది మరియు 28 అక్టోబర్ 24న ముగుస్తుంది. తక్కువ–ధర ఈక్విటీ ఫండ్ పెట్టుబడిదారులకు సంభావ్య హై–గ్రోత్ మిడ్‌క్యాప్ స్టాక్‌లకు వైవిధ్యభరితమైన ఎక్స్పోజర్ ను దిస్తుంది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 ఇండెక్స్‌తో పోల్చితే, ఈ స్కీమ్ పెట్టుబడిదారులకు వివిధ రంగాలలో మరింత వైవిధ్యభరితమైన పోర్ట్‌ఫోలియోను అందిస్తూ, సెక్టార్ ఏకాగ్రత ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బరోడా బిఎన్‌పి పారిబాస్ నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 ఇండెక్స్ ఫండ్, నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 టోటల్ రిటర్న్ ఇండెక్స్ పనితీరును ట్రాక్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది, ఇందులో మిడ్‌క్యాప్ కంపెనీలు భవిష్యత్తులో లార్జ్ క్యాప్‌లుగా మారగలవు. ఈ ఫండ్‌లో పెట్టుబడి పెట్టడం ద్వారా, పెట్టుబడిదారులు క్యాపిటల్ గూడ్స్, కెమికల్స్, రియల్ ఎస్టేట్ మరియు టెక్స్‌టైల్స్ వంటి రంగాలకు ప్రాప్తిని పొందవచ్చు, ఇవి నిఫ్టీ 50 ఇండెక్స్‌లో తక్కువ ప్రాతినిధ్యం లేదా ఉనికిలో లేవు.ాధూ సూచికలు జం యాక్టివ్ రిపోర్ట్ ప్రకారం, గత 10 సంవత్సరాలలో 75% మిడ్/స్మాల్–క్యాప్ ఫండ్‌లు తమ బెంచ్‌మార్క్‌లను తక్కువగా ప్రదర్శించాయి. మా ఎన్ఎఫ్ఒ నిఫ్టీ మిడ్‌క్యాప్ పనితీరును ప్రతిబింబించే లక్ష్యంతో తక్కువ–ధర, నిష్క్రియ పెట్టుబడి పరిష్కారాన్ని అందిస్తుంది. 150 ఇండెక్స్, పేలవమైన పనితీరు ప్రమాదాన్ని తగ్గిస్తుంది మరియు వృద్ధికి మెరుగైన అవకాశాన్ని అందించాలని కోరుతోంది” అని బరోడా బిఎన్‌పి పారిబాస్ అసెట్ మేనేజ్‌మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సురేష్ సోని ఎన్ఎఫ్ఒ యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపారు. బరోడా బిఎన్‌పి పారిబాస్ నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 ఇండెక్స్ ఫండ్ బెంచ్‌మార్క్ ఇండెక్స్ యొక్క అత్యుత్తమ పనితీరు యొక్క ట్రాక్ రికార్డ్ నుండి చాలా ప్రయోజనాలను పొందుతుంది. ఏప్రిల్ 2005 నుండి నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 %TRI%లో పెట్టుబడి 18.7% %pa%1 యొక్క %CAGR% వద్ద దాదాపు 28 సార్లు1 గుణించబడుతుంది. “అంతర్లీనంగా ఉన్న కంపెనీల అంతర్గతంగా అధిక వృద్ధి రేటు, విస్తృత స్టాక్ మరియు సెక్టార్ ఎంపిక మరియు రీ–రేటింగ్ అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, లార్జ్ క్యాప్ ఇండెక్స్‌లతో పోలిస్తే నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 ఇండెక్స్ అధిక రాబడిని అందిస్తుందని మేము భావిస్తున్నాము. నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 %TRI% ఉందని మా పరిశోధనలో తేలింది. 10% లేదా అంతకంటే ఎక్కువ సమ్మేళన వార్షిక రాబడిని 94% ఉత్పత్తి చేస్తుంది, పెట్టుబడిదారులు ఏదైనా 10 సంవత్సరాల కాలంలో పెట్టుబడి పెట్టినప్పుడు, ప్రతికూల రాబడి యొక్క సున్నా సందర్భాలు ఉన్నాయి. 2సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ ప్రారంభించడానికి కూడా ఈ ఫండ్ ఒక సాధ్యమైన ఎంపిక. గత 15 సంవత్సరాలలో నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 %TRI%లో ?10,000 నెలవారీ %SIP%3 విలువ ఇప్పుడు ?1 కోటి కంటే ఎక్కువగా ఉంటుంది, ఇది సాధారణ పెట్టుబడి ద్వారా సంపదను సృష్టించే సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది. వైవిధ్యతను కోరుకునే పెట్టుబడిదారులు, అభివృద్ధి చెందుతున్న వృద్ధి రంగాలను ఎక్స్పోజర్ చేయడం మరియు దీర్ఘకాలిక సంపద ఉత్పత్తికి సంభావ్యత బరోడా బిఎన్‌పి పారిబాస్ నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 ఇండెక్స్ ఫండ్‌ను పరిగణించవచ్చు. సరసమైన ఖర్చుతో కూడుకున్న మరియు నిష్క్రియాత్మకంగా నిర్వహించబడే పెట్టుబడి వాహనంగా, ఈ ఫండ్ భారతదేశం యొక్క డైనమిక్ మిడ్‌క్యాప్ సెగ్మెంట్ యొక్క వృద్ధి సామర్థ్యాన్ని పొందేందుకు పెట్టుబడిదారులను అనుమతిస్తుంది.

## దీపావళి సందర్భంగా టయోటా నుంచి సరికొత్త ఆఫర్.. కస్టమర్ల కోసం..



**ముంబై– నవభూమి:** ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా దీపావళి సందర్భంగా కస్టమర్ల కోసం అదిరిపోయే ఆఫర్ ప్రకటించింది. ఈ కంపెనీ తన కాంపాక్ట్ %ాఖఎ% టయోటా అర్బన్ క్రూయిజర్ టేజర్ పరిమిత ఎడిషన్‌ను భారతదేశంలో ప్రవేశపెట్టింది. %ఖఅంశీతీ% ఈ కొత్త ఎడిషన్ అక్టోబర్ 31 వరకు మాత్రమే మార్కెట్లో అందుబాటులో ఉంటుందని తెలిపింది. ఇది అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ పనిచేసే గొప్ప %ాఖఎ% అని వెల్లడించింది. దీంతో క్రూయిజర్ టేజర్‌కు డిమాండ్ క్రమంగా పెరుగుతోంది. టయోటా టేజర్ కొత్త ఎడిషన్‌లో ఇంటీరియర్‌తో పాటు ఎక్స్టీరియర్‌లో కూడా కొత్త మార్పులు చేయబడ్డాయి. ఈ కొత్త మోడల్‌లో రూ.20,000 కంటే ఎక్కువ విలువైన టొయోటా యాక్సెసరీలను అందిస్తున్నారు. దీంతోపాటు టయోటా టేజర్ ఎక్సిటీయర్‌లో కూడా మార్పులు చేశారు. హెడ్‌ల్యాంప్, ఫ్రంట్ గ్రిల్, కారు సైడ్ మోల్డింగ్‌లు క్రోమ్‌తో అలంకరించబడ్డాయి. దీని సహాయంతో ఇది మరింత ప్రీమియంగా కనిపిస్తుంది. ఇది కాకుండా టేజర్ లోపలి భాగంలో డాక్ వైజర్‌లు, ఆల్ వెదర్ 3డీ మ్యాట్‌లు, డోర్ ల్యాంప్స్ అందించారు.

### లిమిటెడ్ఎడిషన్ ధర ఎంత?

ఇక దీని ధర గురించి మాట్లాడితే టయోటా టేజర్ లిమిటెడ్ ఎడిషన్ ఎక్స్ షోరూమ్ ధర రూ. 10.56 లక్షల నుంచి మొదలై రూ. 12.88 లక్షల వరకు ఉంటుంది. ఈ ఎడిషన్ 1.0 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజన్‌తో మాత్రమే అందుబాటులో ఉంది. ఈ ఇంజన్ 5 స్పీడ్ మాన్యువల్, 6 స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఎంపికతో లభిస్తుంది. టయోటా టేజర్‌లో అమర్చబడిన ఈ ఇంజన్ 100 హెచ్‌పీ శక్తిని అందిస్తుంది.
రెండు రకాలుగాఇది కాకుండా టయోటా టేజర్ మరో మోడల్ గురించి మాట్లాడినట్లయితే ఇది 1.2–లీటర్ పెట్రోల్ ఇంజన్‌తో వస్తుంది. ఈ ఇంజన్ 90 %ప్రజూ% శక్తిని కలిగి ఉంటుంది. ఇది ఇంజన్‌తో మ్యాన్యువల్, ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్‌లు రెండూ అందుబాటులో ఉన్నాయి. ఈ ఇంజన్ %జచీ+% పవర్డ్ వెర్షన్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో వస్తుంది. ఈ ఇంజన్ 78 %ప్రజూ% శక్తిని అందిస్తుంది. టేజర్ లిమిటెడ్ ఎడిషన్ టయోటా హైరైడర్ ఫెస్టివల్ ఎడిషన్‌ను పోలి ఉంటుంది. ఈ కొత్త ఎడిషన్ ఆధారంగా ఈ పండుగ సీజన్‌లో కంపెనీ తన అమ్మకాలను పెంచాలనుకుంటోంది.

## మళ్లీ పెరిగిన గోల్డ్ రేట్.. ఎంతంటే..



**హైదరాబాద్– నవభూమి:** మరికొద్ది రోజుల్లో కార్తీక మాసం ప్రారంభం అవబోతుంది. పూజలు, వ్రతాలతో మహిళలు బిజీగా ఉంటారు. దాంతోపాటు పెళ్లిళ్లు, శుభకార్యాలు కూడా ఉంటాయి. ఇంకేముంది బంగారం ధరలకు రెక్కలొస్తాయి. గత రెండు, మూడు రోజుల నుంచి తగ్గుతూ వస్తోన్న బంగారం ధర క్రమంగా పెరుగుతోంది. గురువారం తెలుగు రాష్ట్రాలు, దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. పదండి.

### పెంపు, తగ్గింపు ఇలా..

బంగారం స్వచ్ఛతను క్యారట్లలో లెక్కిస్తారు. క్యారెట్ విలువ పెరిగే కొద్దీ బంగారం స్వచ్ఛత పెరుగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లకు అనుగుణంగా బంగారం ధరల పెరుగుదల, తగ్గుదల ఉంటుంది. బంగారాన్ని భారత దేశం దిగుమతి చేసుకుంటుంది. దాంతో డాలర్ మారకపు విలువ ఆధారంగా బంగారం ధరలు ఉంటాయి.

### హైదరాబాద్‌లో ఇలా

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 72,200గా ఉంది. మేలిమి బంగారం ధర రూ.78,840గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.71,750 ఉండగా, మేలిమి బంగారం ధర రూ.75,875గా ఉంది. విశాఖపట్టణంలో ఆర్నమెంట్ బంగారం ధర రూ.71,400గా ఉండగా, మేలిమి బంగారం ధర రూ.77,600గా ఉంది. చెన్నైలో ఆర్నమెంట్ బంగారం ధర రూ.71,400గా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.94,531గా ఉంది. విజయవాడలో 93,600, విశాఖపట్టణంలో 94 వేలు, చెన్నైలో లక్ష 3 వేలుగా ఉంది.

## 10 నాణేల అంగీకరించడంపై తెలంగాణలో రాష్ట్రవ్యాప్త ప్రజా చైతన్య ప్రచారాన్ని నిర్వహిస్తున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్

**న్యూఢిల్లీ–నవభూమి:** భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, తెలంగాణలోని 33 జిల్లాల్లో విస్తరించిన తన 430 శాఖలు మరియు 542 బీసీల ద్వారా ?10 నాణేల స్వీకరణపై రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల పబ్లిక్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ (పిఎసి) నిర్వహించింది. ?10 నాణేల చట్టపరమైన చెల్లుబాటుకు సంబంధించి ఉన్న అపోహలను తగ్గించడం, ?10 నాణేలపై ఎక్కువ నమ్మకాన్ని, విశ్వాసాన్ని పెంపొందించడంలో సహాయపడే ఉద్దేశంతో పబ్లిక్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ రిజర్వు బ్యాంకు, హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం సహకారాన్ని అందించింది. ఈ క్యాంపెయిన్‌లో బ్యాంక్ మొత్తం రూ.10.96 లక్షల విలువైన ?10 నాణేలను పంపిణీ చేసింది/మార్పిడి చేసింది. ఈ కార్యక్రమాన్ని మొదటిగా తెలంగాణ రాష్ట్రంలో బ్యాంకు నిర్వహించింది. గత ఏడాది రూ.16.90 లక్షల విలువైన ?10 నాణేలు పంపిణీ చేయబడ్డాయి/మార్పిడి చేయబడ్డాయి. ప్రముఖ మార్కెట్ ప్రాంతాలు/ రైతు బజార్, స్థానిక మార్కెట్‌లలో పోస్టర్‌లు/బ్యానర్‌లు/కొలేటరల్‌లు/కరపత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా, ప్రజల అవగాహన కోసం ఈ క్యాంపెయిన్‌లో సమర్థవంతమైన బ్రాంచ్ డిజిటల్ లెడ్ స్క్రీన్‌లు మరియు ఏటీఎంలలోనూ నిర్వహించిన ప్రత్యక్ష ప్రదర్శనకు చక్కని స్పందన లభించింది. ఈ అవగాహన క్యాంపెయిన్ ద్వారా రిటైలర్లు/వ్యాపారులు/రోడ్డు రవాణా/పీఎం స్వనిధి లబ్ధిదారులు/చిరు వ్యాపారులు/కిరాణా దుకాణాలు మొదలైన వివిధ రకాల వినియోగదారులు ప్రయోజనాన్ని పొందారు. ముఖ్యంగా చిన్న పట్టణాలు మరియు నగరాల్లో ముఖ్యమైన అవసరానికి అనుగుణంగా వారు తమ లావాదేవీల కోసం చిన్న మార్పును చేసుకున్నారు. శాఖల ద్వారా క్లస్టర్ హెడ్స్ సమక్షంలో నాణేలను పంపిణీ చేశారు.



## మహారాష్ట్ర, జార్కండ్‌లలో ఆమ్ ఆద్మీ పార్టీ పోటీ చేస్తుందా..





**న్యూఢిల్లీ– నవభూమి::** దేశ రాజధాని ఢిల్లీతోపాటు, పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ విస్తరణ ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న అన్ని రాష్ట్రాల్లో బరిలో నిలిచి అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. ఇటీవల జమ్మూ కశ్మీర్, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ఆప్, హరియాణాలో ఖాతా తెరవలేకపోయింది. జమ్మూ కశ్మీర్‌లో ఒక స్థానాన్ని కైవసం చేసుకుంది. అయితే రానున్న కొద్ది రోజుల్లో మహారాష్ట్ర, జార్కండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆప్ ఈ రాష్ట్రాల ఎన్నికల్లో పోటీ చేస్తుందా? 'ఇండియా'కే మద్దతు..విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. జార్కండ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పోటీ చేసే అవకాశం లేదు. రాజకీయ శూన్యత లేని రాష్ట్రాల్లో రెండు, మూడు సీట్ల కోసం ఇతర పార్టీలతో చర్చలు జరపడం వ్యర్థమని పార్టీ సీనియర్ నేతలు భావిస్తున్నారు. మహారాష్ట్రలో ఆప్ క్యాడర్ విస్తరించాలని అనుకుంటోంది. అయితే ఇందుకు కేజ్రీవాల్ సహా పార్టీ అధిష్ఠానం ఆసక్తి చూపట్లేదు. బదులుగా మహారాష్ట్రలో ఇండియా కూటమి పార్టీలకు మద్దతు తెలపాలని భావిస్తోంది. కాంగ్రెస్, బీజేపీ ముఖాముఖిగా సాగే ఎన్నికల్లో ఆప్ బరిలో నిలిస్తే.. కాంగ్రెస్సే ఎక్కువగా నష్టపోతోంది. పలు రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే విషయం స్పష్టమైంది.

## వదలని వరుణుడు.. మెట్రో ప్రయాణానికి అంతరాయం



**బెంగళూరు – నవభూమి:** తుఫాను ప్రభావం రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. తీరప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా బెంగళూరు శివారు జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా వాన కురుస్తోంది. ప్రత్యేకించి నగరంలో రెండోరోజు బుధవారం లక్షలాదిమందిని ఇబ్బంది కలిగించినట్టయ్యింది. సోమవారం రాత్రి ఆరంభమైన వాన మంగళవారం రాత్రి దాకా కొనసాగింది. ఒకటి రెండు గంటలపాటు విరామం ఇచ్చినట్టు అనిపించినా మరోసారి బుధవారం కూడా ఇదే పరిస్థితి నెలకొంది. యలహంక పరిధిలోని కేంద్రీయ విహార అపార్ట్‌మెంట్‌లో ఇటీవలే వరద నీరు చేరి తీవ్ర సమస్య ఏర్పడిన విషయం తెలిసిందే. మరోసారి యలహంక చెరువుకు నీరు పోటెత్తడంతో కేంద్రీయ విహార్ అపార్ట్‌మెంట్‌కు బుధవారం కూడా భారీగా నీరు వచ్చింది.
కాలిఫోర్నియా లే అవుట్ పూర్తిగా జలమయమైంది. ప్రముఖ ఎంఎన్‌సీ, ఐటీ కంపెనీలు ఉండే మాన్యతాటెక్‌పార్క్ రోడ్డు నదులను తలపించాయి. ద్విచక్రవాహనాలలో వెళ్లే పరిస్థితి లేకపోవడం, కార్లు కూడా సగం మునిగిపోయేలా మారింది. రోడ్లపై ముందుకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ఐటీ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోంను ప్రకటించారు. రోడ్లపై నీరు నిల్వ ఉండడంతో సమస్య ఏర్పడింది. మాన్యతాటెక్ పార్క్ ప్రాంతం జలపాతంలా మారిందనే ట్రోల్స్ దేశ విదేశాలలో హల్‌చల్ చేశాయి. ఇదే ప్రాంతంలో భారీ భవన నిర్మాణాలకు సంబంధించి 30 అడుగుల మేర తవ్వకాలు జరిపిన చోట మట్టి కుంచించుకుపోయింది.
చూస్తుండగానే ప్రహరీ కూలిపోయింది. కేఆర్‌పురపరిధిలోని సాయి లే అవుట్ ప్రజల కష్టాలు మరింత అధికమయ్యాయి. నగరంలో వర్షం కురిస్తే చాలు లోతట్టు ప్రాంతమైన సాయి లే అవుట్‌కు నీరు చేరేది. మూడు రోజులుగా వాన కురుస్తుండడంతో ప్రజలు ఇళ్లలో ఉండలేక, బయటకు రాలేక ఇబ్బంది పడుతున్నారు. నగరంలో రెండోరోజు ట్రాఫిక్ తీవ్ర ఇబ్బంది కలిగించింది. 142 ఇళ్లలోకి నీరు చేరగా 39 చెట్లు నేలకూలాయి.మెట్రో ట్రాక్‌పై విరిగిన చెట్టు: ఇందిరానగర్‌కు అనుబంధంగా ఉండే స్వామి వివేకానంద మెట్రోస్టేషన్ సమీపంలో చెట్టుకొమ్మలు ట్రాక్‌పై విరిగిపడ్డంతో మెట్రో సంచారానికి బ్రేక్ పెట్టారు. విద్యుత్ సరఫరాను పూర్తిగా ఆపేశారు. కొమ్మలు తొలగించే ప్రక్రియ చేపట్టారు. కొన్ని గంటల తర్వాత పునరుద్ధరించి మెట్రో సంచారం సాగింది.

## ఇంకా నీటిలోనే చెన్నై నగరం...




**న్యూఢిల్లీ-నవభూమి:** ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో రెండు రోజులుగా కురిసిన భారీవర్షాలకు రాజధాని నగరం చెన్నై ఇంకా నీటిలోనే నానుతోంది. రెండు రోజుల వర్షానికి నగరంలో 539 ప్రాంతాల్లో వరద నీరు నిలువగా, ఇందులో 436 ప్రాంతాల్లో జీసీసీ సిబ్బంది తొలగించారు. మరో 103 ప్రాంతాల్లో 900 మోటార్ల ద్వారా వరద నీటి తొలగింపు పనులు వేగవంతం చేశారు. భారీవర్షంతో స్తంభించిన జనజీవనం బుధవారం వర్షం కురవకపోవడంతో యధాస్థితికి చేరుకుంది. మంగళవారం రాత్రి నుంచి నగరంలో పలు ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు మాత్రమే పడ్డాయి. కీల్పాక్కం అళగప్ప రోడ్డు, నాయర్ జంక్షన్, పురుషవాక్కం కెథడ్రల్ రోడ్డు, మిల్లర్స్ రోడ్డు, కున్నూరు హైవే, శివగామి రోడ్డు, చూలైమేడు పెరియార్ పాద్రై, టి.నగర్ పనగల్ పార్క్, వాణిమహల్ జంక్షన్, మేట్టుపాళయం కాలియమ్మన్ ఆలయ వీధి, ఓఎంఆర్ రోడ్డు, ఎస్పార్పీ టూల్స్, ఎంజీఆర్ రోడ్డు, కందన్‌చావిడి తదితర ప్రాంతాల్లో నిలిచిన వరద నీటిలో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సబ్‌వేలలో చేరిన వర్షపు నీటిని తొలగిస్తున్న నేపథ్యంలో, సీబీ రోడ్డు, గణేశ్‌పురం, రంగరాజపురం ఎమ్మార్టీఎస్ సబ్ వేలలో బుధవారం కార్పొరేషన్ సిబ్బంది నీటిని తొలగిస్తున్నారు. వరద ముంపు గురైన పటాలం ఆంజనేయ స్వామి వీధి, చూలై, పెరియమేడు, షోలింగనల్లూర్ తదితర ప్రాంతాల్లో సహాయ పనులను కూడా వేగవంతం చేశారు. మైలాపూర్ శివస్వామి రోడ్డు నుంచి రాయపేట హైరోడ్డు వరకు చెరువును తలపించేలా వరద నీరు నిలిచిపోవడంతో వాహనచోదకులు పాట్లు పడుతున్నారు. అదే విధంగా మైలాపూర్ నాలుగు మాడవీధులు, పరిసర ప్రాంతాల్లో కూడా చేరిన వరద నీటిని తొలగిస్తున్నారు.

## కుమరిలో 'అల'జడి.., ఇళ్లలోకి చొరబడిన సముద్ర జలాలు

**చెన్నై-నవభూమి:** కన్నియాకుమారి జిల్లాలో మంగళవారం రాత్రి సముద్రతీర ప్రాంతాల్లో రాక్షస అలలు ఎగసిపడ్డాయి. పది నుండి 15 అడుగుల ఎత్తున అలలు దూసుకురావటంతో తీర ప్రాంతాల్లోని నివాసాల్లో సముద్రపు నీరు వరదలా ప్రవేశించింది. పలువురు తమ ఇళ్లలోకి సముద్రపు నీరు రాకుండా ఇసుక బస్తాలు పేర్చి రాత్రంతా జాగారం చేశారు. రాజమంగళం సమీపం ఆళిక్కాల్, పిళ్లైతోప్పు ప్రాంతాల్లో మంగళవారం అర్ధరాత్రి నుండి బుదవారం వేకువజాము వరకు అలలు జనావాస ప్రాంతాల వైపు ఎగసిపడ్డాయి. ఈ ప్రాంతాల్లో సుమారు 150కి పైగా ఇళ్లలోకి సముద్ర జలాలు చొరబడ్డాయి.దీంతో ఆ ఇళ్లలో నివసిస్తున్నవారిని రెవెన్యూ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పలువురు తమ ఇళ్ల మిద్దెలపై పడుకున్నారు. జాలర్ల కుప్పాలలోనూ ఇదే పరిస్థితి కొనసాగింది. ఇదే విధంగా తేంగాయ్‌పట్టినం, ఇరవిబుధన్ తురై, వళ్లవిలై, పూత్తురై, తూత్తురై ప్రాంతాల్లోనూ అలలు 15 అడుగుల ఎత్తున ఎగసిపడ్డాయి. ఆ ప్రాంతాల్లోని ఇళ్లన్నీ కోతకు గురయ్యాయి.

## భర్త, కుటుంబ శ్రేయస్సు కోరుతూ.. కర్వా చౌత్ గురించి కొన్ని ఆసక్తికర విషయాలు



**న్యూఢిల్లీ– నవభూమి:** పండగ ఏదైనా.. మన సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబిస్తాయి. ఇంటిల్లిపాదీ, బంధువులతో కలిసి జరుపుకునే పండుగలు కొన్నైతే, ఆడవారు మాత్రమే జరుపుకే పండుగలు మరికొన్ని. వాటిల్లో శ్రావణమాసం, కార్తీకమాసాలతోపాటు కర్వా చౌత్ (%ఖుతీఖు జఖ్ఘుబీస్త్ర%) కూడా ఒకటి. కార్తీకం, శ్రావణ మాసాల్లో మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకుంటుంటారు. ఆయా మాసాల్లో ప్రత్యేక పూజలు, వ్రతాలు, ఉపవాస దీక్షలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇక కర్వా చౌత్ కూడా అంతే.. పార్వతీ దేవిని భక్తి శ్రద్ధలతో పూజించి, నిష్టతో ఉపవాసం చేస్తారు. ఉత్తరాది మహిళలు ఈ పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటారు. మరో రెండు రోజుల్లో కర్వాచౌత్ వస్తున్న నేపథ్యంలో కొన్ని ఆసక్తికర విషయాలు మీ కోసం..
కర్వా చౌత్.. ఈ పండుగను ఉత్తర భారతీయులు ఎక్కువగా జరుపుకుంటుంటారు. ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, పంజాబ్, జమ్మూ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కర్వా చౌత్ ఉపవాసం సాంప్రదాయకరంగా జరుపుకుంటారు. పౌర్ణమి తర్వాత నాలుగో రోజు ఈ పండుగ వస్తుంది. ఆరోజున జీవిత భాగస్వామి, కుటుంబ క్షేమాన్ని కోరుతూ మహిళలు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకూ ఉపవాసం ఉంటారు. అమ్మవారికి నిష్టగా పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం చంద్రుడి దర్శనం చేసుకుంటారు.
జల్లెడలో ముందుగా చంద్రుడిని చూసి ఆ తర్వాత భర్త ముఖాన్ని చూస్తారు. భర్త ఆశీర్వాదాల అనంతరం ఉపవాస దీక్షను విరమిస్తారు. పెళ్లికాని యువతులు కూడా ఉపవాస దీక్ష చేస్తారు. మంచి భర్త రావాలని కోరుకుంటూ పార్వతీ దేవిని పూజిస్తారు. అనంతరం కుటుంబసభ్యులు, సన్నిహితులతో కలిసి విందులో పాల్గొంటారు.

**విభిన్న నేపథ్యాలు..**

ఇక ఈ పండుగకు విభిన్న నేపథ్యాలు ఉన్నాయి. అప్పట్లో రాజ్‌పుత్ పురుషులు తమ భార్య, పిల్లల్ని వదిలేసి తరచూ యుద్ధానికి వెళ్లేవారు. దీంతో తమ భర్తలు క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని కోరుకుంటూ మహిళలు భక్తితో ఉపవాస దీక్ష చేసేవారు. వారికోసం ప్రత్యేకమైన వంటకాలు సిద్ధం చేసి.. సాయంత్రం భర్త కోసం వేచి చూస్తుండేవారు. అప్పటి నుంచే ఈ కర్వాచౌత్ పండుగ ప్రాశస్త్యం పొందిందని చెబుతుంటారు.
వాయువ్య ప్రాంతంలో ఈ పండుగను మరో విధంగా చేసుకుంటారు. శరదృతువులో పంట చేతికి రాగానే ఈ పండుగను జరుపుకుంటారు. గోధుమలను నిల్వ ఉంచే పెద్ద మట్టి కుండలను 'కర్వాస్' అని పిలుస్తారు. ఆ రోజున పెద్ద పెద్ద మట్టి కుండల్లో గోధుమలను నింపి శివపార్వతులకు సమర్పిస్తారు. అదేవిధంగా మహిళలు తమ బంధువుల్ని, స్నేహితుల్ని కలిసి బహుతులు ఇచ్చిపుచ్చుకుంటుంటారు.

**ఎరుపు, నారింజ దుస్తుల్లో..**

ఇక కర్వా చౌత్ రోజున మహిళలు పెళ్లి కూతుళ్లలా ముస్తాబవుతారు. కొందరు పెళ్లి నాటి దుస్తులు, నగలు ధరిస్తే.. మరికొందరులెహంగా, చీర వంటి కొత్త బట్టలతో సంప్రదాయబద్ధంగా రెడీ అవుతారు. ఆ రోజున ఎక్కువగా ఎరుపు, నారింజ రంగు దుస్తులనే ధరిస్తారు. చేతి నిండా గాజులు, నుదుటన కుంకుమతో అందంగా ముస్తాబై అమ్మవారిని కొలుస్తారు. కర్వా చౌత్ పండుగ భార్యా భర్తల మధ్య బంధాన్ని దృఢం చేస్తుందని నమ్ముతారు.

**కోడలి కోసం అత్తగారి ప్రత్యేక వంటకం..**

కర్వా చౌత్ రోజున అత్తగారు కోడలికి ప్రత్యేక వంటకం తయారు చేస్తారు. దాన్ని సంప్రదాయ 'సర్గి' (థాలి) అంటారు. ఉపవాసం ఉండే కోడలికి అత్తగారు 'సర్గి'ని చేసి అందించడం ఆనవాయితీ. మన దగ్గర అట్లతద్దిలో మాదిరిగానే కర్వాచౌత్ రోజున ఉపవాస దీక్ష తీసుకోబోయే కొన్ని గంటల ముందు 'సర్గి'ని ఆహారంగా తీసుకుంటారు. ఈ థాలిలో స్వీట్లు, పండ్లు, పాలు, పెరుగు, డ్రైఫ్రూట్స్ వంటి ప్రత్యేక పదార్థాలు ఉంటాయి. అత్తగారి ఆశీర్వాదంతో కోడళ్లు సూర్యోదయానికి ముందే దీన్ని తీసుకుంటారు.

## తదుపరి భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా..



**న్యూఢిల్లీ– నవభూమి:**సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం నవంబర్ 10తో ముగియనుంది. దాంతో తన తరువాత సీజేఐ గా జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరును ఆయన కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. సుప్రీంకోర్టులో చంద్రచూడ్ తర్వాత సీనియర్ జడ్జిగా ఖన్నా ఉన్నారు. జస్టిస్ చంద్రచూడ్ సిఫార్సులను కేంద్రం ఆమోదిస్తే 51వ భారత ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా నియమితులు కానున్నారు. నియమితులైతే 2025 మే 13 వరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవిలో ఉంటారు. 2019లో ఢిల్లీ హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఖన్నా పదోన్నతి పొందారు.నిబంధనల ప్రకారం జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రతిపాదనను కేంద్ర న్యాయశాఖ పరిశీలించి ప్రధానమంత్రికి పంపిస్తుంది. ప్రధాని మోదీ ఆమోదం తరువాత రాష్ట్రపతి వద్దకు వెళుతుంది. రాష్ట్రపతి ఆమోదముద్రతో తదుపరి ప్రధాన న్యాయమూర్తి ఎంపిక ఖరారవుతుంది. 2022 నవంబర్ 9వ తేదీన ఛీఫ్ జస్టిస్‌గా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ డీవై చంద్రచూడ్ ఎక్కువకాలం ఈ పదవిలో ఉన్నారు. సంప్రదాయం ప్రకారం సీజేఐ తన తర్వాత ఆ పదవిని చేపట్టేందుకు అత్యంత సీనియర్ న్యాయమూర్తి పేరును సిఫార్సు చేస్తారు. ఆ లెక్కన జస్టిస్ డివై చంద్రచూడ్ తర్వాత జస్టిస్ ఖన్నా అత్యంత సీనియర్‌గా ఉన్నారు.
జస్టిస్ సంజీవ్ ఖన్నా నేపథ్యం..జస్టిస్ సంజీవ్ ఖన్నా బార్ కౌన్సిల్ ఆఫ్ ఢిల్లీలో న్యాయవాదిగా 1983లో పేరు నమోదు చేసుకున్నారు. తీస్ హజారీ కోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారు. ఆ తరువాత ఢిల్లీ హైకోర్టులో న్యాయవాదిగా కొనసాగారు. 2004లో ఇన్‌కంటాక్స్ శాఖకు సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. ఢిల్లీ హైకోర్టులో ఎమికస్ క్యూరీగా, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలు అందించారు. ఆ తరువాత 2005లో ఢిల్లీ హైకోర్టు అడిషనల్ జడ్జిగా, 2006లో శాశ్వత న్యాయమూర్తిగా నియామితులయ్యారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ఢిల్లీ జ్యుడీషియల్ అకాడమీ ఛైర్మన్‌గా, ఢిల్లీ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ ఇన్‌ఛార్జిగా కొనసాగారు.2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఏ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందించకుండానే సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. ఎలక్టోరల్ బాండ్స్, ఆర్టికల్ 370 తొలగింపు, సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్ సంబంధిత కేసుల్లో జస్టిస్ సంజీవ్ ఖన్నా పాత్ర కీలకమైంది. కాగా నవంబరు 11న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీ విరమణ చేయనున్నారు. ఆ మరుసటిరోజు అంటే నవంబరు 12న జస్టిస్ ఖన్నా సీజేఐగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఆరు నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ చంద్రచూడ్ 2022 నవంబరు 9న జస్టిస్ యూయూ లలిత్ స్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల కాలంలో రెండేళ్ల పాటు సీజేగా ఉన్నది చంద్రచూడ్ మాత్రమే. అంతేకాదు, జస్టిస్ చంద్రచూడ్ తండ్రి జస్టిస్ విశ్వనాథ్ చంద్రచూడ్ సుప్రీంకోర్టు 16 ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. అత్యధికాలం సీజేఐగా పనిచేసింది కూడా ఆయనే. ఏకంగా 7 సంవత్సరాల 139 రోజుల పాటు పదవీలో కొనసాగారు.

## సుప్రీంకోర్టులో న్యాయదేవత కొత్త విగ్రహం!



**న్యూఢిల్లీ– నవభూమి:** సుప్రీంకోర్టులో కొన్ని మార్పులతో కొత్త న్యాయదేవత (లేడీ ఆఫ్ జస్టిస్) విగ్రహం దర్శనమిచ్చింది. చట్టం గుడ్డిది కాదన్న సందేశా న్నిచ్చేలా న్యాయదేవత కళ్లకు కట్టి ఉండే నల్ల రిబ్బన్‌ను తొలగించడంతో పాటు అన్యాయాన్ని శిక్షించడంలో ప్రతీకగా నిలిచే చేతిలోని ఖడ్గం స్థానంలో రాజ్యాంగాన్ని కొత్త విగ్రహంలో చేర్చారు. న్యాయదేవత మరో చేతిలా కనిపించే త్రాసును అలాగే ఉంచారు. సుప్రీంకోర్టులోని న్యాయమూర్తుల గ్రంథాలయంలో ఈ కొత్త విగ్రహం కనిపించింది. ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ చంద్రచూడ్ ఆదేశాల మేరకు న్యాయదేవత విగ్రహంలో మార్పులు చేసినట్లు సమాచారం. బ్రిటిష్ వలసవాద చట్టాలకు స్వస్తి పలుకుతూ కొత్త చట్టాలను అమల్లోకి తెచ్చిన నేపథ్యంలో న్యాయ దేవత విగ్రహంలోనూ మార్పులు చేయాలని గతంలోనే జస్టిస్ చంద్రచూడ్ సూచించారు. 'న్యాయదేవత కళ్లకు గంతలు అవసరం లేదు. చట్టం ఎప్పుడు గుడ్డిది కాదు. అది అందరినీ సమానంగా చూస్తుంది. కత్తి హింసకు ప్రతీకగా కనిపిస్తోంది. కానీ న్యాయస్థానాలు రాజ్యాంగ చట్టాల మేరకు న్యాయాన్ని అందజేస్తాయి' అని అన్నారు.

## వన్ డైరెక్షన్ బ్యాండ్ సింగర్ లియామ్ పెయిన్ మృతి




**లండన్– నవభూమి:**పాప్ బ్యాండ్ వన్ డైరెక్షన్‌కు చెందిన మేటి సింగర్ లియామ్ పెయిన్(మృతిచెందాడు. అర్జెంటీనాలోని బ్యూనస్ ఏరిస్‌లో ఓ హోటల్‌లో అతను ప్రాణాలు కోల్పోయాడు. 31 ఏళ్ల పెయిన్ మేటి సింగర్.. సాంగ్ రైటర్. హోటల్‌లోని మూడవ అంతస్తు నుంచి అతను కిందపడినట్లు చెబుతున్నారు. వన్ డైరెక్షన్ సింగర్ లియామ్ మృతితో.. లక్షల సంఖ్యలోని అతని ఫ్యాన్స్ కన్నీరుమున్నీరవుతున్నారు. మ్యూజిక్ హిస్టరీలోనే వన్ డైరెక్షన్ బ్యాండ్‌కు అతిపెద్ద పాప్ గ్రూప్‌గా పేరున్నది. ఇప్పటి వరకు ఆ బ్యాండ్ 7 కోట్ల రికార్డులు అమ్మింది. ఇంకా ఆ ట్రూప్ ఎక్కడికి వెళ్లినా.. స్టేడియంలో ఫుల్ అయ్యేవి. వన్ డైరెక్షన్ బ్యాండ్‌లో లియామ్ పాత్ర కీలకమైంది. అతను గిటార్ కూడా వాయించేవాడు. 2010లో ఆ గ్రూప్ ఏర్పడింది. 2016లో ఆ గ్రూపు నుంచి పెయిన్ వేరయ్యాడు. ఆ తర్వాత అతను పాడిన ఎన్నో సింగిల్స్ కూడా హిట్ అయ్యాయి. హిస్టరీ, స్టీల్ మై గర్ల్, స్టోరీ ఆఫ్ మై లైఫ్ లాంటి పాటను అతనే రాశాడు.

## మనిషి కండ్లను చూసి.. అతనికున్న వ్యాధులను నిర్ధారించవచ్చు!



**వాషింగ్టన్– నవభూమి:** మనిషి కండ్లను చూసి అతనికున్న వ్యాధులను నిర్ధారించవచ్చంటున్నారు అమెరికాకు చెందిన పలు యూనివర్సిటీల పరిశోధకులు. వివిధ రకాల వ్యాధుల ప్రాథమిక దశను కంటి చూపులోనే తెలుసుకోవచ్చని చెప్తున్నారు. మధుమేహం, గుండె జబ్బులు, కిడ్నీ వైఫల్యం, రక్తహీనత, అల్జీమర్స్ వంటి వ్యాధులు సంబంధించిన ఆధారాలు కంటి స్కాన్ ద్వారా కనుగొనవచ్చని పేర్కొంటున్నారు.కంటిలో జరిగే సూక్ష్మమైన మార్పులను బట్టి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకోవచ్చని తెలిపారు. ఆ సూక్ష్మమైన మార్పులను గుర్తించే అధునాతన ఆప్తాల్మోస్కోప్‌ను (కనుపాప లోపలి భాగాన్ని పరిశీలించే పరికరం) అభివృద్ధి చేసేందుకు పరిశోధకులు ప్రయత్నిస్తున్నారు.దీనిని రూపొందించేందుకు పరిశోధకులు 2000 సంవత్సరం నుంచి ప్రయత్నిస్తున్నారు.ఆప్తాల్మోస్కోప్ కంటి వెనుకభాగాన్ని పరిశీలించగలదు. ఆ భాగంలోని ఎర్ర రక్త కణాల కదలికలను వీరు ఆ పరికరం సాయంతో చూడగలిగారు. డయబెటిస్, హైపర్‌టెన్షన్‌కు సంబంధించిన బయోమార్కర్లను వీరు కంటి రక్తనాళాల్లో గుర్తించగలిగారు. మరోవైపు నార్త్‌వెస్టర్న్, మౌంట్ సీనాయి, స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీల పరిశోధకులు ఆప్తాల్మోస్కోపిక్ పరిజ్ఞానంతో కంటిలోని వివిధ భాగాలపై పరిశోధన సాగిస్తున్నారు. ఈ పరిజ్ఞానంతో వారు సికిల్‌సెల్ అనీమియాను గుర్తించగలిగారు.

## నిజ్జర్ కేసు దర్యాప్తులో భారత్ సహకరించాలి




**న్యూఢిల్లీ– నవభూమి:** కెనడాలో చోటుచేసుకున్న హింసాత్మక నేరాలతో భారత అధికారులకు సంబంధం ఉందన్న ఆరోపణలపై అమెరికా, యూకే, ఆస్ట్రేలియా స్పందించాయి. ఇరు దేశాల మధ్య సాగుతున్న దౌత్య వివాదం నేపథ్యంలో కెనడాకు మద్దతుగా నిలిచాయి. నిజ్జర్ హత్య కేసు దర్యాప్తులో తమకు సహకరించాలని కెనడా కోరుతోందని, కానీ భారత్ ఆ మార్గాన్ని ఎంచుకోలేదని అమెరికా విదేశాంగ ప్రతినిధి మాథ్యూ ముల్లర్ మంగళవారం వ్యాఖ్యానించారు. 'ఇంతకుముందు చెప్పినట్లుగా ఈ ఆరోపణలు అత్యంత తీవ్రమైనవి. ఈ అంశాన్ని భారత్ సీరియస్‌గా పరిగణించి దర్యాప్తులో కెనడాకు సహకరించాలి. అయితే వారు భిన్నమైన మార్గాన్ని ఎంచుకొన్నారు' అని పేర్కొన్నారు. కాగా, కెనడా ప్రధాని ట్రూడో సోమవారం సాయంత్రం యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. 'భారత్‌పై కెనడా ఆరోపణలకు సంబంధించిన పరిణామాలపై వారిద్దరూ చర్చించారు. చట్టబద్ధమైన పాలన ప్రాధాన్యాన్ని అంగీకరించారు. దర్యాప్తులో సమాచారం ఇచ్చి పుచ్చుకోవాలని నిర్ణయించారు' అని యూకే ప్రధాని కార్యాలయం తెలిపింది. మరోవైపు న్యూజిలాండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి విన్‌స్టన్ పీటర్స్ కూడా కెనడాకు మద్దతు పలికారు. ఒట్టావా లేవనెత్తిన ఆరోపణలు నిజమని తేలితే పరిస్థితి చాలా ఆందోళనకరంగా మారుతుందని హెచ్చరించారు. భారత్, కెనడా దౌత్య వివాదంపై స్పందించడానికి ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ నిరాకరించారు. కెనడా ప్రధానితో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. అయితే, ఆస్ట్రేలియా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫారిన్ ఎఫైర్స్ అండ్ ట్రేడ్ అధికార ప్రతినిధి మాట్లాడుతూ, అన్ని దేశాల సార్వభౌమాధికారాన్ని, చట్టబద్ధమైన పాలనను గౌరవించాలన్నదే తమ విధానమని స్పష్టం చేశారు. కాగా, కెనడాలో ఖలిస్థానీ మద్దతుదారులపై దాడుల వెనుక కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పాటు రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్(రా) సీనియర్ అధికారి పాత్ర ఉందని ఆ దేశ అధికారులు ఆరోపించారని పేర్కొంటూ 'వాషింగ్టన్ పోస్టు' తాజాగా ఒక కథనాన్ని ప్రచురించింది. కెనడాలోని భారత దౌత్యవేత్తల మధ్య జరిగిన సంభాషణలు, మెసేజ్‌ల్లో ఈ విషయాన్ని గుర్తించినట్లు వారు భారత ప్రభుత్వానికి సమాచారం అందించారని తెలిపింది. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్‌తో కెనడా భద్రత, విదేశాంగ శాఖ ఉన్నతాధికారులు ఈ నెల 12న సింగపూర్‌లో భేటీ అయ్యారని, ఈ సందర్భంగా నిజ్జర్ హత్య కేసుతో పాటు తమ దేశంలో దాడులకు సంబంధించిన ఆధారాలను అందించారని పేర్కొంది. ఈ కథనంపై భారత విదేశాంగ శాఖ గానీ, కేంద్ర హోంశాఖ గానీ స్పందించలేదు.

**తీవ్రంగా పరిగణిస్తున్నాం: భారత్**

అమెరికా పౌరుడు గురుపత్వంత్ సింగ్ పన్నూన్ హత్యకు కుట్ర పన్నారన్న ఆరోపణలను తీవ్రంగా పరిగణిస్తున్నామని భారత్ ప్రకటించింది. ఈ అంశంపై చర్చించడానికి భారత్ నియమించిన దర్యాప్తు అధికారుల బృందం అమెరికా న్యాయశాఖ, విదేశాంగ శాఖ అధికారులతో మంగళవారం వాషింగ్టన్‌లో సమావేశమైంది. గత కొన్ని నెలలుగా తాము భారత ప్రభుత్వంతో ఈ అంశంపై చర్చలు జరుపుతున్నామని, దానికి కొనసాగింపుగా ఇప్పుడు మరోసారి భేటీ అయినట్లు అమెరికా విదేశాంగ ప్రతినిధి మాథ్యూ ముల్లర్ చెప్పారు. అభియోగాల్లో పేర్కొన్న ఆరోపణలు తమ ప్రభుత్వ కార్యకలాపాలను ప్రతిబింబించవని భారత్ స్పష్టం చేసిందని వివరించారు.

# తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న సినీనటి రాశి



సినీ,టీవీ నటి రాశి కుటుంబ సభ్యు లతో కలసి గురువారం తిరుమలలోని శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం విఐపీ విరామ సమయంలో భర్త, ప్రముఖ దర్శకుడు శ్రీ మునితో కలిసి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొన్నారు .దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు దంపతులకు వేదశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా ప్రాంతానికి చెందిన రాశి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ సినిమాల్లో నటించింది. కొన్ని హిందీ సినిమాల్లోనూ, తెలుగు టీవీ సీరియల్‌లోనూ ఆమె నటించింది.1989 లో వచ్చిన 'మమతల కోవెల' సినిమాలో బాల నటిగా చిత్రసీమలో అడుగు పెట్టిన రాశి 1997లో జగపతి బాబు 'శుభాకాంక్షలు' సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత గోకులంలో సీత, పెళ్లి పందిరి, సుప్రభాతం, గిల్లి కజ్జాలు, స్నేహితులు తదితర హిట్ సినిమాల్లో కథానాయికగా నటించింది.

నవచిత్ర





మృణాల్

## చిలిపిగా మృణాల్ గ్లామర్ మెరుపులు..

టాలీవుడ్

అందాల తార మృణాల్ ఠాకూర్ ఎలాంటి డ్రెస్ వేసినా కూడా ఆ డ్రెస్సుకే అందం వస్తుంది. ఆ తరహాలో అమ్మడు స్టిల్స్ ఇస్తుంటుంది. ఇక ఇటీవల విడుదల చేసిన ఫోటోషూట్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తన కాఫీ టైమ్ గురించి చెబుతూ ఒక క్యాప్షన్ కూడా ఇచ్చింది. ఈ ఫోటోలు నెటిజన్లని ఆకట్టుకుంటున్నాయి. తన శైలి, హావభావాలు, నవ్వు, బాడీ లాంగ్వేజ్ తో కట్టిపడేస్తున్న మృణాల్ ఠాకూర్, ఫోటోషూట్‌లో చక్కగా మెరిసిపోతోంది. పుష్ప-2 ఓపెనింగ్స్ సంగతేంటి? ఈ ఫొటోలో మృణాల్ ఠాకూర్ తాను చదివే పుస్తకాన్ని చేతిలో పట్టుకొని, అందమైన జ్యువెలరీని ధరించి కనిపిస్తోంది. గౌరీ అండ్ నైనిక డిజైన్ చేసిన డ్రెస్ ఆమె అందాన్ని మరింతగా హైలైట్ చేస్తోంది. అంతేకాకుండా, ఈ ఫోటోషూట్‌లో ఆమె చేతిలో టీ కప్పుతో ఉన్న పోజ్ కూడా కాఫీ బ్రేక్ యొక్క సింప్లిసిటీని ప్రతిబింబిస్తోంది. మేకప్ ఆర్టిస్ట్ మిస్ బ్లెండర్ మరియు హెయిర్ స్టైలిస్ట్ దీపాలీ దీటా ఈ లుక్‌లో ఆమెను మరింత అందంగా తీర్చిదిద్దారు. %బాశ్రీంశీ =ఘు౦% - కేసీఆర్ చిరస్థాయిలో నిలిచిపోతారు.. సుమన్ ఇంట్రస్టింగ్ కామెంట్స్ ఈ ఫోటోల్లో మృణాల్ ఠాకూర్, క్లాసిక్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ ఫోటోషూట్ కోసం ఆమె ఇచ్చిన పాజిటివ్ ఎక్స్‌ప్రెషన్ నెటిజన్ల నుంచి ఫుల్ మార్క్స్ తెచ్చుకుంటోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ఫోటోలు 5 లక్షల 18 వేలకుపైగా లైకులు పొందాయి. మృణాల్ సోషల్ మీడియా లో ఎంత యాక్టివ్‌గా ఉంటుంది. ఇక తన అభిమానులకు ఎప్పటిక ప్పుడు కొత్త లుక్స్‌తో ఎలా కనెక్ట్ అవుతుందో ఈ ఫోటోలు నిరూపిస్తున్నాయి. ప్రస్తుతం మృణాల్ ఠాకూర్ టాలీవుడ్, బాలీవుడ్‌లో పలు ప్రాజెక్టులలో బిజీగా ఉంది. గతంలో 'సీతారామం'తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మృణాల్, ఇప్పుడు మరికొన్ని కంటెంట్ ఉన్న సిని మాలను లైన్ లో పెట్టింది. అలాగే తమిళం తో కూడా ఒక రెండు సినిమాలు చేయ బోతోంది. మరి ఆ సినిమాలు అమ్మడికి ఎలాంటి క్రేజ్ తీసుకు వస్తాయో చూడాలి.

# మరో 50 రోజుల్లో 'పుష్ప 2'..



పుష్ప: ది రూల్' విడుదలకు వడివడిగా అడుగులు వేస్తోంది. అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'పుష్ప: ది రైజ్'కు కొనసాగింపుగా వస్తున్న ఈ మూవీ మరో 50 రోజుల్లో డిసెంబరు 6న బాక్సాఫీస్ వద్ద సందడి చేయడానికి సిద్ధమవుతోంది. ఈసందర్భంగా గురువారం చిత్రబృందం అప్‌డేట్‌ను పంచుకుంది. మరో 50 రోజుల్లో 'పుష్పరాజ్' బ్లాక్‌బస్టర్ రూల్' అంటూ అల్లు అర్జున్ స్టిల్‌ను పంచుకుంది.

'పుష్ప2' ఫస్ట్ హాఫ్ పూర్తయిందని మైండ్ బ్లోయింగ్‌గా ఉందని సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ ఫస్ట్ రివ్యూ ఇచ్చేశారు. తొలి భాగంలో ఒక సాధారణ కూలీగా జీవితం మొదలు పెట్టిన పుష్పరాజ్ ఎర్రచందనం స్మగ్లింగ్ మాఫియాను శాసించే స్థాయికి ఎలా ఎదగాడన్నది అదిరిపోయేలా చూపించారు దర్శకుడు సుకుమార్. చాలా ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండానే వదిలేశారు. దీంతో మలిభాగంలో ఏం చూపించబోతున్నారా? అన్న ఆసక్తి మొదలైంది. మరో 50 రోజుల్లో 'పుష్పరాజ్' థియేటర్‌కు రానున్న నేపథ్యంలో ఆ ఆసక్తికర విషయాలు మీకోసం..

ప్రేక్షకులు ఉత్కంఠతో ఎదురుచూసేలా బలమైన పాయింట్‌తో 'పుష్ప: ది రైజ్'కు ముగింపు ఇవ్వలేదు దర్శకుడు సుకుమార్ ఇలాంటి ప్రశ్నలు ఏవైనా వదిలేస్తే రెండోభాగంపై అంచనాలు పెరిగిపోతాయని అనుకొని ఉండవచ్చు. 'పుష్ప: ది రూల్' చూడాలని వచ్చే ప్రేక్షకుడు ఎలాంటి అంచనాలు లేకుండా థియేటర్‌కు రావాలని సుకు మార్ భావించి ఉండవచ్చు. ఎందుకంటే తనదైన మార్కు ట్విస్ట్‌లతో ప్రేక్షకులను అలరించడమే సుకుమార్ స్టైల్. గతంలో ఆయన తెరకెక్కించిన చిత్రాలను చూస్తే ఈ విషయం ఇట్టే అర్థమవుతుంది.పార్ట్-1లో మంగళం శ్రీనుగా ప్రతినాయకుడి పాత్రలో సునీల్ సరికొత్తగా కనిపించారు. రెండో భాగంలో ఈ పాత్రను మరింత బలంగా చూపించే అవకాశం ఉంది. ముఖ్యంగా పుష్పరాజ్‌ను ఎదుర్కొనే దీటైన పాత్రగా మరోసారి సునీల్‌కు ఎలివేషన్ లభించవచ్చు.

'రంగస్థలం'లో రంగమ్మత్తగా చెరగని ముద్రవేసిన అనసూయ ఇందులో దాక్షాయణిగా కనిపించింది. పార్ట్-1లో ఈ పాత్రకు సంబంధించిన బలమైన నాటకీయత ఎక్కడా కనిపించలేదు. బహుశా 'పుష్ప: ది రూల్' కోసమే తొలిభాగంలో ఈ పాత్రకు ఎక్కువ స్కోప్ ఇవ్వలేదనుకుంటా.

ఇక ఎస్పీ భన్వర్‌సింగ్ షెకావత్‌గా ద్వితీయార్థం ఆఖరులో ఫహద్ ఫాజిల్ పాత్ర పరిచయమైంది. రెండోభాగంలోనూ ఇది కొనసాగనుంది. తొలి భాగంలో పుష్పరాజ్ నుంచి ఎదురైన అవమానానికి భన్వర్‌సింగ్ ఎలా ప్రతీకారం తీర్చుకుంటాడన్న దాన్ని పార్ట్-2లో చూపించనున్నారు. అది ఒంటరిగానా, లేదా మంగళం శ్రీను, దాక్షాయణిలతో కలిశా? అన్నది ఆసక్తికరం. పైగా లుంగీతో ఉన్న ఆయన పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసి ఆ అంచనాలను పెంచింది.జాలీ రెడ్డిగా కనిపించిన కన్నడ నటుడు ధనుంజయ పాత్రను కూడా పార్ట్-1లో ముగించలేదు. అంటే పార్ట్-2లో ఈ పాత్రకు మరింత ప్రాధాన్యం ఉండే అవకాశం ఉంది.

పార్ట్-1లో మురుగన్ ఓ వ్యక్తి అనుమతి కోసం వెయిట్ చేసినట్లు చూపిస్తారు.

## ప్రభాస్ ఫౌజీలో పాపులర్ మలయాళ భామ.. క్రేజీ టాక్‌లో నిజమెంత..?



గ్లోబల్ స్టార్ యాక్టర్ హను రాఘవపూడి -ప్రభాస్ ) కాంబినేషన్‌లో సినిమా వస్తుందని తెలిసిందే. టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రంలో ఇమాన్వీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది.%పాపులర్ మలయాళ భామ నమితా ప్రమోద్ ఈ మూవీలో సెకండ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రాలేదు. నమితా ప్రమోద్ ఇప్పటికే తెలుగులో చుట్టాలబ్బాయి, కథలో రాజకుమారి సినిమాల్లో నటించింది. మరి ప్రభాస్ సినిమాపై మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. ఫౌజీ హనురాఘవపూడి కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్నట్టు ఇన్‌సైడ్ టాక్.ఈ మూవీలో ప్రభాస్ ఒక సైనికుడి పాత్ర పోషిస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. సీతారామం, రాధేశ్యామ్ లైన్‌లో వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఫౌజీ సాగనుందట. ప్రభాస్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సలార్ 2, సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో స్పిరిట్, మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ సినిమాలు చేస్తున్నాడు.

## అడివిశేష్ డెకాయిట్ నుంచి శృతిహాసన్ ఔట్.. కొత్త భామను ప్రకటించే టైం ఫిక్స్..!




టాలీవుడ్ హీరో అడివిశేష్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ టాలెంటెడ్ యాక్టర్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం డెకాయిట్ ఈ చిత్రానికి షనీల్ డియో కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఇప్పటికే లాంచ్ చేసిన డెకాయిట్ టైటిల్ టీజర్.. మాజీ ప్రేమికుల శత్రుత్వంతో సినిమా కొత్త పంథాలో సాగబోతుందని హింట్ ఇచ్చాడు డైరెక్టర్.అయితే ఎవరూ ఊహించని విధంగా డెకాయిట్ నుంచి శృతిహాసన్ తప్పుకుందని వార్తలు కూడా తెరపైకి వచ్చాయి. తన పాత్రకు సంబంధించి, ప్రొడక్షన్ హౌస్‌తో నెలకొన్న సమస్యల కారణంగా నేపథ్యంలో శృతిహాసన్ సినిమా నుంచి తప్పుకుందట. ఈ నేపథ్యంలో మరో పాపులర్ హీరోయిన్‌ను శృతిహాసన్ ప్లేస్‌లో తీసుకున్నారట. అంతేకాదు వచ్చే వారమే ఆ హీరోయిన్ ఎవరో చెప్పబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. ఇదే నిజమైతే మరోసారి టైటిల్ టీజర్ నుంచి మరోసారి షూటింగ్ మొదలుపెట్టాల్సిందేనన్నమాట.అడివి శేష్ ఇప్పటికే 'గూఢచారి'కి సీక్వెల్‌గా వస్తున్న 'జీ2'లో కూడా నటిస్తున్నాడు. వినయ్ కుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. ఈ మూవీ పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌లపై టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## సూపర్ క్యాచ్ పట్టిన డేవన్ కాన్వే..



**బెంగుళూరు-నవభూమి:**న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో.. టీమిండియా తడబడుతున్నది. రెండో రోజు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇండియా ఆరంభంలోనే త్వరత్వరగా వికెట్లను కోల్పోయింది. 9.4 ఓవర్లలో 10 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. అయితే సర్ఫరాజ్ ఖాన్ మూడవ వికెట్ రూపంలో ఔటయ్యాడు. భారీ షాట్ ఆడబోయిన సర్ఫరాజ్.. మ్యాట్ హెన్రీ బౌలింగ్‌లో లాంగ్ ఆఫ్ మీదుగా బౌండరీ కొట్టేందుకు ప్రయత్నించాడు. అయితే అయితే ఎక్స్‌ట్రా కవర్‌లో ఉన్న డేవాన్ కాన్వే అద్భుతమైన రీతిలో క్యాచ్ అందుకున్నాడు. కుడి వైపు డైవ్ చేసి.. ఒంటి చేతితో బంతిని అందుకున్నాడు. స్టన్నింగ్ క్యాచ్ పట్టిన కాన్వే వీడియో చూడండి.

## టెస్టు క్రికెట్‌లో భారత్ అత్యల్ప స్కోర్లు ఇవే..



**బెంగుళూరు-నవభూమి:** న్యూజిలాండ్‌తో బెంగుళూరులో జరుగుతున్న తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఇండియా(31.2 ఓవర్లలో 46 పరుగులకు ఆలౌటైంది. ఇప్పటి వరకు టీమిండియా స్వదేశీ గడ్డపై 293 టెస్టు మ్యాచ్‌లు ఆడింది. దాంట్లో ఇవాళే అత్యల్ప స్కోరు నమోదు అయ్యింది. పేస్ బౌలర్లతో న్యూజిలాండ్ అటాక్ చేయడంతో.. రోహిత్ సేన కుప్పకూలిపోయింది. అయిదుగురు బ్యాటర్లు ఖాతా తెరవకుండానే నిష్క్రమించారు. స్వదేశీ గడ్డపై ఓ ఇన్నింగ్స్‌లో 50 పరుగులు స్కోర్‌ను కూడా దాటకపోవడం ఇదే మొదటిసారి.

కివీస్‌తో జరిగిన మ్యాచ్‌లో అయిదుగురు బ్యాటర్లు డకౌట్ కావడం ఇది రెండోసారి. 1999లో మొహాలీలో జరిగిన టెస్టులోనూ అయిదుగురు భారత బ్యాటర్లు డకౌట్ అయ్యారు. గతంలో 37 ఏళ్ల క్రితం భారత్ అత్యల్ప స్కోరుకే ఆలౌటైంది. 1987లో ఢిల్లీలో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఇండియా చాలా తక్కువ రన్స్ చేసింది. నాలుగేళ్ల క్రితం అడిలైడ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన ఓ మ్యాచ్‌లో 36 పరుగులకే ఇండియా ఆలౌటైంది.

నవక్రీడ

## కాన్వే హాఫ్ సెంచరీ.. కివీస్ 82/1



**బెంగుళూరు-నవభూమి:** భారత్‌తో జరుగుతున్న తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో.. రెండో రోజు టీ విరామ సమయానికి న్యూజిలాండ్ జట్టు వికెట్ నష్టానికి 82 రన్స్ చేసింది. ఓపెనర్ డేవాన్ కాన్వే 61 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నాడు. ఈ ఇన్నింగ్స్‌లో కాన్వే డేరింగ్ షాట్స్ ఆడాడు. ఇండియాకు అనుకూలించని పిచ్‌పై కాన్వే చాలా ఫ్రీగ్ షాట్లు కొట్టేశాడు. శరవేగంగా అతను స్కోర్ బోర్డును పరుగెత్తించాడు. కాన్వే ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. స్పిన్నర్ కుల్దీప్‌కు ఓ వికెట్ దక్కింది.

అంతకు ముందు భారత్ 46 పరుగులకే ఆలౌటైంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రోహిత్ సేన.. దారుణంగా కుప్పకూలింది. ఇండియన్ ఇన్నింగ్స్‌లో అయిదుగురు బ్యాటర్లు డకౌట్ అయ్యారు. పంత్ అత్యధికంగా 20 రన్స్ చేశాడు. హెన్రీ 5, రౌర్కీ 4 వికెట్లు తీసుకున్నారు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**